ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త


విజయవాడ  : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

1-5-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 91 పేజీలు: 12 వెల: 6.50

400 సీట్ల లక్ష్యం సాధిస్తాం: రాజ్‌నాథ్ సింగ్ 11

కొవిషీల్డ్ సైడ్ ఎఫెక్ట్స్.. అంగీకరించిన ఆస్ట్రాజెనెకా


బంగారు వెలుగుల రాష్ట్రం కోసం
బాబును మళ్ళీ రప్పిద్దాం
Issued by Telugu Desam Party

# 'షణ్ముఖ' వ్యూహం

## టిడిపి-జనసేన-బిజెపి కూటమి ఉమ్మడి మేనిఫెస్టో విడుదల

యువతకు 20 లక్షల ఉద్యోగాలు
నిరుద్యోగులకు రూ.3వేలు భృతి
రైతులకు యేటా రూ.20వేల ఆర్థిక సాయం
మహిళలకు ఉచిత బస్సు
యేడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం
ప్రజారాజధానిగా అమరావతి పునర్నిర్మాణం
తెలుగుజాతికి పూర్వవైభవం కోసమే మూడు పార్టీలు జట్టుకట్టాం: చంద్రబాబు
భవిష్యత్ ఆకాంక్షలు సాకారం చేసేలా ఉమ్మడి మేనిఫెస్టో: పవన్


మంగళవారం ఉండవల్లిలో కూటమి ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేస్తున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్, సిద్ధార్థనాథ్

**అమరావతి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి 'కూటమి'గా బరిలోకి దిగిన టిడిపి-జనసేన-బిజెపి పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోని విడుదల చేశాయి. మంగళవారం మధ్యాహ్నం ఉండవల్లిలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు నివాసంలో ఈ మూడు పార్టీల నేతలు కలిసి మేనిఫెస్టోను ఆవిష్కరించారు. జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్, బిజెపి సీనియర్ నేత సిద్ధార్థనాథ్ సింగ్‌తోపాటు ఆయా పార్టీల ముఖ్యనేతలు హాజరయ్యారు. ఈసందర్భంగా అగ్రనేతలు మాట్లాడుతూ, అభివృద్ధి,సంక్షేమం, సామాజిక న్యాయం కోసం 'సూపర్ సిక్స్' పేరుతో ఆరు హామీలను ప్రజల ముందుకు ఉంచటం జరిగిందన్నారు. జనసేన పార్టీ నాడు ప్రతిపాదించిన 'షణ్ముక వ్యూహం' అంశాలను పొందుపరిచామని, వాటిని ప్రజలందరూ ఆమోదించటం మరింత ప్రోత్సాహాన్నిచ్చిందని అన్నారు.ఈ మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలన్నింటినీ 'కూటమి' ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుందని,కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికిఅవసరమైన నిధులను సాధించి రాష్ట్రపునర్నిర్మాణానికి కృషిచేస్తాని తెలిపారు.

టిడిపి అధినేత చంద్రబాబు మాటా డుతూ, రాష్ట్ర అభివృద్ధికి, తెలుగుజాతికి >>2


మంగళవారం టంగుటూరు సభలో మాట్లాడుతున్న సిఎం జగన్, హాజరైన ప్రజలు

# వారివి బోగస్ హామీలు

నాది పోగ్రెస్ రిపోర్ట్.. చంద్రబాబుది బోగస్ రిపోర్టు
ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చాం
ఇంటింటి అభివృద్ధికి ఎంతో చేస్తున్నా..
టంగుటూరు ప్రచారంలో సిఎం జగన్

**ఒంగోలు, ప్రభాతవార్త:** అభివృద్ధి విషయంలో నాది ప్రోగ్రెస్ రిపోర్ట్.. చంద్రబాబుది బోగస్ రిపోర్ట్.. అలాంటి చంద్రబాబు అభివృద్ధి కింగ్ ఎలా అవుతాడని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ యుద్ధంలో అటువైపు ఉన్నది కౌరవ సైన్యం, దుష్టచతుష్టయం. చంద్రబాబుకు మద్దతుగా రెండు జాతీయ పార్టీలు, ఒక వదినమ్మ, ఒక దత్తపుత్రుడు, ఒక ఈనాడు, ఒక ఆంధ్రజ్యోతి, ఒక టీవీ5 వీరందరూ సరిపోరు అన్నట్లుగా కుట్రలు, కుతంత్రాలు, మోసాలు, అబద్దాలు ఉన్నాయని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా టంగుటూరులో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1పేదవాడికి ఎప్పుడు ఎలాంటి మంచి చేసిన చరిత్ర లేని వీళ్ళంతా కూటమిగా మీ బిడ్డపై యుద్ధం చేస్తున్నారని అన్నారు. ప్రజలను మోసం చేసేందుకు సూపర్ సిక్స్, సూపర్ సెవెన్, ఇంటింటికి కేజీ బంగారం, బెంజీ కారు అంటున్నారు. మీ బిడ్డ నమ్ముకున్నది మిమ్మల్ని, పైనున్న దేవుడిని నమ్ముకున్నామన్నారు. మేనిఫెస్టోను బైబిల్, ఖురాన్, భగవద్గీతగా భావిస్తూ 99శాతం హామీలను అమలు చేసి మళ్ళీ ఆశీర్వాదం కోరడం కోసం మీ బిడ్డ మీ ముందుకు వచ్చారని అన్నారు. పేదలకు మరింత మంచి చేస్తూ ఇంటింటి అభివృద్ధి, పౌర సేవలు, ఇంటికే పథకాలు కొనసాగింపుగా వైఎస్సార్‌సీపీ 2024 మేనిఫెస్టోను రూపొందించామన్నారు. సినిమాకు వెళ్ళినప్పుడు హీరో మంచి చేస్తాడు కాబట్టి అందరికి నచ్చుతాడు. హీరోలా మానవత్వం ఉంది కాబట్టి నచ్చుతాడా, విలన్ ఎందుకని నచ్చడు అని ప్రశ్నించాడు. విలన్ మోసాలు, అబద్ధాలు, కుట్రలు చేస్తాడు కాబట్టి నచ్చడు, నిత్య జీవితంలో కూడా ఆలోచన చేయండి ఎవ్వరు విలన్, ఎవ్వరు హీరో అని. నాయకుడు అంటే ప్రజల్లో నమ్మకం ఉండాలి. ఒక మాట చెప్తే చేస్తాడనే నమ్మకం ఆ నాయకుడిపై ఉండాలన్నారు. ఈ 55నెలల కాలంలో సీఎంగా మీకు మంచి మీ అందరి సమక్షంలో ఒక వైపు ఉన్న మరో వైపు గతంలో 14 ఏళ్ల ముఖ్యమంత్రి చేసిన పేదలకు మేలు చేయని పెత్తందారి ఉన్నాడని ఆయన పేర్కొన్నారు. నేడు జరుగుతున్న ఎన్నికలు ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలు మాత్రమే కాదు. జగన్‌కు ఓటేస్తే పథకాలు కొనసాగింపు, చంద్రబాబుకు ఓటేస్తే పథకాలు ముగింపు అని అన్నారు. చందబ్రాబుకు ఓటేస్తే చంద్రముఖి లేస్తుందన్నారు. ఐదేళ్ల మీ రక్తం తాగుతుందని అన్నారు. ఇక ఎవరు వంచన చేసేవారో, ఎవ్వరు న్యాయం చేశారో చూద్దామా అని అడుగుతున్నా. 2014లో జాబ్ రావాలంటే బాబు రావాలని చంద్రబాబు చెప్పిన మాటలు విని ఓటేస్తే ఏమి జరిగిందని ఆయననిలదీశారు. మేము అధికారంలోకి >>2

## నేటి నుంచి 3రోజులు

# వృద్ధులకు పెన్షన్లు పంపిణీ

డిబిటి ద్వారా బ్యాంకు ఖాతాలు లేదా ఇంటివద్ద అందజేత

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రభుత్వం మే 1 నుంచి మూడు రోజుల పాటు పెన్షన్లు పంపిణీ చేయనున్నారు.పెన్షన్లు సాధ్యమైనంత వరకు డిబిటీ ఖాతాల్లో, సాంకేతికంశాల ఉంటే ఇంటి వద్దకు వెళ్ళి ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది.ఎవ్వరు ఎండన పడి పెన్షన్లు కోసం సచివాలయాలకు రావద్దని ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు.ఉదయం 8.30 గంటల నుంచి 11గంటలలోపు డీబీటీ అకౌంట్లలో పెన్షన్ డబ్బులను జమచేయనున్నారు. మే 1న పెన్షన్లు లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.సీఈసీ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు సంబంధించిన ఆదేశాలు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డీబీటీ పంపిణిలో ఎవరికైనా మిస్ అయితే 3న ఫించను డబ్బులను ఇంటికి తీసుకుని వెళ్ళి డబ్బులను అందజేస్తారు.వృద్దులు, వితంతువులు, దివ్యాంగులు, బ్యాంకు అకౌంటు ఆధార్ లింక్‌కాని వారికి ఇంటి వద్దకు పెన్షన్ పంపిణీ చేయనున్నారు.ఏపీలో 65 లక్షల 49వేల864 మంది పెన్షనర్లు ఉన్నారు. వాకిలో 48లక్షల 92వవేల 503 మందికి బ్యాంకుల్లో జమచేయనున్నారు. మిగిలిన వాళ్ళకు ఇంటి వద్దకే పెన్షనులు అందజేస్తారు.ఇంతకు ముందు వాలంటీర్లు ఇంటి వద్దకే వెళ్ళి పెన్షన్లు అందజేసే వారు. కొంతమంది సామాజిక వాదులు ఎన్నికల సమయంలో >>2

# పవన్‌ను పిఠాపురంలో ఓడిస్తా

లేకుంటే పేరు మార్చుకుంటా
రాష్ట్రం చంద్రబాబు తాత జాగీరు కాదు..
తుని రైలు ఘటనకు చంద్రబాబే కారణం
మాజీ మంత్రి ముద్రగడ సవాల్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కిర్లంపూడి / గండేపల్లి, ఏప్రియల్ 30, ప్రభాతవార్త :** పిఠాపురంలో పవన్ కళ్యాణ్‌ను ఓడిస్తానని లేకుంటే తన పేరును మార్చుకుంటానని, రాష్ట్రం చంద్రబాబు తాత జాగీరు కాదని, తుని రైలు సంఘటనకు చంద్రబాబే కారణమంటూ మాజీ మంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్రగడ పద్మనాభం సవాల్ విసిరారు.కాకినాడ జిల్లా కిర్లంపూడి ముద్రగడ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. విషయం మీద అవగాహన లేక తెలుసుకోవడానికి ఖాళీ లేక పవన్ కళ్యాణ్ ఏవేవో మాట్లాడుతున్నారని విమర్శించారు. తుని రైలు దహనం జరిగినప్పుడు నీ పక్కన ఉన్న నెహ్రూ వైసీపీలోనే ఉన్నారని తెలుసుకోవాలన్నారు. తుని రైలు సంఘటనకి చంద్రబాబే కారణమని పవన్ కళ్యాణ్ తెలుసుకోవాలన్నారు. నన్ను తీహార్ జైలుకి పంపించాలని చంద్రబాబు ప్రయత్నం చేశారన్నారు. నేను చవటను దద్దమ్మను కాపులు కోసం నువ్వు ఎందుకు రోడ్డు ఎక్కలేదు పవన్ కళ్యాణ్ నాపై తప్పుడు మాటలు మాట్లాడుతున్నారన్నారు. నోటికి ఏది వస్తే అది మాట్లాడటం సభ్యత కాదన్నారు. వైసీపీ కాపు ఎమ్మెల్యేలను తిట్టడానికి పవన్‌కి హక్కేంటి అని ముద్రగడ ప్రశ్నించారు. కాపు ఉద్యమానికి ఎప్పుడు మద్దతు ఎందుకు ఇవ్వలేదని పవన్ని ముద్రగడ ప్రశ్నించారు. పవన్‌ను పిఠాపురంలో నేను ఓడించకపోతే నాపేరు పద్మనాభం కాదు పద్మనాభరెడ్డిగా మార్చుకుంటానని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే పదవి కోసం హైదరాబాద్ నుంచి పిఠాపురం ఎందుకు పారిపోయి వచ్చారు.. అసలు పవన్ కళ్యాణ్ అడ్రెస్ ఏంటి ఎక్కడ పుట్టాడు.. తెలంగాణాలో మీరు పెట్టిన అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిచారు కదా.. సినిమాలలో నటించండి రాజకీయాల్లో కాదు అంటూ వ్యంగ్యంగా విమర్శించారు. నీ పార్టీ త్వరలో ఫ్యాకప్ అవుతుందన్నారు. పిఠాపురంలో నిన్ను తన్ని తరిమేస్తారని, సినిమా వాళ్ళు ఎప్పుడైనా ప్రజలను అక్కున చేర్చుకున్నారా అని ప్రశ్నించారు. ఉప్మా, కాఫీ అని నన్ను పవన్ అవమానిస్తున్నారన్నారు. గౌరవం చేయడం మా అలవాటు సిగ్గు లేదా అలా అనడానికి నీ ఇంట్లో ఎప్పుడైనా ఎవరికి అయినా కనీసం కాఫీ ఇచ్చారా అని ప్రశ్నించారు. 1978లో చంద్రబాబు నేను ఒకేసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి వెళ్లామన్నారు. 78లో చంద్రబాబు శిథిలమైన పెంకుటిల్లుకు మరమ్మతులు చేయించడానికి కూడా మీకు డబ్బులు లేవు కదా ఆ సంగతి మర్చిపోయారా.. అప్పుడున్న పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఇప్పుడున్న పరిస్థితి మీకు అప్పుడున్న ఆస్తులు ఎంత ఇప్పుడున్న ఆస్తులు ఎంత వివరాలు తెలియజేయగలరని ముద్రగడ చంద్రబాబుకు సవాల్ విసిరారు.

ఈ మీడియా సమావేశంలో తనయుడు ముద్రగడ గిరిబాబు, గౌతు స్వామి, గణేశుల లచ్చబాబు, గోపు చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.


మంగళవారం కిర్లంపూడిలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ముద్రగడ

# 'గాజు గ్లాసు'పై హైకోర్టుకు జనసేన

ఇండిపెండెంట్లకు ఆగుర్తు ఇవ్వొద్దని అభ్యర్థన
విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:** స్వతంత్ర అభ్యర్థులకు తమ పార్టీకి కామన్ సింబల్‌గా కేటాయించిన గాజు గ్లాసు గుర్తును ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ జనసేన పార్టీ ఏపీ హైకోర్టులో పిటిషన్ వేసింది.దీనిపై స్పందించిన హైకోర్టు పిటిషన్‌పై మంగళవారం విచారణ చేపట్టింది.విచారణ సందర్భంలో ఎన్నికల కమీషన్ తరపు న్యాయవాది ఈ గుర్తుపై ఈసీ మరో 24గంటల్లో నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.దాంతో హైకోర్టు విచారణను బుధవారానికి వాయిదా వేసింది.ఎన్నికల సంఘం తమ పార్టీకి కామన్ సింబల్ గాజు గ్లాసును కేటాయించిందని జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి తరపున దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు.ఆ పార్టీ న్యాయవాది కోర్టులో ఆదివారం ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ,భారతీయ జనతాపార్టీ పొత్తులో ఉన్న కారణంగా ,ఈ గుర్తును స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించటం వల్ల కూటమి నష్టం వస్తుందన్నారు.ఈ వాదన సందర్భంలో జనసేన ఇచ్చిన అభ్యర్థనపై 24 గంటల్లో ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంటుందని ఈసీ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు.దీన్ని పరిగణనలో తీసుకున్న న్యాయస్థానం తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది.ఈ వ్యాజ్యంలో తెలుగుదేశం పార్టీ సైతం వాదనలు వినిపించేందుకు అనుబంధ పిటిషన్ వేసింది.జనసేన పోటీలో లేని పలు శాసనసభ,లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల సంఘం "గాజు గ్లాసు" గుర్తు కేటాయించింది. తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ పొత్తులో భాగంగా జనసేన 21,శాసనసభ స్థానాలను, 2 రెండులోక్‌సభ స్థానాల్లో పోటీ చేస్తోంది.ఆ పార్టీ బరిలో లేని నియోజకవర్గాల్లో గాజు గ్లాసు గుర్తును ఎన్నికల సంఘం ఫ్రీ సింబల్స్ జాబితాలో పెట్టి, స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించింది.

కుటుంబ సభ్యులను హత్యచేసి

# వైద్యుని ఆత్మహత్య

## విజయవాడలో విషాదం

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని గురునానక్ నగర్‌లో మంగళవారం దారుణ ఘటన చోటుచేసుకుంది. ఎటువంటి ఆర్థిక ఇక్కట్లు,ఇబ్బందులు ఎదురైనాయో, అసలు కారణం ఎంటో ఏమో తెలియదు గానీ..ఓ డాక్టర్ తనతోపాటు మొత్తం కుటుంబం సభ్యులను హత్య చేసాడు.తరువాత తాను ఆత్మహత్యకు చేసుకున్నాడు,ఈ ఘటన పలువురిని ఆవేదనకు,విస్మయానికి గురిచేసింది. మృతుల్లో భార్యా భర్త, ఇద్దరు పిల్లలు, ఒక వృద్ధురాలు ఉన్నట్లు గుర్తించారు.వివరాల్లో కెళ్ళితే స్థానిక గురునానక్ నగర్‌లో నివాసముంటున్న ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ శ్రీనివాస్(40) కుటుంబ సభ్యులను హత్య చేసి అనంతరం ఆత్యహత్య >>2

# 'హోదా' ఇచ్చేదాకా వదలను

యేటా జాబ్ క్యాలెండర్ ఏదీ?, ఒక బిడ్డకు అమ్మఒడి ఇస్తే మిగిలిన బిడ్డలను చదువుకు దూరం చేయాలా?: అంబాజీపేటలో పిసిసి చీఫ్ షర్మిల

**అంబాజీపేట,ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** విద్యా ప్రోత్సాహంలో బాగంగా ప్రతీ ఇంటిలో ఎంతమంది విద్యార్థులంటే అంతమందికి అమ్మఒడి పథకాన్ని వర్తింపచేస్తామని 2019 ఎన్నికల సమయంలో వైఎస్సార్సీపీ అద్యక్షులు జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీని వైసీపీ ప్రభుత్వం చేపట్టాక విస్మరించారని ఏపీసీసీ అద్యక్షురాలు వైఎస్. షర్మిల వైసీపీ ప్రభుత్వంను ఘాటుగా విమర్శించారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం అంబాజీపేటలో కాంగ్రెస్‌పార్టీ ఆద్వర్యంలో మంగళవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో వైఎస్.షర్మిల పాల్గొన్నారు.స్థానిక నాలుగురోడ్ల సెంటర్‌లో ప్రత్యేక వాహనంపై నుండి పి.గన్నవరం కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొండేటి చిట్టిబాబు,అమలాపురం పార్లమెంటు అభ్యర్థి జంగా గౌతమ్‌లతో కలిసి ప్రజలనుద్దేశించి షర్మిల ప్రసంగించారు.అమ్మఒడి పథకం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాలో డబ్బులు వేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం,ఒక ఇంటిలో >>2


అంబాజీపేటలో మాట్లాడుతున్న షర్మిల

01-5pg2exHMNWJQE.qxd:01-5pg2exHMNWJQE.qxd 01/01/01 7:59 AM Page 1



# 'షణ్ముఖ' వ్యూహం

>> పూర్వవైభవం తీసుకురావాలనే ధ్యేయంతోనే మూడు పార్టీలుకలిసి కూటమిగా జట్టుకట్టామని తెలిపారు. రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో కాపాడుకోవటంతోపాటు పేద ప్రజల సంక్షేమం ముఖ్యఉద్దేశ్యంతోనే 'సూపర్ సిక్స్' పథకాలతో ప్రజల ముందుకు కొచ్చినట్టు పేర్కొన్నారు. జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ, భవిష్యత్ ఆకాంక్షలను సాకారం చేసేవిధంగా తమ కూటమి మేనిఫెస్టోను రూపొందించినట్టు చెప్పారు. రాష్ట్రంలో విధ్వంస పాలన సాగుతోందని, రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు, అరాచక పాలనను ఇంటికి పంపించేందుకు 'ఉమ్మడి' కూటమి ముందుకు వచ్చిందన్నారు. రైతుల ఆత్మ హత్యల్లో రాష్ట్రం మూడవ స్థానంలో ఉందనిచెబుతూ, పోలవరం ప్రాజెక్టులను వైఎస్సార్సీ ప్రభుత్వం గోదావరిలో ముంచేసిందన్నారు. అదేవిధంగా ప్రజారాజధాని అయిన అమరావతిని విధ్వంసం చేసిందన్నారు. ప్రభుత్వం వందకు పైగా సంక్షేమ కార్యక్రమాలను రద్దుచేసిందని, పేదల లక్షలాది ఎకరాల భూములు, ఆస్తులను కబ్జా చేసిందన్నారు. అంతేకాకుండా స్థానిక సంస్థలకు కేంద్రం ఇచ్చి రూ.12వేల కోట్లను మళ్లించారని దుయ్యబట్టారు.

**టిడిపి-జనసేన-బిజెపి ఉమ్మడి 'కూటమి' మేనిఫెస్టోలో ప్రధానంగా అంశాలు ఇలా ఉన్నాయి.**

**సూపర్ సిక్స్:** యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నెలకు రూ.3వేల నిరుద్యోగ భృతి. పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15,000 ఇవ్వనున్నట్టు కూటమి తన మేనిఫెస్టోలో పేర్కొంది.. అదే విధంగా ప్రతి రైతుకు ఏటా రూ.20వేల ఆర్థికసాయం, ప్రతి మహిళలకు నెలకు రూ.1500 (19 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వరకు), ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 వంట గ్యాస్‌సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రకటించారు.

**సూపర్ సిక్స్ 2.0/ 'షణ్ముక వ్యూహం':** ఇంటింటికీ రక్షిత మంచినీరు, ప్రతి ఇంటికీ కుళాయికనెక్షన్, పూర్ టు రిచ్ పథకం కింద పేదలన సంపన్నులను చేసే దిశగా, పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్టనర్‌షిప్ (పి4) పథకాలు అమలు చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ సెన్సస్ చేపట్టి తద్వారా ప్రజల నైపుణ్యత స్థాయిని పెంచతామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. అదేవిధంగా సౌభాగనయ పథం కింద చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు, అంకుర సంస్థలకు ప్రాజెక్టు వ్యయంలో గరిష్టంగా రూ.10లక్షల వరకు సబ్సిడీ ఇస్తామన్నారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తిని త్వరితగతిన పెంచటానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటామని పొందుపరిచారు.. అదేవిధంగా ప్రజారాజధాని అమరావతి నిర్మిణాన్ని కొనసాగిస్తూ అన్ని ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.

**యువత సంక్షేమం:** రాష్ట్రంలో యువత సంక్షేమానికి తమ మేనిఫెస్టోలో పెద్దపీట వేశామని టిడిపి-జనసేన-బిజెపి కూటమి ప్రకటించింది. ముఖ్యంగా మెగా డిఎస్సీ, ఏటా జాబ్ క్యాలెండ్ అందిస్తామని పేర్కొంది. ఉత్తరాంధ్ర, కోస్తా,రాయలసీమ ప్రాంతాల అభివృద్ధి, ఉద్యోగ కల్పనకు ప్రత్యేక ఎంప్లాయ్‌మెంట్ జోన్‌లఏర్పాటు, అత్యధిక ఉద్యోగ కల్పన చేసే ఎంఎస్‌ఎంఇ సెక్టార్‌కు ప్రోత్సాహకాలు, మూతబడ్డ ప్రతి నైపుణ్య శిక్షణా కేంద్రాల పున:ప్రారంభం-విస్తరణ ఉంటుందన్నారు. పరిశ్రమల అవరసాలకు అనుగుణంగా యవతకు నైపుణ్యశిక్షణ అందించి ఉద్యోగాలు కల్పిస్తామని పేర్కొన్నారు.

**క్రీడలు:** ప్రపంచస్థాయి క్రీడా మౌలిక సదుపాయాలు అభివృద్ధి పరిచి, రాష్ట్ర యువతను అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దటం, భవిష్యత్‌లో జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు రాష్ట్రాన్ని వేదికగా మారుస్తామన్నారు.

**డిజిటల్ లైబ్రరీలు:** కేంద్ర, రాష్ట ప్రభుత్వ పరీక్షలకు ప్రిపేర్ కావటం కోసం డిజిటల్ లైబ్రరీల స్థాపన ఉంటుందన్నారు. ఎన్డీయే ప్రభుత్వం తెచ్చిన 10శాతం ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను అమలు చేస్తామని, ప్రతి 5 ఏళ్లకు ఒకసారి ఆర్థిక సర్వే చేసి రిజర్వేషన్ల అమలు చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు.

బిసి డిక్లరేషన్: బిసీలకు 50 సంవత్సరాలకే నెలకు రూ.4వేల పెన్షన్, బీసల రక్షణ కోసం ప్రత్యేక చట్టం, బిసీ సబ్‌ప్లాన్ ద్వారా ఐదేళ్లలోరూ.లక్షన్నర కోట్లు ఖర్చుచేస్తామని తెలిపారు.

**బిసీలకు రాజకీయ ప్రాధాన్యత:** స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవుల్లో 34శాతం రిజర్వేషన్, చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామని తెలిపారు. తక్కువ జనాభాతో , ఎన్నికల్లో పోటీ చేయలేని వర్గాలకు నామినేటెడ్ ద్వారా రాజకీయ భాగస్వామ్యం కల్పిస్తామని తెలిపారు. అదేవిధంగా దామాషా ప్రకారం కార్పొరేషన్లకు నిధులు, స్వయం ఉపాధికి ఐదేళ్లలో రూ.10వేల కోట్లు వ్యయం, రూ.5వేల కోట్లతో 'ఆదరణ' పథకం పునరుద్ధరణ వంటి అంశాలను పేర్కొన్నారు. అంతేకాకుండా శాశ్వత కుల ధృవీకరణ పత్రాలు జారీ, యాదవ/కురుబ వర్గాలకు అత్యాధునిక ప్రమాణాలతో గొర్రెల పెంపకం యూనిట్లు స్థాపనకు రాయితీలు, గొర్రెలు, మేకల పెంపకం యూనిట్‌లకు బీమా సౌకర్యం వర్తంపజేయనున్నట్టు ప్రకటించారు.

**మహిళా సంక్షేమం:** స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలను రూ.3లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంపుదల. ప్రత్యేక పథకం ద్వారా పి4 మోడల్‌లో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయటానికి చర్యలు. అంగన్‌వాడీ కార్యకర్తలకు సుప్రీం కోర్టు తీర్పు మేరకు గ్రాట్యూటీ చెల్లింపు, ఆశా వర్కర్లకు కనీస వేతనం పెంపుదిశగా చర్యలు. ఉద్యోగాలు చేసే మహిళలకు హాస్టల్ వసతి కల్పన, విద్యార్థినులకు 'కలలకు రెక్కలు' పథకం ద్వారా రుణాలు, పండుగ కానుకలు పెళ్లి కానుకలు పునరుద్ధరణ వంటి అంశాలన పొందుపరిచారు.

**అగ్రవర్ణ పేదల సంక్షేమం:** కమ్మ, రెడ్డి, వెలమ ఇతర అగ్రకుల కార్పొరేషన్‌లకు తగువిధంగా నిధులు కేటాయించి వారి సాధికారత, అభివృద్ధికి చర్యలు

**ఎక్స్‌సర్వీస్‌మెన్ సంక్షేమానికి ప్రత్యేక చొరవ:** ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఎక్స్‌సర్వీస్‌మెన్ సంక్షేమానికి కృషి, సమస్యలకు పరిష్కారం.

**సామాజిక భద్రత పింఛన్లు పెంపు:** రూ.3వేల నుంచి రూ.4వేలక పెంపుదల, ఏప్రిల్ 2024 నుంచి అమలు. దివ్యాంగుల పింఛన్ రూ.6వేలకు పెంపుదల, పూర్తిస్థాయిలోవైకల్యానికి గురైనవారికి నెలకు రూ.15వేల పింఛన్, కిడ్నీ, తలసీమియా వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులకు నెలకు రూ.10వేల పింఛన్.

**పేదలందరికీ నాణ్యమైన ఇళ్లు:** గృహనిర్మాణానికి పట్టణాల్లో 2సెంట్లు, గ్రామాల్లో 4 సెంట్ల స్థలం మంజూరు. ఇప్పటి వరకు మంజైరై పట్టాలు పొందినవారికి ప్రభుత్వం నుంచి. పక్కా ఇళ్ల నిర్మాణం

**ప్రజారాజధానిగా అమరావతి పునర్నిర్మాణం:** నవ్యాంధ్ర ప్రగతికి దోహదం చేసే రాజధాని అమరావతి పునర్నిర్మాణానికి పటిష్టమైన చర్యలు, ఆర్థిక ప్రగతికి చేయూత నివ్వనున్నట్టు ప్రకటించారు. అంతేకాకుండా మౌలిక వసతుల కల్పన,పారిశ్రామికీకరణ, పెట్టుబడులు, పర్యాటకం,ఫుడ్ ప్రాసెసింగ్, దేవాలయాలు-బ్రాహ్మణుల సంక్షేమం, ఆక్వా రంగం, సమగ్రాభివృద్ధి, ఉత్తరాంధ్ర, రాయలసీమ అభివృద్ధికి చర్యలు , పంచాయతీరాజ్ డిక్లరేషన్, జర్నలిస్టుల సంక్షేమం, న్యాయవాదులు, అగ్రిగోల్డ్ ఆస్తుల అమ్మి బాధితులకు అందేలా చర్యలు, గుడ్ గవర్నెన్స్ వంటి అంశాలను టిడిపి-జనసేన-బిజెపి తమ ఉమ్మడి కూటమి మేనిఫెస్టోలో ప్రస్తావించింది.



మంగళవారం అల్లాదుర్గం సభలో మోడీకి జ్ఞాపికను అందజేస్తున్న బిబి పాటిల్. చిత్రంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, లక్ష్మణ్ తదితరులు

# వారివి బోగస్ హామీలు

>> వచ్చిన తరువాత ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొత్తం 4లక్షల ఉద్యోగాలు ఇస్తే మేము వచ్చిన తరువాత 2లక్షల 30వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. బాబు రిపోర్టు బోగస్ కాదా అని అడుగుతున్నా. రైతు రుణమాఫీపై తొలి సంతకం అన్నాడు, బ్యాంకులలో పెట్టిన బంగారం వేలం వేయించాడని ఆయన పేర్కొన్నారు. ఇన్‌టైమ్‌లో రైతులకు ఏ ఒక్క మంచి పని అయినా చేశాడా అని నిలదీశాడు. వ్యవసాయం దండగా అని చెప్పింది చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు. రైతులకు ఉచిత కరెంటు ఇస్తే ఆ తీగలమీద బట్టలు ఆరేసుకోవాలని చెప్పిన మాటలు చంద్రబాబు కాదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. పెట్టుబడికి సాయంగా, రైతులకు అండగా ఉన్నామన్నారు. పగటి పూట రైతులకు తొమ్మిది గంటలు ఉచిత విద్యుత్ అందిస్తామని అన్నారు. చంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధి ఏమైనా కనిపిస్తుందా అని ప్రశ్నించారు. గ్రామ స్వరాజ్యానికి అద్దం చెప్తూ సచివాలయాలు కట్టింది ఎవరు అని అడుగుతున్నా, ప్రతి గ్రామానికి ఫైబర్ గ్రిడ్, డిజిటల్ లైబ్రరీ, నాడు-నేడుతో బడులు, ఆసుపత్రులు బాగుపడ్డాయని జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సురేష్, మాజీ మంత్రి, ఒంగోలు వైసీపీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్, వేమూరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు, ఫోగ్రాం కోఆర్డినేటర్ తలసీల రఘురాం తదితరులు ఉన్నారు.

## నేడు చీరాల, గుంటూరులో చంద్రబాబు 'ప్రజాగళం'

**అమరావతి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల ప్రచార పర్యటనల్లో భాగంగా టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు బుధ వారం చీరాల, గుంటూరు-1, గుంటూరు-2 అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరిగే సభల్లో పాల్గొనున్నారు. ఉదయం చీరాలలో ప్రజాగళం సభలో బాబు ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. సాయంత్రం గుంటూరు పశ్చిమ, గుంటూరు తూర్పు నియోజకవర్గాల్లో సభలో సభలో చంద్రబాబు పాల్గొంటారు.. ఈసందర్భంగా గుంటూరు సిటీలో రోడ్‌షోలు అనంతరం జిన్నాటవర్ సెంటర్‌లో 'ప్రజాగళం' బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడతారు.

# 'హోదా' ఇచ్చేదాకా వదలను

>> ఒక బిడ్డకే పథకం వర్తింపజేస్తున్నారని,మిగిలిన బిడ్డలను చదువులకు దూరం చెయ్యాలని ప్రశ్నించారు.మిగిలిన బిడ్డలను జగన్‌కు దత్తత ఇస్తే ఆయనే చదివి స్తారని హేళనచేసారు.రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చేసారని,2024 ఎన్నికల నాటికి రాష్ట్రంలో మద్యంను పూర్తిగా నిషేదిస్తామని,అలాకాని పక్షంలో ఓట్లు అడిగే ప్రసక్తేలేదని ప్రకటించిన సీఎం జగన్మోహన్‌రెడ్డిని ప్రజలే ప్రశ్నించాల న్నారు. కల్తీ మద్యంతో ఎంతోమంది అనారోగ్యం పాలవుతున్నారన్నారు.నూతన రాష్ట్రం ఏర్పడి పదేళ్ళుగా గడిచినా చంద్రబాబునాయుడు,జగన్మోహన్‌రెడ్డిలు చెరో ఐదేళ్ళ పాలనలో ప్రత్యేకహోదా కోసం పాటుపడలేదన్నారు.రాష్ట్రంలో విచిత్రమైన ట్రయాంగిల్ లవ్ స్టోరీ నడుస్తోందని,చంద్రబాబు,జగన్‌లు మోడీతో అంటకాగుతున్నారని షర్మిల విమర్శించారు. కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం కనుసన్నల్లో టీడీపీ,వైసీపీలు పని చేస్తున్నాయని,వీటిలో ఎవరికి ఓటు వేసినా బీజేపీకే వేసినట్లన్నారు.బీజేపీతో రాష్ట్రానికి ప్రత్యేక హోదా,పోలవరం ప్రాజెక్టు నిర్మాణం,రాజధాని ఏర్పాటు జరగవని,కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.రాష్ట్రానికి ప్రత్యేకహోదా సాధించేంతవరకు వదిలే ప్రసక్తేలేదని షర్మిల అన్నారు.23 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలకు మెగా డీఎస్సీ వేస్తామని,నాలుగున్నరేళ్ళు ఊరించి 6 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలకు దగా డీఎస్సీ వేసారని వైసీపీ ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు.రాజన్నరాజ్యం కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని,అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వైసీపీ ప్రభుత్వానికి మరోసారి ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు.ప్రతీ ఏటా జాబ్ క్యాలెండర్ అని చెప్పి నిండా ముంచారన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారం చేపడితే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీతో పాటు,పంటలకు కొత్త మద్దతు ధర,వ్యవసాయ పెట్టుబడిపై 50 శాతం లాభంతో కూడిన మద్దతు ధరను అందిస్తామని షర్మిల తెలిపారు.ఉపాధి హామీ పథకం కాంగ్రెస్‌పార్టీయే ప్రారంబించిందని,ఉపాది కూలీలకు రోజువారి వేతనం రూ.400లు వచ్చేలా కృషి,రూ.5 లక్షలతో పక్కా ఇళ్ళు నిర్మాణం,ప్రతీ కుటుంబానికి నెలకు రూ.8,333లతో ఏడాదికి ఒక లక్ష,ఐదేళ్ళకు 5 లక్షలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.దళితులపై దాడులు,హత్యలు చేసినవారిని,చిన్నాన్నను హత్య చేసినవారిని జగన్మోహన్‌రెడ్డి అక్కున చేర్చుకున్నారని ఆరోపించారు.ఇసుక, మట్టి,గనులు దోసుకునేవారికి అండగా నిలుస్తున్నారని ఆరోపించారు.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో ఫీజు రీఎంబర్స్‌మెంట్,పేదలకు పక్కా ఇళ్ళు,ఆరోగ్యశ్రీ వంటి ఎన్నో పథకాలను అమలుచేసి ప్రజల ఆదరణను అందుకున్నారన్నారు.రాజన్న పాలన అందించేందుకు రాజన్న బిడ్డ షర్మిల మీముందుకు వచ్చిందని,కాంగ్రెస్‌పార్టీని ఆదరించాలని కోరారు.పి.గన్నవరం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి కొండేటి చిట్టిబాబు,అమలాపురం పార్లమెంటు అభ్యర్థి జంగా గౌతమ్‌లను హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండపేట, అమ లాపురం,ముమ్మిడివరం, రాజోలు,కొత్తపేట,రామచంద్రాపురం ఎమ్మెల్యే అభ్యర్థులు కామన ప్రభాకరరావు,అయితాత్తుల సుభాషిని,పాలెపు ధర్మారావు,సరెళ్ళ ప్రశన్నకుమార్,రౌతు ఈశ్వరరావు,కోట శ్రీనివాసరావు,నాయకులు గిడుగు రుద్రరాజు,ఎండీ.ఆరీఫ్,నెల్లి వెంకటరమణ,చిట్టాల రామజోగేశ్వరరావు,అప్పన శ్రీరామకృష్ణ,శాస్త్రి,ములపర్తి మోహన్‌రావు,ఎండీ ఉస్మాయిల్,ఆదుర్తి నారాయణ మూర్తి,నాగవరపు నాగరాజు,నేతల నాగరాజు,కొండేటి వెంకటేశ్వరరావు,వాసర్ల మరిడి,అంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:30/04/24

DAY - SINGAM SERIES Dr No:237
1st Prize Rs.100000/- 216952
2nd Prize Rs.7000/- 61898
3rd Prize Rs.3500/-
15667 40104 59572 75129 75856
77802 77853 79048 89088 96996
4th Prize Rs.200/-
1431 2716 2944 3469 4151 4788 5391
7288 8668 9446
5th Prize Rs.100/-
1472 1985 3822 4657 6496 7423 7493
8645 9574 9959
6th Prize Rs.50/-
0324 1510 2885 3744 5163 7062 9141
0375 1564 3012 3762 5235 7158 9280
0451 1614 3027 3784 5268 7276 9290
0569 1882 3051 3925 5359 7608 9369
0620 1920 3106 3963 5383 7685 9697
0708 1968 3170 3972 5616 7982 9714
0728 1980 3362 4001 5662 8109 9734
0813 2048 3436 4058 5883 8114 9795
0847 2155 3437 4114 6185 8141 9945
0991 2200 3482 4599 6366 8404 9953
1023 2250 3507 4656 6410 8406
1132 2256 3551 4789 6619 8472
1133 2265 3635 4894 6782 8659
1140 2364 3640 4949 6937 8755
1438 2548 3686 4959 6949 8836

DAY - KUIL SERIES Dr No:237
1st Prize Rs.100000/- 197813
2nd Prize Rs.7000/- 78792
3rd Prize Rs.3500/-
35284 56976 58815 59160 59586
60118 63864 69473 89485 97517
4th Prize Rs.200/-
2669 3422 5117 6056 6834 6853 7633
8225 8344 8789
5th Prize Rs.100/-
1775 1901 2619 3640 5571 7240 7499
8204 8546 9334
6th Prize Rs.50/-
0044 1142 2320 3424 5167 6830 9184
0071 1252 2479 3482 5532 6941 9289
0097 1268 2498 3491 5641 7190 9331
0205 1324 2512 3528 5706 7364 9459
0279 1377 2766 3532 5806 7370 9680
0325 1482 2792 3625 5893 7471 9845
0341 1502 2868 3761 6015 7516 9913
0412 1515 2896 4121 6094 7545 9967
0506 1604 2968 4173 6280 7728 9984
0582 1651 3112 4301 6304 7975 9998
0634 1677 3161 4327 6484 8163
0751 1916 3200 4680 6549 8722
0826 2001 3206 4692 6697 9115
0974 2009 3376 4708 6808 9124
1039 2290 3392 5068 6810 9177

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:30/04/24

DAY - ROSA SERIES Dr No:237
1st Prize Rs.100000/- 471594
2nd Prize Rs.7000/- 26527
3rd Prize Rs.3500/-
01475 16184 17654 22774 24784
25440 29048 35991 46994 49473
4th Prize Rs.200/-
2314 2645 2695 3655 4164 6426 7768
8774 8941 9380
5th Prize Rs.100/-
0905 1420 2226 3793 6627 7058 7177
8082 8194 8850
6th Prize Rs.50/-
0104 1915 2942 4187 5659 7692 9142
0257 1918 2999 4278 5973 7798 9390
0541 2136 3182 4444 6206 7851 9446
0688 2192 3297 4658 6335 7990 9496
0877 2272 3399 4805 6403 8032 9541
0898 2318 3533 4842 6477 8079 9558
1094 2413 3552 5048 6493 8398 9648
1174 2431 3560 5064 6592 8436 9817
1194 2513 3610 5088 7103 8474 9933
1195 2617 3640 5367 7209 8510 9991
1206 2715 3872 5458 7356 8766
1250 2750 3882 5543 7420 8908
1510 2825 4077 5545 7430 9019
1563 2887 4112 5596 7490 9043
1866 2900 4122 5640 7618 9101

DAY - DEAR SERIES Dr No:237
1st Prize Rs.100000/- 985409
2nd Prize Rs.7000/- 17595
3rd Prize Rs.3500/-
01087 02125 06887 09574 18852
49812 56175 64260 73955 74928
4th Prize Rs.200/-
0846 2477 3517 3600 4773 5372 7157
8393 8780 9024
5th Prize Rs.100/-
0058 1216 2108 3174 4772 4880 5599
7479 8742 9999
6th Prize Rs.50/-
0113 1470 3126 4425 6080 7534 8931
0148 1607 3136 4640 6216 7656 9115
0505 1653 3139 4664 6249 7692 9191
0604 1822 3632 4854 6301 7716 9291
0637 1880 3674 5017 6620 7798 9391
0825 1911 3821 5109 6763 8007 9436
0870 1996 3844 5322 6844 8034 9801
0874 2013 3948 5328 6870 8111 9839
0957 2033 4020 5363 7064 8270 9887
0987 2306 4098 5596 7132 8302 9920
1026 2711 4118 5607 7146 8335
1101 2841 4203 5610 7285 8433
1122 2874 4301 5724 7299 8536
1351 2897 4331 5962 7319 8642
1395 3065 4333 5984 7517 8675

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:30/04/24

DAY - THANGAM SERIES Dr No:237
1st Prize Rs.100000/- 339136
2nd Prize Rs.7000/- 84510
3rd Prize Rs.3500/-
05035 24257 25486 30273 35986
57603 73018 76073 92663 98810
4th Prize Rs.200/-
0831 1509 1733 2345 2370 3469 4757
5069 6943 7128
5th Prize Rs.100/-
0639 2062 2768 2935 3365 3602 3760
4377 5012 6323
6th Prize Rs.50/-
0402 1599 2762 4239 6308 7606 8598
0404 1617 2771 4319 6569 7663 8762
0489 1666 2805 4460 6591 7686 8823
0621 1700 2812 4471 6659 7785 8961
0670 1723 3191 4581 6704 7801 9139
0734 1780 3355 4683 6716 7979 9231
0941 1813 3596 4906 6739 7991 9254
1260 1998 3666 5109 6809 8044 9268
1292 2089 3861 5121 6918 8153 9369
1326 2099 3966 5281 6956 8192 9384
1410 2101 3996 5439 6994 8480
1446 2403 4017 5772 7010 8500
1449 2417 4019 6076 7089 8507
1516 2537 4083 6241 7176 8518
1563 2570 4202 6242 7320 8537

DAY - VAIRAM SERIES Dr No:96
1st Prize Rs.50000/- 193611
2nd Prize Rs.7000/- 35163
3rd Prize Rs.3500/-
03599 29034 48909 49690 52634
70256 70384 79068 89966 95431
4th Prize Rs.200/-
1465 2100 2391 2894 3160 3297 5446
6210 7314 7684
5th Prize Rs.100/-
0386 0498 1999 2305 2799 3033 5647
5763 7732 8132
6th Prize Rs.50/-
0013 1479 2960 4689 6811 8121 9055
0014 1585 3042 4943 6908 8135 9082
0222 1666 3093 5019 7063 8256 9128
0623 1668 3205 5268 7072 8402 9257
0726 1728 3319 5343 7098 8549 9391
0731 1751 3553 5349 7114 8631 9401
0734 1942 3670 5891 7120 8644 9610
0773 1952 3934 5964 7281 8706 9617
0776 2362 4103 5981 7421 8713 9640
0800 2406 4251 6032 7597 8731 9657
0870 2489 4381 6142 7629 8822
0970 2681 4420 6248 7655 8837
1079 2793 4423 6418 7856 8873
1230 2842 4497 6477 7911 8923
1457 2857 4624 6571 8031 8932

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:30/04/24

DAY - NALLANERAM SERIES Dr No:237
1st Prize Rs.50000/- 429121
2nd Prize Rs.7000/- 25207
3rd Prize Rs.3500/-
08215 12917 21003 35759 59374
73308 73520 86400 89585 89691
4th Prize Rs.200/-
0163 0541 2820 3043 5993 7061 7070
8222 8500 8588
5th Prize Rs.100/-
1099 1488 3316 3749 4920 5094 6673
7661 7714 9988
6th Prize Rs.50/-
0123 1544 2865 4731 6374 7752 9091
0155 1596 3000 4732 6474 7781 9092
0326 1608 3253 4761 6497 7876 9155
0349 1658 3332 4775 6740 7887 9235
0386 1659 3455 4791 6926 7941 9423
0422 1665 3563 4820 7001 7951 9501
0725 1675 3825 4827 7014 8069 9510
0730 1688 3956 5005 7098 8091 9526
0786 1838 3969 5254 7167 8465 9588
0877 2244 4422 5264 7195 8539 9824
0996 2585 4434 5442 7205 8670
1107 2629 4487 5804 7371 8694
1188 2710 4586 6186 7423 8732
1303 2771 4611 6192 7692 8804
1475 2815 4704 6292 7734 8914

DAY - MANI SERIES Dr No:96
1st Prize Rs.50000/- 971720
2nd Prize Rs.7000/- 76272
3rd Prize Rs.3500/-
01456 02806 03371 07599 19940
22746 31304 52665 60896 83920
4th Prize Rs.200/-
0189 1674 3213 6541 6723 7110 8102
8897 9026 9054
5th Prize Rs.100/-
1394 2012 2289 5533 5918 6316 8555
8600 9302 9718
6th Prize Rs.50/-
0072 2121 3611 4929 6451 7631 9092
0293 2257 3631 4957 6468 7637 9217
0358 2281 3671 4994 6509 7696 9231
0448 2343 3812 5073 6513 7860 9261
0603 2536 3903 5232 6529 8047 9305
0804 2596 4229 5283 6565 8049 9378
0858 2661 4454 5309 6573 8066 9552
1439 2682 4519 5572 6618 8140 9824
1448 2804 4633 5611 6706 8198 9839
1482 2890 4640 5642 6805 8263 9844
1501 3009 4659 5694 6848 8379
1578 3045 4668 5943 6932 8402
1634 3117 4669 6042 7285 8479
1744 3458 4712 6066 7484 8559
1884 3472 4832 6175 7550 8581

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:30/04/24

DAY - KUMARAN SERIES Dr No:237
1st Prize Rs.50000/- 829623
2nd Prize Rs.7000/- 62507
3rd Prize Rs.3500/-
07322 07620 09527 19011 29574
32531 33796 41096 90364 97278
4th Prize Rs.200/-
0246 0752 2926 2968 3809 6389 7285
7623 7735 7753
5th Prize Rs.100/-
0796 1733 3323 3352 4018 5682 6596
6959 7607 9743
6th Prize Rs.50/-
0177 1961 3057 4573 5687 7557 9177
0360 2008 3062 4805 5728 7705 9321
0374 2127 3385 4842 5753 7822 9653
0510 2224 3401 4860 5825 7834 9759
0699 2228 3435 4938 5888 7866 9870
0700 2282 3734 4961 5984 8001 9871
0785 2568 3812 5025 5997 8118 9880
1166 2635 3957 5082 6073 8301 9900
1310 2651 4132 5236 6128 8464 9977
1311 2750 4163 5246 6154 8563 9991
1352 2839 4185 5365 6369 8611
1622 2871 4362 5468 6444 8743
1628 2901 4367 5527 6641 8801
1767 2947 4419 5669 7193 9042
1887 2981 4570 5680 7437 9130

DAY - VISHNU SERIES Dr No:237
1st Prize Rs.50000/- 137506
2nd Prize Rs.7000/- 57238
3rd Prize Rs.3500/-
02309 11600 26907 31518 44566
45803 46310 59425 79011 88171
4th Prize Rs.200/-
0631 0765 1267 2057 2690 2964 4003
6617 6764 7109
5th Prize Rs.100/-
1991 2018 3278 3523 3887 4456 5180
6896 6941 7813
6th Prize Rs.50/-
0097 1502 3247 4618 5543 6534 8519
0101 1709 3649 4769 5596 6614 8572
0205 1878 3722 4827 5769 6828 8659
0230 1894 3775 4902 5801 6911 8823
0282 2075 3881 4974 5948 6963 8970
0322 2382 4040 5030 5961 7147 9172
0373 2442 4210 5034 6039 7419 9273
0547 2542 4211 5059 6104 7444 9285
0585 2702 4223 5084 6144 7588 9927
0702 2774 4227 5097 6180 7698 9985
0719 2991 4269 5187 6296 7953
0844 3023 4292 5238 6351 7981
0857 3101 4384 5284 6376 8006
1069 3131 4474 5304 6399 8036
1094 3209 4608 5317 6437 8499

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:30/04/24

SWARNALAXMI SERIES Dr No:237
1st Prize Rs.50000/- 761932
2nd Prize Rs.7000/- 48668
3rd Prize Rs.3500/-
15277 26219 26934 48410 59630
61240 72507 83369 83915 94757
4th Prize Rs.200/-
0915 4255 5227 6286 6343 6700 8391
8554 9053 9092
5th Prize Rs.100/-
0220 2658 3058 3490 3556 6071 6262
6566 6662 8559
6th Prize Rs.50/-
0042 1531 4006 5438 6605 7702 9079
0241 1968 4138 5542 6619 7893 9282
0365 2036 4283 5554 6654 7916 9418
0384 2133 4367 5646 6815 7927 9461
0540 2377 4385 5792 6889 7985 9463
0626 2618 4402 5827 7027 8311 9628
0633 2663 4507 5966 7055 8474 9930
0831 2691 4668 6007 7124 8477 9943
0886 2744 4850 6165 7139 8575 9953
0965 2970 4875 6311 7185 8670 9955
1134 3041 4906 6351 7257 8816
1172 3144 5008 6446 7275 8884
1177 3578 5058 6487 7405 8890
1227 3818 5271 6497 7446 8895
1430 3839 5404 6527 7453 8989

DAY - LION SERIES Dr No:96
1st Prize Rs.50000/- 836631
2nd Prize Rs.7000/- 69842
3rd Prize Rs.3500/-
14592 25947 47588 58157 69430
71541 82546 93244 93619 93818
4th Prize Rs.200/-
1940 3080 3946 4035 5381 6621 7031
8443 8703 8734
5th Prize Rs.100/-
1380 1442 1499 2969 4693 7491 7524
9088 9214 9749
6th Prize Rs.50/-
0047 3315 4694 5644 7178 8268 9087
0212 3373 4733 5673 7197 8345 9125
0711 3379 4764 5752 7218 8347 9206
0767 3471 4771 6078 7267 8481 9308
0819 3481 4963 6277 7277 8633 9661
0821 3529 4985 6411 7357 8648 9783
1310 3837 5005 6468 7653 8655 9845
1409 3842 5027 6482 7724 8668 9950
1449 4115 5148 6568 7826 8751 9987
2037 4193 5283 6644 7837 8778 9992
2082 4272 5371 6729 7940 8955
2202 4276 5454 6764 8183 8958
2340 4492 5493 6775 8211 8967
2968 4514 5551 7093 8230 8987
3051 4551 5607 7118 8239 9005

# వైద్యుని ఆత్మహత్య

>> చేసుకున్నట్టు పోలీసులు అందించిన ప్రాథమిక సమాచారం. ఈ ఘటనలో డాక్టర్ శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకోగా, అంతకు ముందు ఆయన భార్య ఉష(38), ఇద్దరు పిల్లలు శైలజ(9), శ్రీహన్(8), తల్లి రమణమ్మ (65)లను హత్యచేయడంతో మరణించారు.ఆత్మహత్యకు ముందు డాక్టర్ శ్రీనివాస్ సూసైడ్ నోట్ రాసినట్లు పోలీసులు గుర్తించారు. ఆ సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం ఉదయం వారి పనిమనిషి ఇంటికి వచ్చి చూడగా, బాల్కనీలో డాక్టర్ శ్రీనివాస్ ఉరివేసుకుని కనిపించారు. భయభ్రాంతులకు గురైన ఆమె వెంటనో కేకలు వేస్తూ చుట్టు పక్కల వారిని పిలిచింది. అనంతరం పోలీసులకు కూడా సమాచారం అందించారు. డాక్టర్ శ్రీనివాస్ విజయవాడ ఇటీవల భారీ స్దాయిలో ఆస్పత్రి పెట్టారు.ఇందు కోసం భారీగా అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టారు.అందుకు తగినట్లుగా ఆదాయం లేకపోవడంతో ఆస్పత్రి అమ్మేసారు.ఇంకా అప్పులు,ఇతరి ఇబ్బందులు ఉండటంతో ఆయన కుటుంబం అంతటిని హతమార్చి,తాను ఆత్మహత్య చేసుకున్నారు.అయితే ఈ కేసుపై పోలీసులు అనుమానస్పద మృతుల పరిధిలో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



జమ్మూలోని రాంబస్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడటం వల్ల మంగళవారం జమ్మూ-శ్రీనగర్ జాయతీయ రహదారిని మూసివేడయంతో బస్టాండ్‌లోనే ఉండిపోయిన ప్రయాణికులు

## నేటి నుంచి 3రోజులు వృద్ధులకు పెన్షన్లు పంపిణీ

>> గ్రామ వాలంటీర్లు పెన్షన్లు ఇవ్వడం వలన వారిని పంపిణీకి దూరంగా పెట్టాలని న్యాయస్ధానాన్ని ఆశ్రయించారు.ఎన్నిల సంఘానికి ఫిర్యాదు చేసారు.దీంతో గ్రామవాలంటీర్లుకు సచివాలయాల వద్ద పెన్షన్ ఇవ్వాలని నిర్ణయించారు.చివరి క్షణంలో ఇంటి వద్దకు గ్రామ సచివాలయ సిబ్బందిని ఇంటికి పంపించి పెన్షన్లు ఇవ్వాలని నిర్ణయంచారు,ఈ క్రమంలో 34 మంది వృద్దులు పెన్షన్లు తీసుకునేందుకు సచివాలయాలకు వస్తూ మరణించినట్లు కథనాలు వచ్చాయి.దాంతో ఈ నెల పెన్షనులకు ఖాతాలు ఉన్నవారికి డీబీటీ ద్వారా, లేని వారికి ఇంటి వద్ద అందిస్తున్నారు.

# కత్తులతో తల్లీకూతుళ్ల పరస్పర దాడి

## కుమార్తె మృతి, తల్లికి తీవ్రగాయాలు

**బెంగళూరు, ఏప్రిల్ 30:** కర్ణాటకలోని బనశంకరి పోలీస్ ఫరిధిలోని శాస్త్రినగర్‌లో తల్లీకూతుళ్లమధ్యజరిగిన వివాదంలో ఒకరినొకరు కత్తులతో పొడుచుకోవడంతో కుమార్తె అక్కడికక్కడే చనిపోయింది. 60 ఏళ్ల మహిళ అమె 19 ఏళ్లకుమార్తె ఘర్షణపడి తీవ్రస్థాయికి వెళ్లారు. మృతురాలు సాహిత్య పియుసి పూర్తిచేసింది. ఇరువురుకత్తులు తీసుకుని ఒకరినొకరు పొడుచుకున్నట్లు స్థానికులు చెప్పారు. తల్లి కుమార్తెను మెడపైఊ మూడుసార్లు, పొట్టలోను పొడిస్తే కుమార్తె ఆమె తల్లిని నాలుగుసార్లు పొడిచింది. వీరిద్దరి ఘర్షణను తెలుసుకున్న ఇరుగుపొరుగు వారు ఇంట్లోకి వెళ్లి పోలీసులకు సమాచారం అందించారు. ఇద్దరూ కూడా విపరీతమైన రక్తస్రావం కావడంతో అచేతనంగా పడి ఉన్నారు. పోలీసులు ఇరువురినీ స్థానికాసుపత్రికి తరలించారు. కుమార్తె సాహిత్యను చనిపోయినతర్వాత ఆసుపత్రికి తెచ్చారని వైద్యులు నిర్ధారించారు. తల్లిపేరును వెల్లడించలేదు. ఆమెకు తీవ్ర గాయాలయ్యాయని చికిత్సజరుగుతున్నదని తెలిపారు. తల్లికోలుకున్న తర్వాత మాత్రమే ఈ కత్తిపోట్లకు కారణం తెలుస్తుందని ఆమె వాంగ్మూలం సేకరిస్తామని పోలీసులు తెలిపారు. కేసునమోదుచేసి దర్యాప్తుప్రారంభించామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 01-05-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, బహుళపక్షం,
సప్తమి ఉ.5.46, అష్టమి తె.4.02,
శ్రవణం, రా.3.10
వర్జ్యం ఉ.7.59-9.31
దు.ఉ.11.47-12.38
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** వ్యాపార రంగాలలో అభి వృద్ధిని సాధిస్తారు. విదేశాలకు వెళ్లాలన్న ఆలోచన చేస్తారు.

**వృషభం :** కుటుంబ సమస్యలను అధిగమించగలుగుతారు. ఉద్యోగం పట్ల అంకిత భావంతో మెలుగుతారు.

**మిథునం:** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడ తాయి. ఆర్థిక పరిస్థితి మామూలు ఉంటుంది.

**కర్కాటకం :** ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా. అధిగమించగలుగుతారు. ఋణాలు కొంతవరకు తీరుస్తారు.

**సింహం :** జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**కన్య :** భాగస్వామ్య వ్యాపారాలలో పురోగతిని సాధిస్తారు. మీలోని నైపుణ్యం వెలుగులోనికి వస్తుంది.

**తుల :** సామాజికంగా ఉన్నత స్థానం లోని వారితో పరిచయాలు ఏర్పడ తాయి. దైవ సందర్శనం చేస్తారు.

**వృశ్చికం:** వ్యాపారస్తులు రహస్య కార్యాచరణను రూపొందించు కుంటారు. పనిభారం పెరుగుతుంది.

**ధనుస్సు:** సంఘసేవా కార్యక్రమా లలో పాల్గొంటారు. భాగస్వామితో ఏర్పడిన అభిప్రాయ భేదాలు పరి ష్కరించు కుంటారు.

**మకరం :** దూరప్రాంతం నుండి అను కూలమైన సమాచారాన్ని అందు కుంటారు. ఒక అవకాశాన్ని వదులు కుంటారు.

**కుంభం :** ఆత్మీయ వర్గం పురోగతి బాగుంది. పొదుపు ప్రయత్నాలు ఆచరణలో కొంతవరకు అవుతుంది.

**మీనం :** ఉద్యోగస్తులకు బదిలీల సూచన. నూతన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

01-5Pg3exHMNWJQEP.qxd:01-5Pg3exHMNWJQEP.qxd 01/01/01 6:43 AM Page 1



## జనాన్ని మేల్కొలిపిన మహనీయుడు శ్రీశ్రీ: చంద్రబాబు

**అమరావతి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** మహాకవి శ్రీశ్రీ జయంతి సందర్భంగా టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. సాటి మనిషి కష్టాన్ని దోచుకునే దోపిడీదారులు, ప్రజల స్వేచ్ఛను హరించే నియంతలులేని శాంతియుత సమసమాజాన్ని సృష్టించుకోటానికి పోరాడక తప్పదంటూ జనాన్ని మేల్కొలిపిన మహామనిషి శ్రీశ్రీ అని కొనియాడారు.. అక్షర ఆయుధాలను అందించిన మహానుభావుడు శ్రీశ్రీ జయంతి సందర్భంగా ఆ మహాకవి సాహితీ సేవలను, సామాజిక స్ఫూర్తిని స్మరించుకుందామని చంద్రబాబు పేర్కొన్నారు.

## సునీత, బిటెక్ రవిల వ్యాజ్యాల నుంచి తప్పకున్న హైకోర్టు మరో ధర్మాసనం

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసుపై మాట్లాడొద్దంటూ కడప జిల్లా కోర్టు(పీడీజె) ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఆయన కుమార్తె నర్రెడ్డిడ సునీత, పులివెందుల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి దాఖలు చేసిన వ్యాజ్యాల దాఖలు చేసిన వ్యాజ్యాలపె విచారణ నుంచి జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు, జస్టిస్ జె.సుమతిలతో కూడిన ధర్మాసనం తప్పుకుంది. మరో బెంచ్ ముందుకు విచారణకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని హైకోర్టు రిజిస్ట్రీని ఆదేశించింది. ఈ వ్యాజ్యాల విచారణ నుంచి ఇప్పటికే జస్టిస్ ఏవీ శేషసాయి నేతృత్వంలోని ధర్మాసనం తప్పుకుంది.వివేకానందరెడ్డి హత్య కేసులో వైకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు, ఆ పార్టీ నేతలపై ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని, న్యాయస్దానంలో పెండింగ్‌లో ఉన్న ఏ కేసుల గురించి మాట్లా దొద్దంటూ కడప హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఎన్నికల ప్రచారంలో తరచు సందర్భంగా వివేకానంద రెడ్డి హత్య కేసులో అంశాలను సునీత,బిటెక్ రవి, మరి కొంత మంది ప్రస్తావించడాన్ని తప్పుపడుతూ కడప కోర్టులో పిటిషన్ దాఖలైంది.

## నా బిసిలు .. అంటూనే దాడులా?

**- జగన్ పాలనలో అరాచకాలు**

**- బిసి సంక్షేమ సంఘం ఆగ్రహం**



మీడియాతో కుమ్మర క్రాంతి కుమార్

**అమరావతి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఒక నియంత పాలన సాగుతోందని అనటానికి పుంగనూరులో రామచంద్రయ్య యాదవ్‌పై జరిగిన దాడి సంఘటన ప్రత్యక్ష నిదర్శనమని బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మరక్రాంతి కుమార్ ధ్వజమెత్తారు. మంగళవారం గుంటూరులో మీడియాతో ఆయన మాట్లాడారు.. రాష్ట్రంలో వైఎస్సార్సీ అరాచక పాలనను అంతం చేయటానికి టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి కూటమికి తమ సంఘం మద్దతు తెలుపు తోందని అన్నారు. రామచంద్రయ్య యాదవ్‌పై పుంగనూరు నియోజకవర్గంలో పలుమార్లు దాడులు జరిగాయని ఎన్నికల కమిషన్ ఈ అంశంపై లోతుగా విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు. ఎవరు ఏ ఉద్యమంచేపట్టినా, ప్రభుత్వం వారిని అణగదొక్కటమే పనిగా పెట్టుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాటిమాటికీ జగన్‌రెడ్డి నా బీసీలు..అంటూనే వారిపై దాడులు జరుగుతున్నా సిఎం ఎందుకు స్పందించరని ప్రశ్నించారు. వైఎస్సార్సీ ఫ్యాక్షనిజంతో పల్నాడులో హత్యలు జరిగిన సంఘటనలు న్నాయని తెలిపారు.. ప్రజాస్వామ్యంలో అరాచకాలను నిలదీసిన ప్రతి ఒక్కరిపై హింసాత్మక చర్యలకు పాల్పడుతుం న్నారని దుయ్యబట్టారు. స్వేచ్ఛలేని రాష్ట్రంలో స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించాలంటే జగన్‌ను ఇంటికి పంపించాలన్నారు. కాగా రామచంద్రయ్య యాదవ్‌కు బిసి సంక్షేమ సంఘం అండగా నిలుస్తుందన్నారు.



సమావేశంలో పాల్గొన్న భారత్ జర్మనీ బృందాలు

## తిరుపతి ఐఐటి, ఐసర్‌లో జర్మన్ ఇన్‌స్టిట్యూట్‌ల భాగస్వామ్యం

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 30 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని పుణ్యక్షేత్రాలలో వెలసిన ఐఐటి,ఐసర్ విద్యాసంస్థలతో జర్మన్ ఇన్‌స్టిట్యూట్‌ల మధ్య భావిభాగస్వామ్యానికి మంగళవారం పునాది పడింది. ఇది మెరుగైన విద్యాసంబంధ సహకారాన్ని పెంపొందించటానికి పునాది వేస్తుందని వక్తలు వివరించారు. రెండు దేశాల మధ్య విద్యాసంబంధ ప్రకృతి దృశ్యాన్నిను సంపన్నం చేసే అకడమిక్ అన్వేషణలు మరియు క్రాస్ కల్చరల్ ఎక్స్చేంజీల కొత్త శకాన్ని తెలియజేసిందని వివరించారు.

**మద్రాసు ఐఐటి స్థాపనలో జర్మనీ సహకారం కీలకం:** శ్రీకాళహస్తికి సమీపంలోని ఏర్పేడు మండల కేంద్రంలో తిరుపతి ఐఐటి, ఐసర్ విద్యాసంస్థలను కేంద్రం ఏర్పాటు చేసిందని ఐఐటి డైరెక్టర్ కె.యస్.సత్యనారాయణ వివరించారు. ఐదేళ్ళ కాలంలో తిరుపతి ఐఐటి ఎన్నో సంచలనాలు సృష్టించిందన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న ఐఐటిల వరుసలో తిరుపతి చేరనున్నట్లు వివరించారు.జర్మని భారత్ దేశం మధ్య బలమైన సహకారానికి అవకాశాలున్నాయని వివరించారు. ఇరుదేశాల మధ్య సత్సంబంధాలను గుర్తు చేస్తూ మద్రాసులో ఐఐటిని స్థాపించటంలో జర్మని నుంచి లభించిన సహకారాన్ని సభకు సత్యనారాయణ వివరించారు.మాగ్డే బర్గ్‌లో ఇంటెల్ యొక్క 'సిలికాన్ ఇంజెక్షన్' స్థాపన కారణంగా రెండు దేశాల విద్యార్థులు మరియు పరిశోధకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెండు దేశాల అవసరాలను పరిష్కరించే క్లిష్టమైన,అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో పని చేయాలని ఆయన తన అభిప్రాయంగా వివరించారు.

**జర్మని ప్రతినిధులకు ఘనస్వాగతం:** సినర్జిని జరుపుకోవటానికి ప్రముఖ జర్మన్ఇన్‌స్టిట్యూట్‌ల నుంచి వచ్చిన విశిష్ట ప్రతినిధుల బృందానికి తిరుపతి ఐఐటి ప్రతినిధి వర్గం ఘనస్వాగతం పలికింది. తిరుపతి ఐఐటి,ఐసర్ కు చెందిన రెక్టార్ ప్రొఫెసర్ డాక్టర్ ఇంగ్, జెన్స్ స్ట్రాకేల్‌జన్, అలాగే హైడెల్ బర్గ్ యూనివర్శిటి,యూనివర్శిటి ఆఫ్ కోలోన్,,ఫ్రియూనివర్శిటి బెర్లిన్‌కు చెందిన ప్రతిష్టాత్మక జర్మన్ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు,పరిశ్రమ-విద్యాసంస్థల ద్వారా ద్వైపాక్షిక విద్యా మరియు ఆర్‌అండ్‌డి సహకారాన్ని పెంపొందించటానికి ఇండో జర్మన్ సైన్స్ అండ్ టెక్నాలజి కో ఆపరేషన్ చొరవలో భాగంగా బెర్లిన్‌లోని భారత రాయబారి కార్యలయం ఈ పర్యటనను సమన్వయం చేసినట్లు ప్రతినిధుల బృందం వివరించింది.ఈ సమావేశానికి ఆరయబారి హరిష్ పర్వతనేని సారథ్యం వహించారు. ఆయనతో పాటు సైంటిఫిక్ అడ్వైజర్ డాక్టర్ రామానుజబెనర్జి ఉన్నారు.వారు తిరుపతి ఐఐటికి వచ్చిన సందర్భంగా వారికి తిరుపతి ఐఐటి డైరెక్టర్ కె.యస్.సత్యనారాయణ సారథ్యంలో ఘనస్వాగతం పలికారు.

**సహాకారాలపై ఉన్నత స్థాయి చర్చలు:** జర్మని ప్రతినిధి బృందం తిరుపతి ఐఐటికి వచ్చిన సందర్భంగా రెండు దేశాల మధ్య పలు విద్యా సంబంధమైన చర్చలు జరిగాయి. పోజిషినింగ్ అండ్ ప్రెసిషన్ టెక్నాలజీపై టెక్నాలజీ ఇన్నొవేషన్‌హబ్ మరియు ఆధునాతన తయారి మరియు ఇవి టెక్నాలజీపై విప్రో-సీమెన్స్ ఐఐటితిరుపతి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ల విస్తృత పర్యటనలతో ఈ ప్రయాణం ప్రారంభం అయ్యింది. విద్యార్థుల చైతన్యం, ఉమ్మడి పరిశోధన ప్రయత్నాలు,డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్‌లు మరియు ఫ్యాకల్టీ ఎక్స్చేంజీలు వంటి అంశాలతో కూడిన వ్యూహాత్మక సహాకారాన్ని పెంపొందించటానికి రెండు ప్రతినిధి బృందాల సభ్యులు విస్తృతస్థాయిలో చర్చించుకున్నారు. సెమికండక్టర్ మరియు ఎలక్ట్రానిక్స్ రీసెర్చ్ ఎస్‌టిఇఎం మరియు సోషల్ సైన్స్‌తో సహా రెండు దేశాలకు వ్యూహాత్మక ప్రాముఖ్యత కల్గిన ఫోకస్ ప్రాంతాలు చర్చల్లో భాగంగా ఉన్నాయి.ఈ సందర్భంగా డైరెక్టర్ కె.యస్.సత్యనారాయణ తిరుపతి ఐఐటి, ఐసర్ సందర్శనకు వచ్చిన బృందానికిఅత్యద్భుతంగా స్వాగతించి విజయవంతం చేయటంలో సమగ్ర పాత్ర పోషించిన వారి సహాకారానికి అభినందించారు.

## మంగళగిరిని గోల్డెన్‌హబ్‌గా తయారుచేస్తాం

**- చేనేత, స్వర్ణకారులను ఆదుకుంటాం, ప్రజా ప్రభుత్వం వచ్చాక ప్రోత్సాహకాలు అందిస్తాం: నారా బ్రాహ్మణి**



**మంగళగిరి,ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** 2014-2019మధ్య చంద్రబాబు పాలనలో అమరావతికి వచ్చి వెళ్ళే వారితో మంగళగిరిలో వ్యాపారాలు బాగా సాగాయని,గడిచిన ఐదేళ్ళుగా వ్యాపారాల్లేక ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చేనేత వ్యాపారులు,స్వర్ణకారులు నారా బ్రాహ్మణీ ఎదుట ఆవేదన వ్యక్తంచేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా బ్రాహ్మణి మంగళగిరిలోని పలు కాలనీల్లో పర్యటించారు.షరాఫ్‌బజార్‌లో బంగారుషాపులు,ఆభరణాల తయారీ యూనిట్‌ను పరిశీలించారు.వ్యాపారాలు సాగుతున్న తీరు,బంగారం తయారీ విధానం గురించి షాపుల యజమానులను అడిగి తెలుసుకున్నారు.ఓ జ్యూయలరీ షాపులో స్వయంగా జుమ్కీలు కొనుగోలు చేశారు.లోకేష్‌ను గెలిపించడం ద్వారా మంగళగిరిని గోల్డెన్‌హబ్‌గా తయారు చేసుకుందామని వ్యాపారులకు విజ్ఞప్తి చేశారు.

**- చేనేతకు కేరాఫ్ మంగళగిరి :**మంగళగిరిలో చేనేతకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు నారా లోకేష్ అహర్నిశలు కృషిచేస్తున్నారని బ్రాహ్మణీ అన్నారు.పలు షాపుల్లో చేనేత వస్త్రాలను స్వయంగా పరిశీలించారు.అనంతరం మంగళగిరి పట్టుచీరలను కొనుగోలు చేశారు.ఎన్నికల తర్వాత లోకేష్‌తో కలసి మంగళగిరిలో పర్యటిస్తామని చెప్పారు.

**- పచ్చళ్ల తయారీ కేంద్ర పరిశీలన:** మంగళగిరి పట్టణంలో విజయ పచ్చళ్ళ తయారీ కేంద్రాన్ని నారా బ్రాహ్మణీ పరిశీలించారు.వర్కర్లతో కలసి ఆవకాయ పచ్చడిని కలిపారు.నిర్వాహకులు తయారు చేసిన కొత్త అవకాడ పచ్చడిని రుచి చూశారు.పచ్చడి తింటుంటే చిన్నప్పుడు అమ్మపెట్టిన ఆవకాయ గుర్తొస్తుందన్నారు.చిరు వ్యాపారులు తమ కాళ్ళపై తాము నిలబడి ఉపాది పొందేలా అన్ని రకాలుగా సహాయ,సహకారాలు అందిస్తామని చెప్పారు.అనంతరం చెరకు రసం అమ్మే మహిళతో మాట్లాడారు.చెరకురసం తాగారు,తనకు సొంతిల్లు లేదని,లోకేష్ కి చెప్పి ఇప్పించాలని ఆ మహిళా కోరగా,తప్పకుండా సొంతింటి కల నెరవేరుస్తామని బ్రాహ్మణీ భరోసా ఇచ్చారు.

## మహిళా మండలి వైఎస్సార్‌కు కంచుకోట

**ఎంపి పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి**

**పీలేరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని స్తంభాలు వలె నిలబెడుతున్న మహిళా మండలి పార్టీకి విజయసారధులని రాజంపేట వైఎస్సార్ పార్టీ ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి అన్నారు. బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు అవ్వాతాతలకు ఒకటో తేదీన పెన్షన్ అందకుండా తమ అనుచర గ్రహాన్ని రెచ్చ కొట్టి మోసం చేశారు. అదేవిధంగా మోసకారి చంద్రబాబును నమ్మితే ప్రజలు నట్టేట మునిగినట్లే అని ఎంపీ అన్నారు. పీలేరు నియోజకవర్గ పరిధిలో ఉన్న సన్న, చిన్న కారు రైతులు నవ్వుతూ బ్రతకాలన్నా హంద్రీనీవా కాలువను పూర్తిచేసి అడవిపల్లె ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలో ఉన్న చెరువులను నీటితో నింపి ప్రభుత్వ ఫలాలను అందిస్తేనే రైతులు సంతోషంగా ఉంటారని, వారి సంతోషం కోసం ఎన్నికలు పూర్తైన అనంతరం మొట్టమొదటిగా హంద్రీ నీవా కాలువలను పూర్తిచేసి పేదల ముఖాలలో వెలుగులు నింపేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కషిచేస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా వద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పెన్షన్ అందించాలంటే మరోసారి వై ఎస్సార్ పార్టీని ఆశీర్వదించాలని ఆయన కోరారు.సమావేశంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, రాష్ట్ర మాజీ మార్కెఫెడ్ ఛైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి , మైనారిటీ కార్పోరేషన్ ఛైర్మన్ డాక్టర్ ఇక్బాల్అహ్మద్ వైఎస్సా ర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు, ఆయన అనుచరుల కారణంగానే పెన్షనర్లకు అవస్థలు

**- కూటమి మేనిఫెస్టోతో ప్రజలను చంద్రబాబు, పవన్ దగా చేయాలని చూస్తున్నారు**

**వైఎస్సార్సీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణా రెడ్డి**

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు, ఆయన అనుచరుల కారణంగానే పెన్షనర్లకు ఈ అవస్థలు అని వైఎస్ఆర్సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రాయకృష్ణా రెడ్డి ఆరోపించారు. పలు అమలుగాని వాగ్దానాలతో కూడిన మేనిఫెస్టోతో మరో సారి చంద్రబాబు. పవన్ కల్యాణ్‌లు ప్రజలను దగా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు.ఇప్పటికే తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు కొత్త పేర్లుపెట్టి ఓటర్లు ఆకట్టుకోవాలని ఆరాటపడుతున్నారన్నారు. తాడేపల్లిపోని వైఎస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అవ్వాతాతలకు ప్రతి నెలా ఇస్తున్న పెన్షన్ విధానానికి చంద్రబాబు అండ్ టీం అడ్డుతగలడంపై ఫైర్ అయ్యారు. 2014-2019 మధ్య ఏం జరిగిందనేది ప్రజలు మరిచిపోలేదని చంద్రబాబు పాలనను గుర్తు చేశారు. పెన్షనర్ల ఉసురు చంద్రబాబుకు తప్పదని హెచ్చరించారు. అధికారులపై లేనిపోని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రతినెలా ఒకటో తేదీన పెన్షనర్లకు డబ్బులు అందకూడదనే చంద్రబాబు కుట్ర చేశారని ఆరోపించారు. సీఎం జగన్ ను ఇష్టం వచ్చినట్లు తిడుతున్నారన్నారు. టీడీపీ హయాంలో పెన్షన్ల కోసం వృద్ధులు నానా హైరానా పడ్డారని తెలిపారు. వాలంటర్ల సేవలను అడ్డుకుంది చంద్రబాబే అని ధ్వజమెత్తారు. తన పాలనలో ఏనాడు పెన్షన్లు సరిగా ఇవ్వలేదని విమర్శించారు. కులాల మధ్య చిచ్చు పెట్టే అలవాటు చంద్రబాబు, పవన్కు మాత్రమే ఉందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కూటమి డిపాజిట్లు గల్లంతవ్వడం ఖాయమని జోస్యం చెప్పారు. సీఎం జగన్ చుక్కల భూముల సమస్యను పరిష్కరించారని చెప్పారు సజ్జల రామకృష్ణా రెడ్డి, ప్రభుత్వం మీద



వ్యవస్థల మీద చంద్రబాబు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. బ్లూ కలర్ ఎక్కడ కనిపించినా చంద్రబాబుకు పీడకలలు వస్తాయని చురకలు అంటించారు. చంద్రబాబు బాధ్యత కల్గిన వ్యక్తిగా వ్యవహరించడం లేదన్నారు. ఈ దేశంలో ఉండే అర్హతను చంద్రబాబు కోల్పోయారన్నారు. గతంలో పెన్షన్ల పంపిణీ ఆపేందుకు చేసిందంతా చేసి ఇప్పుడు ఏం తెలియనట్లు సీఎం జగన్ పై అధికారులపై దుష్ప్రచారం చేయిస్తున్నారన్నారు.

# తిరుమల సమాచారం

## వేంకటేశ్వరస్వామి అనుగ్రహంతోనే 'గోవిందకోటి'

**- పదిలక్షలసార్లు రాసిన తొలి భక్తురాలు కీర్తన**



**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కులదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి అనుగ్రహంతో బాటు తమ పెద్దలు, ఊరివాళ్ళు చిన్నతనంలో రామకోటి రాయడం స్ఫూర్తిగా తీసుకుని "గోవిందకోటి" రాశానని విద్యార్థిని కీర్తన విశ్వాసం వ్యక్తం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానమ్ కల్పించిన ఈ గోవిందకోటిరాసే అవకాశం తనకు కలగడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. 2023వ సంవత్సరంలో నవరాత్రుల నుండి ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం గోవిందకోటి భక్తిశ్రద్ధలతో రాయడం ప్రారంభించినట్లు చెప్పారు. చిన్నతనం నుండే శ్రీవేంకటేశ్వరస్వామిపై భక్తివిశ్వాసాలు ఉన్నాయని, స్వామివారి అనుగ్రహంతోనే తాను తక్కువ సమయంలో 10లక్షల మార్లు గోవిందకోటి రాయగలిగానన్నారు. గోవిందకోటి రాస్తున్న సమయంలో తాను సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో ఉన్న అనుభూతి కలిగిందని తెలిపారు. టిటిడి చేపట్టిన గోవిందకోటిని మొట్టమొదటి సారిగా బెంగుళూరుకు చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని కీర్తన 10,01,116 సార్లు రాసింది. విద్యార్థులు,చిన్నపిల్లలు, యువతీయువకులలో ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు గోవిందకోటి రాసే బృహత్తర కార్యక్రమాన్ని టిటిడి కల్పించడం, 10లక్షలురాసిన వారికి మాత్రమే బ్రేక్ దర్శనం, కోటిసార్లు రాసిన వారికి వారి కుటుంబంతో శ్రీవారి బ్రేక్ దర్శనం కల్పించాలని సంకల్పించిన విషయం విదితమే. కీర్తన 10లక్షలు సార్లు రాయడంతో ఆమె మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకుని రాసిన గోవిందకోటిని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,ఆలయ పేష్కార్ శ్రీహరికి అందజేసింది. దీంతో ఆమెకు విఐపి బ్రేక్ దర్శనం కల్పించి స్వామివారి దర్శనం చేయించారు.

## మేనెల 3నుండి భాష్యకార్ల ఉత్సవం



**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** రామానుజులు జన్మించిన వైశాఖమాస ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని మేనెల 12వతేదీ భాష్యకార్ల సాత్తుమొర తిరుమలలో నిర్వహిస్తారు. మేనెల 3వతేదీ నుండి 21వరకు భాష్యకార్ల ఉత్సవం నిర్వహించనున్నారు. ఈ ఉత్సవం సందర్భంగా 19రోజులపాటు ఉభయం సమర్పణ జరగనుంది. భాష్యకార్ల సాత్తుమొర సందర్భంగా సాయంత్రం సహస్రదీపాలంకార సేవ అనంతరం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామిని ఒక తిరుచ్చిపై, భాష్యకార్లను మరోతిరుచ్చిపై ఆలయ వీధుల్లో ఊరేగిస్తారు. ఆ తరువాత ఆలయంలో విమానప్రాకారం చుట్టూ ప్రదక్షణ చేస్తారు. 19రోజులు రాత్రి 7గంటల నుండి 9గంటల వరకు ఆలయంలో భాష్యకార్ల సన్నిధిలో సాత్తుమొర నిర్వహిస్తారు. ప్రత్యేక ఆభరణాలతో సళ్ళింపు చేపడతారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఉషావెంకయ్య

**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని మంగళవారం ఉదయం మాజీ ఉప రాష్ట్రపతి సతీమణి ఉషావెంకయ్యనాయుడు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం తిరుమల ఆలయంలోనికి చేరుకున్న ఆమెకు టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## సంక్షేమ పథకాల అమలు జగన్‌తోనే సాధ్యం

**సిఎం జగన్ సతీమణి వైఎస్ భారతిరెడ్డి**

**వేంపల్లె, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రజలు మెచ్చేలా, లబ్ధి పొందేలా సంక్షేమ పథకాల అమలు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే సాధ్యమని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతిరెడ్డి అన్నారు. వేంపల్లెలో మంగళవారం మండల వైఎస్‌ఆర్‌సీపీ కన్వీనరు చంద్ర ఓబుళరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సతీమణి సమతారెడ్డి, శాసనమండలి డిప్యూటిమాజీ ఛైర్మన్ ఎస్‌వి సతీష్‌రెడ్డితో కలిసి ఆమె ప్రచారం నిర్వహించారు. మరోపక్క శాసనమండలి డిప్యూటిమాజీ ఛైర్మన్ ఎస్‌వి సతీష్‌రెడ్డి, ఎంపీపీ గాయత్రి, జేసీఎస్ కన్వీనరు ఆర్.శ్రీనులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి సీఎం జగన్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ ఎన్నికల్లో కూడా సీఎం జగన్, ఎంపీ అవినాష్‌రెడ్డిలను గెలిపించేందుకు ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజార్టీ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ డైరెక్టరు షబ్బీర్‌వలి, మైనింగ్ డైరెక్టరు సల్మా, షాదీఖానా ఛైర్మన్ షేక్షావలి, మండల ఉపాధ్యక్షుడు బాబాషరీఫ్, ఎంపీటీసీ భారతి, కోఆప్షన్ సభ్యులు హసానయ్య, మాజీ ఉప సర్పంచి మునీర్, కార్యకర్తలు చాను, షామీర్‌బాషా, జిలాన్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.



## హుండీల ద్వారా దుర్గమ్మకు రు.1 కోటి 91లక్షలు కానుకలు

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 30, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో మంగళవారం జరిగిన హుండీ లెక్కింపుల్లో భక్తులు దుర్గమ్మకు కానుకలుగా రు.1,91,27,261లు లభించాయని ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. బంగారం 370 గ్రాములు, వెండి 3కెజిల 850 గ్రాములు, విదేశీ కరెన్సీ యుఎస్ఎ 516 డాలర్లు, ఒమన్ 100 బైంసా, యుకె 20 పౌండ్లు, ఇంగ్లాండ్ 40 పౌండ్లు, ఆస్ట్రేలియా 100 డాలర్లు, 5 యూరోలు, సింగపూర్ 2 డాలర్లు, యుఎఇ 25 దిర్హమ్స్, కువైట్ 1 దినార్, కతార్ 24 రియాల్స్, కొరియా 1000 వాన్‌లు, ఈ లెక్కింపుల్లో భక్తులుసమర్పించారన్నారు. ఈ హుండీ ద్వారా రు.44,831లు లభించాయని ఇఒ తెలిపారు. దుర్గమ్మను తమ నృత్య కౌశలంతో ఆరాధించిన జార్ఖండ్ కళాకారుల ప్రతిభ వీక్షకులను ఆకట్టుకుంది. విజయవాడకు చెందిన శ్రీ శారద నృత్య కళాపీఠం వారి ఆధ్వర్యంలో జార్ఖండ్‌కు చెందిన ప్రముఖ నృత్యకారుడు తరిత్ సర్కార్ ప్రదర్శించిన కథక్ నృత్యం, పశ్చిమబెంగాల్‌కు చెందిన ప్రముఖ కళాకారుడు హేమంత్ విశ్వకర్మ ప్రదర్శించిన మణిపురి నృత్యమువీక్షకులను అబ్బురపరచింది. శ్రీ శారదా నృత్యపీఠంకు చెందిన పిల్లలు భరతనాట్యంతో అలరించారు.



జార్ఖండ్ కళాకారుల నృత్యనీరాజనం

## ఎస్ఇబి ఆధ్వర్యంలో కలకడ మండలంలో కేసులు నమోదు

**పీలేరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని కలకడ మండలంలో పీలేరు ఎస్‌ఈబీ వారికి అందిన సమాచారం మేరకు మంగళవారం ఉదయం కలకడ మండలం ముడియంవారిపల్లె వద్ద తనికీ చేస్తుండగా సైఫుల్లా వద్ద 40 డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిల్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. అలాగే కదిరాయ చెరువు వద్ద తనిఖీచేస్తుండగా సుధాకర్ వద్ద 30 డ్యూటీపెయిడ్ లిక్కర్ బాటిల్ స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసినట్లు ఎస్‌ఈబీ సీఐ శ్యాంప్రసాద్ తెలిపారు. ఈదాడిలో ఎస్సై లక్ష్మీ నరసయ్య, సిబ్బంది యోగానంద, గిరిబాబు, సుధాకర్, సురేష్, రమేష్, జయభాను, గంగా మహేశ్వరిలు పాల్గొన్నారు.

## జగన్ మేనిఫెస్టో గాలిలో మంత్రం .. ఉమ్మడి మేనిఫెస్టోలో అన్ని వర్గాలకు లబ్ధి : ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త** సిఎం జగన్ మేనిఫెస్టో గాలిలో మంత్రం వేసినట్లు వేశారని, అదే ఎన్డీయే మేనిఫెస్టోలో అన్ని వర్గాలకు లబ్ధి కలుగుతుందని ఎమ్మెల్సీ, కుప్పం తెదేపా సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బుధవారం తెదేపా అధినేత చంద్రబాబునాయుడు, జనసేనాని పవన్ కళ్యాణ్, బిజెపి ముఖ్యనేత సిద్ధార్థసింగ్‌లు విడుదల చేసిన సూపర్‌సిక్స్,షణ్ముఖ వ్యూహం పథకాలను ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో రాగానే అమలు చేస్తామన్నారు. ఉమ్మడి మేనిఫెస్టోకు అన్ని రైతులు, యువత, మహిళల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. మహాశక్తి పథకం, మహిళలకు ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణాలు ఉచితంగా చేస్తామన్నారు. అలాగే తల్లికి వందనం కింద చదువుకునే ప్రతి పిల్లాడికి ఏటా 15వేలు అందిస్తామన్నారు. సిఎం జగన్ పథకాల్లో కోత విధించారన్నారు. రైతులకు ఏటా అన్నదాత కింద ఇరవై వేలసాయం, యువతకు ప్రతినెలా 3వేల నిరుద్యోగ భృతి అందిస్తామన్నారు. అలాగే జల్‌జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి కొళాయినీరు అందిస్తామన్నారు. అలాగే ఏటా మెగా డిఎస్సీ, జనవరిలో జాబ్ కేలండర్లు విడుదల చేసి ఉద్యోగాల భర్తీ చేయడం జరుగుతుందన్నారు. బిసిలకు స్థానిక సంస్థల రిజర్వేషన్లు 33శాతానికి పెంచడం జరుగు తుందన్నారు. నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్లు కల్పించడం జరుగుతుందన్నారు. నా బిసి, నా ఎస్సీలు, నా మైనార్టీలు అనే సిఎం జగన్ బిసిలకు న్యాయం చేయలేదన్నారు. బిసిలకు గతంలో తెదేపా ప్రభుత్వం అమలు చేసిన పథకాలు రద్దు చేశారన్నారు. మరలా ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో రాగానే బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేయడంతో పాటు బిసిలకు ఆదరణ పథకం పునరుద్ధరించడం జరుగుతుందన్నారు.



మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

వార్త

ఇతరుల తప్పులు కార్ల హెడ్‌లైట్ వంటివి. మీ తప్పుల కంటే కూడా అవి చాలా ఎక్కువగా తళతళమని మెరుస్తుంటాయి.

-హెచ్. కోచెన్

# ఆచరణకు నోచుకోని చట్టాలెందుకు?


మానవ జాతిని పట్టిపీడిస్తున్న మద్యపానం, ధూమపానాన్ని పారద్రోలే విషయంలో పాలకులకు ఆరాటమే కానీ, పోరాటం లేదని చెప్పాలి. ఈ రెండు వ్యసనాలు దేశవ్యాప్తంగా ఎన్నో కోట్ల కుటుంబాల్లో చిచ్చుపెడుతున్నాయి. మరెన్నో లక్షల కుటుంబాలు శిథిలమైపోతున్నాయి. ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో, ఎంతటి మారణహోమం సృష్టిస్తున్నాయో పాలకులకు తెలియందికాదు. చట్టాలు చేస్తున్నారు, ఉపన్యాసాలు ఇస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రకటనలు ఇస్తున్నారు. కానీ త్రికరణశుద్ధిగా నియంత్రించేందుకు ప్రయత్నాలు చేయడం లేదు. కొందరిని కొంత కాలం మోసం చేయొచ్చు. అందరిని కొంత కాలం దగా చేయొచ్చు. కానీ అందరిని ఎల్లకాలం మోసం చేయాలనుకుంటే భ్రమే అవుతుంది. అలా ప్రజలను మోసం చేసిన వారు వేదించినవారు ఎందరో చక్రవర్తులు, రాజులు, నేతలు కాలగర్భంలో కలిసిపోయారు. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి, ప్రజావసరాలను గుర్తించి, వారి బాగోగులను పట్టించుకొని మాట నిలబెట్టుకున్నవారు, ప్రజల ఆదరాభిమానాలు పొంది వారి హృదయాల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్నారు. మద్యం విషయంలో ఆదాయం పెంచుకునేందుకు పాలకులు వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యవాదుల్లో ఆవేదన వ్యక్తమవుతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా ఎన్నికల సమయంలో విచ్చలవిడిగా సరఫరా చేస్తున్న మద్యం ప్రధానంగా చీప్ లిక్కర్‌ను పరిశీలిస్తే వైద్యరంగ నిపుణులే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చీప్ లిక్కర్‌తో ఎందరో ప్రాణాలు పోతున్నాయి. మద్యం సరే, సారాను నిషేధించారు. తెలుగు రాష్ట్రాల్లో చూసినా ఈ నిషేధం ఏ మాత్రం అమలు అవుతున్నదో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. మంచినీరు దొరకని గ్రామాలు ఉన్నాయేమో కానీ, సారా దొరకని గ్రామం లేదు. నాటుసారా ఒక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ సారా అక్రమ వ్యాపారాన్ని అడ్డుకోలేకనే చీప్ లిక్కర్‌ను సరఫరా చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోకానీ, పొరుగునున్న రాష్ట్రాల్లో కానీ అమ్ముడవుతున్న మద్యంలో అధికశాతం చీప్ లిక్కరే. ఈ చీప్ లిక్కర్ తాగి దేశవ్యాప్తంగా కోట్లాది మంది అనారోగ్యానికి గురవుతున్నారు. రోడ్డు ప్రమాదాల్లో అధికశాతం వాహన చోదకులు మద్యం మత్తులోనే ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో వెలుగు చూసింది. ఇక హత్యలు, అత్యాచారాలు లాంటి తీవ్ర నేరాలకు పాల్పడిన వారిలో అధికశాతం మద్యంమత్తులో ఉన్నవారేనని పోలీసు రికార్డులే వెల్లడిస్తున్నాయి. వీటన్నింటిని విస్మరించి ప్రజాక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకుంటున్న నేతలే మద్యాన్ని ప్రోత్సహించడం ఏమాత్రం సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి. ఒకనాడు వందల్లో ఉన్న ఆదాయం నేడు వేలాది కోట్లకు చేరుకున్నది. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఈ యేడాదికి దాదాపు నలభైవేల కోట్ల రూపాయలకుపైగా వస్తుందని అంచనా వేస్తున్నారు. మద్యపానం, ధూమపానం రెండూ మానవ జాతిని పట్టిపీడిస్తున్న భూతాలు. మద్యపానాన్ని ఆదాయం కోసం పెంచిపోషిస్తున్న పెద్దలు ధూమపానాన్ని నియంత్రించేందుకు కొన్ని చర్యలు చేపడుతున్నారు. నిబంధనలు పెడుతున్నారు. కానీ అవేమీ నిరోధించలేకపోతున్నాయి. మద్యపానం కంటే ధూమపానం ప్రజారోగ్యానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నది. ఊపిరితిత్తుల కేన్సర్, గుండెజబ్బులు లాంటి ఎన్నో వ్యాధులకు ధూమపానం కేంద్ర బిందువుగా మారుతున్నది. అన్నింటి కంటే ముఖ్యంగా కేన్సర్‌ను విస్తరింప చేయడంలో ధూమపానం అగ్రస్థానంలో ఉందని చెప్పొచ్చు. పొగ తాగేవారే కాదు వారు తాగి వదిలిన పొగను పీల్చి చుట్టుపక్కల ఉన్న వారు కూడా రకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 130 కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగి తేలుతున్నారని అంచనా. భారతదేశానికి సంబంధించి ఇరవై కోట్ల మందికిపైగా పొగాకుకు అలవాటుపడ్డారు. బీడీ సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై క్రమేపీ అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే పొగతాగడం ఆరంభం కావడం ఆందోళన కలిగించే అంశం. అవి అనేక రోగాలకు కారణాలవుతున్నాయని వైద్యనిపుణులు ఏనాటి నుంచో హెచ్చరిస్తూనే ఉన్నారు. పొగాకును నిషేధించేందుకు గత రెండు, మూడు దశాబ్దాలుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. చట్టాలు చేస్తున్నారు. నిబంధనలను విధిస్తున్నారు. కానీ అవేమీ అమలు కావడం లేదు. ఎవరు అమలు చేస్తారో స్పష్టత లేదు. చట్టంలో కూడా ఎన్నో లొసుగులు ఉన్నాయి. దీనికితోడు ఈ బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకు తెరువు ఇస్తున్న మాట వాస్తవం. అడవుల్లో ఉన్న లక్షలాది మంది గిరిపుత్రులకు బీడీ ఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. పొగాకు సాగుపై ఆధారపడి లక్షలాది మంది జీవనం సాగిస్తున్నారు. యేటా దేశంలో నలభైవేల కోట్ల రూపాయలకుపైగా పొగాకు వ్యాపారం జరుగుతున్నది. ఈ కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సిన బాధ్యతను పాలకులు విస్మరించి కాగితాల్లో నిషేధాన్ని ప్రకటించి చేతులు దులుపుకుంటున్నారు. అందుకే అది ఆచరణ కావడం లేదు. పాలకులకు చిత్తశుద్ధి ఉంటే జీవనోపాధి కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపి పొగాకు ఉత్పత్తులను, అమ్మకాలను భూటాన్ దేశంలో లాగా పూర్తిగా నిషేధించాలి. అప్పుడే దీనికి పరిష్కారం దొరుకుతుంది.

విజయం మేధావిని వినయవంతుణ్ని చేస్తుంది. సామాన్యుడిని ఆశ్చర్యపరుస్తుంది. అవివేకిని అహంభావిగా మారుస్తుంది.



స్వామి వివేకానంద

ధైర్యం, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఈ మూడింటితోనే చాలా మంది సామాన్యులు నాయకులైనారు.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### అక్రమ నిర్మాణాలను ఆపాలి

**తెలంగాణ** రాష్ట్రంలో చెరువులు, కుంటలలో అక్రమ నిర్మాణాలు ఆపాలి అని హైకోర్టుతో చెప్పించుకునే పరిస్థితి రావడం వివరించాల్సిన విషయమే. అంతేకాదు కాకతీయులు తెలంగాణకు ఇచ్చిన అరుదు అయిన అమూల్యమైన సంపద చెరువులు, కుంటలు. ఈ చెరువులు కుంటల ద్వారా దాదాపు 150 నుండి200 టిఎంసిల నిల్వ సామర్థ్యం ఉన్నదని ప్రభుత్వ లెక్కలు చెపుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఇంత ఉదాసీనంగా వ్యవహరించడం మంచిది కాదు. మళ్లీ వర్షాకాలం రాగానే అక్రమ కట్టడాలు అన్ని చెరువులు, కుంటలుగా మారిపోతాయి. అంతేకాదు పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి.

-భారత అవినాష్, జనగామ

### పిల్లల్లో పఠనాసక్తిని పెంచాలి

**ఇటీవల** ప్రభుత్వ విద్యాశాఖ కొన్ని తరగతుల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం బాగా తగ్గిందని సెలవుల్లో వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు ఆలోచించారు. అయితే కొన్ని ఏళ్ల నుండి పిల్లలకు వేసవి సెలవులు ఆలోచించి ముందు జాగ్రత్తగాపెట్టారు. ఆ ఎండతాకిడికి పెద్దవారేబయటకు పోవడానికి భయపడుతున్నారు. పిల్లలను బయటకు పంపకుండా ఇంటివద్దనే వారి జిజ్ఞాసను పెంచే కార్యక్రమాలు జరపాలి. వ్యాకరణం, బాలసాహిత్యం, సైన్స్‌ప్రయోగాలు నేర్పించాలి. క్రమశిక్షణ అలవాటు చేయాలి. విద్యాభివృద్ధిలో మెరుగుదల దశలవారీగా తల్లిదండ్రులు కృషి చేయాలి. చదువు మీద దీక్ష పెరిగేలా చూడాలి.

-బొల్లోజు మేఘనాధము, విశాఖపట్నం

### పగటి కలలు

**ఆగిన** కారు ఇక ముందుకి కదలదని అందులో కూర్చుని తామెక్కడకీ వెళ్లలేమని భావించిన తాజాగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎంపిలు, మాజీలు, ఛోటామోటా నాయకులు కారు దిగి వెళ్లిపోయారు. వారిలో కొందరుచేయి అందుకున్నారు. మరికొందరు పువ్వుని పట్టుకుని దాని పరిమళాన్ని ఆస్వాదిస్తున్నారు. వీరిలానే ఇంకా చాలామంది కారు దిగి చెయ్యి అందుకోవడానికి పువ్వుపరిమళం ఆస్వాదించడానికి రెడీగా ఉన్నారు. ఈ కారణంతో కారులో ప్రయాణించే వారి సంఖ్య తగ్గుతోంది. చివరికి కూర్చునే వారు ఒక్కరు కూడా లేక కారు ఖాళీ అయినా ఆశ్చర్యం లేదు.

-మిథునం, హైదరాబాద్

### ఇంటివద్దనే పింఛన్లు అందించాలి

**లబ్ధిదారులకు** సామాజికపింఛన్లు బ్యాంకుల్లో జమచేస్తామనడం పండుటాకులను ఇబ్బందులకు గురిచేసేదిగా ఉంది. పల్లెల్లో బ్యాంకులుండవు. పింఛను పొందాలంటే కిలోమీటర్ల దూరం పయనించాలి. మానసిక వ్యథతోపాటు ఖర్చుతో కూడుకున్నది. ఎండలు, వడగాడ్పులతో యువకులే బయటకురాలేని పరిస్థితి. నెలమొదట్లో ప్రభుత్వ అసంఘటిత రంగసంస్థల, ఇతర ఉద్యోగులజీతాలు, ప్రభుత్వ పెన్షనర్లతో బ్యాంకులన్నీరద్దీగా ఉంటాయి. వయోభారం, పూటలకొద్దీ ఎదురుచూడగల ఓపికలేకపోవడం, వేలిముద్రల వారికి ఎటిఎం కార్డులు లేకపోవడం, అమాయకత్వం మూలంగా కొందరి సొమ్ము చోరికి గురయ్యే ప్రమాదముంది. వలంటరీ వ్యవస్థ లేని రాష్ట్రాల్లో కూడా సక్రమంగా పింఛన్లు చెల్లిస్తున్న సంగతి గమనంలోకి తీసుకోవాలి. ప్రతి గ్రామంలోసచివాలయ ఉద్యోగులు ఉన్నందున వారితోనే పింఛన్ల పంపిణీ చేసేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి..

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### ఎన్నికల వాగ్దానాలు

**ఎన్నికల** రాజకీయాల్లో ఉచితపథకాలు ఒక అంతర్భాగమైపోయాయి. తాయిలాలు ఇస్తామని రాజకీయ నాయకులు హామీలు గుప్పిస్తూ, రాష్ట్రాలను అప్పుల ఊబిలో నెట్టేస్తున్నారు. ప్రజలు కూడా తాయిలాలకు అలవాటైపోయి, నాయకులను గుడ్డిగా నమ్ముతున్నారు. దేశభవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని పరిపాలన కొనసాగిస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. ఉచిత పథకాల స్థానంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరగకుండా అదుపులో ఉంచగలిగితే అందరికీ ఉపయోగకరంగా ఉంటుంది. తాయిలాల స్థానంలో గ్యాస్ ధరలు, పెట్రో ధరలు, నిత్యావసర ధరలు తగ్గిస్తే ప్రజలందరికీ మేలు జరుగుతుంది. ప్రభుత్వాల దగ్గర నిధులుంటే ఉచిత పథకాలు అమలు చేయవచ్చు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### అనుమతి లేని ట్యుటోరియల్స్‌ను రద్దుచేయాలి

**తెలంగాణ** రాష్ట్రంలో 2024-25 విద్యాసంవత్సరంలో మండల కేంద్రాలలో విద్యాశాఖ అనుమతి లేకుండా నడుస్తున్న ట్యుటోరియల్స్‌ను రద్దుచేయాలి. నిర్వాహకులపై కఠినచర్యలు తీసుకోవాలి. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. నిర్వాహకులు కనీసం ఉపాధ్యాయశిక్షణ కూడా లేకుండా ట్యుటోరియల్స్ నడిపిస్తున్నారు. ఫీజుల కోసంకనీస వసతుల్లేకుండాతమ సొంతఇంటిలో విద్యాసంస్థలను నడిపిస్తున్నారు.

-రాపాక రవీందర్, జనగం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# కార్మికవర్గ ఐక్యతే 'మే డే' కర్తవ్యం

***వివిధ ప్రభుత్వాలు ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, డిఏలు, పెన్షన్స్‌లో కోత విధించాలని నిర్ణయించాయి. కార్పొరేట్ వర్గాలకు రాయితీలు, పారిశ్రామిక వర్గాలకు ప్యాకేజీలు ప్రకటిస్తూ, కార్మిక, ఉద్యోగ వర్గ సదుపాయలలో కోతలు విధించాలనే నిర్ణయాలు ఆమోదయోగ్యం కాదు. పాలకుల విధానాల వల్ల నష్టపోతున్న, కష్టాలకు గురవుతున్న వివిధ తరగతుల ప్రజానీకాన్ని ఐక్యం చేయడం, ప్రభుత్వరంగ సంస్థలను జాతీయ ఇన్సూరెన్స్ రంగాన్ని కాపాడుకోవడం, దేశ సమైఖ్యత, సమగ్రత, కార్మిక వర్గ ఐక్యతకు ముప్పు తెచ్చే విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా కార్మికవర్గ ఐక్యతను నిలబెట్టుకోవడం నేటి మన 'మేడే' కర్తవ్యం.***

జి.కిషోర్ కుమార్

అమెరికా సామ్రాజ్యవాదుల శ్రమదోపిడీకి వ్యతిరేకంగా 20గంటలు పనిచేయాల్సిన దుర్భర పరిస్థితి నుండి 8గం.ల పనిదినం కోసం అమెరికన్ కార్మికవర్గం ఇచ్చిన పిలుపు యావత్ ప్రపంచ కార్మికవర్గాన్ని కదిలించింది. భూస్వామ్య పెట్టుబడిదారీ వర్గాలకు వ్యతిరకంగా శ్రామిక వర్గం చర్యలకు పూనుకొన్నాయి. 8గంటల పనిదినం కోసం 1886మే 1వ తేదీ నుండి సమ్మెకు అమెరికాలోని కార్మిక వర్గం పిలుపు నిచ్చింది. మే 3వ తేదీన 'మేకారి మక్ హార్వేస్టర్ వర్క్' వద్ద సమ్మె చేస్తున్న కార్మికులపై పోలీసులు కాల్పులు జరుపగా 6గురు కార్మికులు అక్కడిక్కడే మరణించారు. ఈ సంఘటనకు నిరసనగా మే 4వ తేదీన 'హేమార్కెట్ స్క్వేర్'లో సభ ఏర్పాటు చేశారు. కార్మిక నాయకులు ఫార్సన్స్, స్పైస్, కార్మికులనుద్దేశించి ప్రసంగించారు. కొద్దిసేపట్లో సభ ప్రశాంతంగా ముగుస్తుందనగా పోలీసులు రంగప్రవేశం చేసి పథకం ప్రకారం బాంబు ప్రయోగించి విచ్చలవిడిగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 8 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా పెద్దఎత్తున కార్మికులకు గాయాలయ్యాయి. శ్రామిక వర్గం హక్కులకోసం చేస్తున్న పోరాటానికి పెట్టుబడిదారీ వర్గం ఇచ్చిన ప్రతిఫలం అది. అనంతరం జరిగిన బూటకపు విచారణలో 'హేమార్కెట్ స్క్వేర్'లో ప్రసంగించిన కార్మిక నాయకులు ఫార్సన్స్, స్పైస్‌లకు ఉరిశిక్ష, ఫియల్డన్, స్వాబ్, లూయిలింగ్, ఆస్కార్ నీబ్‌లకు యావజ్జీవ జైలుశిక్ష విధించారు. ఉరిశిక్ష విధించిన నేపథ్యంలో సైతం కార్మిక నాయకులు స్పైస్ కార్మికవర్గ చైతన్యాన్ని గూర్చిహెచ్చరిస్తూ 'మమ్మల్ని ఉరితీసి కార్మికోద్యమాన్ని తీరని కోరికలతో దీనస్థితిలో ఉన్న లక్షలాది కార్మికులు తమ విముక్తి సాధించుకునేందుకు సాగించే ఉద్యమాన్ని ఆపగలరనుకుంటే అలాగే ఉరితీయండి. ఇక్కడ మీరు ఒక నిప్పురవ్వను ఆర్పివేయవచ్చు కానిఅక్కడ, ఇక్కడ మీ ముందు, వెనుక ఎక్కడపడితే అక్కడ అగ్నిజ్వాలలు ఎగిసిపడుతాయి. అది ఒక అంతరజ్వాల. దీనిని మీరుఆపలేరు' అని స్పైస్ పేర్కొన్నారు. 1888 డిసెంబర్‌లో అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్, ఆ తర్వాత 1889జులైలో 2వ అంతర్జాతీయ కార్మిక సంస్థ, 1890 మే'1'తేదీన దేశవ్యాపిత సమ్మె ద్వారా 'మేడే' పాటించాలని పిలుపు నిచ్చాయి. మనదేశంలో మొదటిసారిగా 1862లో హౌరాలోని రైల్వేకార్మికులు8గంటలు పనిదినం కోసం సమ్మె చేశారు. 1923మే 1న మన దేశంలో మొట్టమొదటిసారిగా మద్రాసు బీచ్‌లో సింగారవేలు చెట్టియార్ నాయకత్వంలో మేడే జరిగింది. 1967లో పశ్చిమ బెంగాల్‌లోని యునైటెడ్ ఫ్రండ్ ప్రభుత్వం 'మేడే'ను జీతంతో కూడిన సెలవుగా ప్రకటించింది. ప్రపంచ బ్యాంకు, ఐఎమ్ఎఫ్ ప్రైవేటీకరణ విధానాల ఫలితంగా ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ, పెట్టుబడుల ఉపసంహరణ, కార్మిక చట్టాలలో మార్పులు విఆర్ఎస్, పెన్షన్ సంస్కరణలు, ఉద్యోగుల సంఖ్య కుదింపు, డిఏ నిలుపుదల, ఎల్‌టిసి రద్దు, కంపాసినేట్ నియామకాల రద్దు, వివిధరకాల అడ్వాన్సులు, అలవెన్సులు, సౌకర్యాలు, సదుపాయాల ఉపసంహరణ వంటిఅంశాలు కార్మిక వర్గాన్ని తీవ్రపోరాటాలవైపు నెట్టుతున్నాయి. లాభాలు ఆర్జిస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను సైతం ప్రవేటీకరణ చేయటం ప్రభుత్వాలకు రివాజుగా మారింది. కార్మిక చట్టాలను లేబర్ కోడ్‌లుగా మార్చుచేసే ప్రక్రియ యజమానులకు అనుకూలంగాను, కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసేవి గాను ఉండి కార్మికవర్గ భవిష్యత్తును




సవాలుచేస్తున్నవి. దేశ కార్మికవర్గంలో 60%గాఉన్న వ్యవసాయకార్మికులకు సమగ్ర చట్టం లేకపోగా వ్యవసాయ చట్టాలలో మార్పులపేరుతో ప్రభుత్వం పెద్దఎత్తున రైతులప్రయోజనాలను దెబ్బతీసేందుకు ఉపక్రమంచింది. ఇటీవల జరిగిన రైతాంగ పోరాటం, రైతుల వ్యవసాయ రంగం దయనీయ పరిస్థితులను దేశప్రజల ముందుంచింది. సమరశీల రైతాంగ పోరాటానికి తలొగ్గి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో తిరిగి మరల దేశ రైతాంగంఉద్యమానికి సంసిద్ధమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. దేశ కార్మికవర్గంలో అధికశాతంగా వున్న అసంఘటితరంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించటం వలన దేశీయ పరిశ్రమ దివాలాతీస్తోంది. చిన్న, సూక్ష్మతరహా పరిశ్రమలు అనేకం లక్షలాదిగా మూతపడుతున్నాయి. అన్ని రకాల సీలిం గులు తొలగిస్తూ, బోనస్ చెల్లింపుల చట్టానికి సవరణ తీసు కురావాలని కార్మికవర్గం పోరాటం చేస్తుండగా మరొక పక్క ప్రభుత్వం పిఎఫ్‌పై వడ్డీ తగ్గింపు, ఏపిఎఫ్‌పై ఇన్‌కంటాక్స్ విధించటం, నూతనపెన్షన్ స్కీమ్ అమలు, పెన్షన్ నిధుల ప్రైవేటీకరణ వంటి చర్యల ద్వారా కార్మికులు సాధించుకున్న సదుపాయాలను హరిస్తున్నది. ఆర్థిక వ్యవస్థను దారిలో పెట్టాలనే సాకుతో, కఠిన నిర్ణయాల పేరుతో ప్రభుత్వాలు ప్రకటించే కార్మికవ్యతిరేక నిర్ణయాలను, సవాళ్లను ఎదుర్కొనే సంసిద్ధతతో కార్మికులు, ఉద్యోగులు భవిష్యత్తులో కార్యోన్ముఖులవటం నేటి మన 'మేడే'ప్రధాన కర్తవ్యం. ఇన్సూరెన్స్, డిఫెన్స్, రైల్వేస్ వంటి కీలక రంగాలలో విదేశీ పెట్టుబడులను అనుమతించటంతో పాటుగా క్రమేపీ ఎఫ్‌డిఐ శాతాన్ని పెంచుతున్నారు. లాభాలలో ఉన్న పబ్లిక్ రంగ సంస్థలను, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న ఎల్ఐసి వంటి కీలక ఆర్థిక సంస్థలలో కూడా డిజిన్వెస్ట్‌మెంట్ విధానాన్ని అమలు చేస్తున్నారు. కార్మిక చట్టాలనులేబర్ కోడ్‌లుగా మార్పుచేయటంతోపాటు వాటినిదేశవ్యాప్తంగా అమలు చేయడానికి ప్రభుత్వం పూనుకుంటోంది. సంస్కరణలను వేగవంతం చేయడంలో భాగంగా శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగాలను కల్పించే స్థానంలో 'హైర్ అండ్ ఫైర్', కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానాలను అమలుపరుస్తున్న ఫలితంగా దేశంలో నిరుద్యోగం తారాస్థాయికి చేరింది. విదేశీ పర్యాటకులకు ప్రాముఖ్యతనిస్తూ, పలు బహుళజాతి కంపెనీలను ఆహ్వానించటం చూస్తూనే ఉన్నాం. వ్యవసాయం కుదేలై బహిరంగంగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడే దయనీయపరిస్థితికి దేశం దిగజారింది. ప్రణాళిక సంఘాన్ని రద్దు చేయడం, "మేకిన్ ఇండియా" నినాదం, నోట్లరద్దు, జిఎస్‌టి, న్యాయ వ్యవస్థలో జోక్యం, బ్యాంకుల విలీనం, ఎల్ఐసి, బ్యాంకులు వంటి ఆర్థిక సంస్థల డిజిన్వెస్ట్‌మెంట్, రాజ్యాంగం ప్రసాదించిన ప్రజా-కార్మిక హక్కులను అణచివేయడం, పోరాటాలు, ఉద్యమాలపై నిర్బంధాలు వంటివి వివాదాస్పదంగా మారాయి. దేశంలో కార్పొరేట్లే సంపదను సృష్టిస్తున్నారని, సంపద పంపిణీ ప్రభుత్వ బాధ్యత కాదని ప్రకటించి కార్పొరేట్ అధినేతలకి తన విధానమేమిటో తెలియపరచటంతోపాటు తీవ్రమైన ఆదాయ అంతరాలకు దారితీసే విధానాలకు ప్రభుత్వం పాల్పడుతున్నది. వివిధ ప్రభుత్వాలు ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, డిఏలు, పెన్షన్స్‌లో కోత విధించాలని నిర్ణయించాయి. కార్పొరేట్ వర్గాలకు రాయితీలు, పారిశ్రామిక వర్గాలకు ప్యాకేజీలు ప్రకటిస్తూ, కార్మిక, ఉద్యోగ వర్గ సదుపాయలలో కోతలు విధించాలనే నిర్ణయాలు ఆమోదయోగ్యం కాదు. పాలకుల విధానాల వల్ల నష్టపోతున్న, కష్టాలకు గురవుతున్న వివిధతరగతుల ప్రజానీకాన్ని ఐక్యం చేయడం, ప్రభుత్వ రంగ సంస్థలను జాతీయ ఇన్సూరెన్స్ రంగాన్ని కాపాడుకోవడం, దేశసమైఖ్యత, సమగ్రత, కార్మిక వర్గ ఐక్యతకు ముప్పు తెచ్చే విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా కార్మికవర్గ ఐక్యతను నిలబెట్టుకోవడం నేటి మన 'మేడే' కర్తవ్యం. ●

# ఉష్ణోగ్రత పెరుగుదలతో జనం ఉక్కిరిబిక్కిరి

మోటె చిరంజీవి

భూమిపై రోజురోజుకు అనేక మార్పులు సంభవిస్తున్నాయి. మనదేశం సమశీతోష్ణ పరిస్థితులకు అనుకూలంగా ఉంటుంది. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో వాతావరణంలో అనేక మార్పులు కనిపిస్తున్నాయి. దానికి కారణం పర్యావరణ కాలుష్యం. భూమిపై వివిధరకాల జీవులు, అవి ఏర్పరుచుకునే సహజ నమూనాలు ప్రపంచ పర్యావరణంపై పనిచేయడానికి సహాయపడతాయి. కలుషితమైన గాలి, నీరు, క్షీణించిన నేల, పట్టణ పెరుగుదల అన్నీకూడా పర్యావరణంపై ప్రభావం చూపిస్తాయి. వాతావరణంలో గ్రీన్‌హౌస్ వాయువులు, అతినీలాలోహిత కిరణాలు, ఏరోసాల్స్, ఓజోన్లలో దీర్ఘకాలిక మార్పులను పర్యవేక్షించడం వలన వాతావరణ మార్పులు కనబడుతున్నాయి. వేడి, పొడి కారణంగా సంభవించే అడవి మంటలు, సముద్రపు ఆమ్లీకరణ, వేడెక్కడం వల్ల తుఫానులు, సముద్ర మట్టం పెరుగుదల కారణంగా తీర ప్రాంత వరదలు, ఎడారి కారణంగా వాతావరణంలో మార్పులవల్ల ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. దీని ద్వారా సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలో పెరుగుదల అలాగే సముద్ర ఉష్ణోగ్రతలు ఎక్కువ లోతులలో పెరగడం, తరుచుగా సముద్రపు వేడి తరంగాలు, పీహెచ్ విలువ తగ్గడం, సముద్రం వేడెక్కడం, మంచు పలకలు ధ్రువీకరణ చెందడం, ఇవన్నీకూడా పర్యావరణ మార్పుల వల్ల వస్తున్నాయి. రానున్న రోజుల్లో మనదేశం తీవ్రమైన వడగాడ్పులతో ఇబ్బంది పడుతుందని, వాతావరణ మార్పులపై వాతావరణ శాఖ నివేదిక గత సంవత్సరం ప్రభుత్వాన్ని హెచ్చరించింది. తాజాగా ప్రపంచ బ్యాంకు సైతం ఇదే విషయంపై అనేక ఆందోళనకర విషయాలను తెలిపింది. వేడిగాలుల వల్ల భారతదేశంలోని ప్రజల ఆయుష్షు తగ్గి పెద్ద సంఖ్యలో మరణాలు సంభవిస్తాయని తెలిపింది. గత సంవత్సరం దేశ రాజధాని ఢిల్లీలో ఏప్రిల్ నెలలో 46 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైతే ఈ సంవత్సరం ఎండాకాలంలో ఇది మరింత పెరిగే అవకాశం ఉంది. మే నెలలో అయితే ఎండలు తీవ్రస్థాయిలోకి చేరి వడగాలులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యే అవకాశాలున్నాయి. ఇప్పటికే వడగాలులతో ప్రజలు అనేక ఇబ్బందులు పడి డిహైడ్రేషన్‌కులోనై, నీరసంగా, బలహీనంగా కనిపిస్తున్నారు.




1981-1990 మధ్యకాలంలో 413 రోజులు, 2011-2020 మధ్యకాలంలో 600 రోజులు తీవ్ర వడగాడ్పులు వీచాయని భారతపర్యావరణ విభాగం వెల్లడించింది. అనగా 1990 నుండి 2019లో భారత్‌లో వడగాడ్పుల తీవ్రత 15శాతం పెరిగినట్లు లాన్సెట్ నివేదిక తెలిపింది. ఈవిధంగా ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల వడగాలులు వీచి వీటిప్రభావం అనేక వాటిపై కనిపిస్తుంది. రైతులు, వివిధ కార్యాలయాల్లో సిబ్బంది పనిచేయలేక తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ఉష్ణోగ్రత పెరుగుదల వల్ల భూమిపై ఉన్న జీవులపై కూడా ప్రభావం చూపుతుంది. కోళ్ల పెంపకం, గొర్రెలు, మేకల పెంపకం, చెరువులో పెంచే చేపల పెంపకంలో అనుకున్న స్థాయిలో కన్నా దిగుబడి తగ్గుతుంది. ఇవేకాక పాలిచ్చే జంతువులైన ఆవులు, గేదెల్లో కూడా పాల దిగుబడి తగ్గుతుంది. ఉష్ణతాపం రవాణా వ్యవస్థపై కూడా ప్రభావం చూపి, ఆహార ధాన్యాలరేట్లు పెరిగి, ప్రజలకు భారమవుతుంది. ఆహారధాన్యాల నిలువల కోసం, వాటిని శీతలీకరణ గిడ్డంగుల్లో ఉంచడానికి, వాటిని చల్లపరచడానికి ఎసిలు, కూలర్లు, ఫ్యాన్లు అవసరమవుతాయి. తద్వారా కరెంటు బిల్లు కూడా అధికంగా వచ్చినష్టపోయే అవకాశం ఉంది. పర్యావరణంలో ఉష్ణోగ్రతల తగ్గుదలకోసం అనేకచర్యలుచేపట్టాలి. చెట్లను అధికంగా నాటడం, వాటిని రక్షించడం ద్వారా కొంతమేర ఉష్ణోగ్రతను అరికట్టవచ్చు. ఒక్కొక్క గృహానికి అనేక వాహనాలు వాడడం, ఎసి, రిఫ్రిజరేటర్లు వాడడం వల్ల మొబైల్‌లు వాడటం, వాటి టవర్ల నుండి వచ్చే రేడియేషన్ ద్వారా, ఫ్యాక్టరీలనుండి వెలువడే వ్యర్థాలను కాల్చడం ద్వారా వాతావరణం కలుషితమై భూమిపై కార్బన్ డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్ ఎక్కువగా విడుదలై, ఓజోన్‌పై ప్రభావం చూపి, భూమిపై ఉష్ణోగ్రత, వడగాలులు పెరుగుతాయి. వీటిని అరికట్టడానికి ప్రత్యేక కార్యాచరణ, ప్రణాళికను రూపొందించి, క్షేత్రస్థాయిలో ప్రతిష్టంగా అమలు చేసినట్లయితే భూమిపై ఉష్ణతాపాన్ని అరికట్టవచ్చు. వేసవికాలంలో ఉష్ణతాపాన్ని, వడగాలులను అధిగమించాలంటే వాతావరణం చల్లగా ఉన్నప్పుడు మాత్రమే బయటికి వెళ్లాలి. అత్యవసర పరిస్థితుల్లో తప్ప మిగతా సమయంలో బయటకు వెళ్లకూడదు. బయటికి వెళ్లేటప్పుడు గొడుగుపట్టుకొని మరికొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అలాంటప్పుడే వడగాలుల నుండి మనల్ని మనం రక్షించుకోగలం. నీటిని నాలుగు నుండి ఐదు లీటర్ల వరకు తాగాలి. ఎండతాకిడికి ఏమైనా ఆరోగ్య సమస్యలు వస్తే డాక్టర్‌ను సంప్రదించి పలు జాగ్రత్తలు పాటించాలి. ●

# కూటమిపై మైనారిటీ రిజర్వేషన్ల పోటు

కైలసాని శివప్రసాద్

తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కూటమికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముస్లిం రిజర్వేషన్ల అంశం గుదిబండగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. భారతీయ జనతాపార్టీ జాతీయ అగ్రనేతలైన ప్రధాని నరేంద్రమోడీ, అమిత్ షా, జెపి నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, పీయూష్‌గోయల్ లాంటి వారు తాము మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకమని ఇటీవల పలు సందర్భాల్లో కుండబద్దలు కొట్టారు. దేశ సంపదను కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు దోచిపెట్టాలని చూస్తోందని ప్రధాని నరేంద్రమోడీ కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. 2009లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ముస్లింల గురించి చేసిన వ్యాఖ్యలను, అప్పట్లో ఉమ్మడిఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు కేటాయించిన నాలుగు శాతం రిజర్వేషన్లను ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ ఉటంకించడం గమనార్హం. అదే విధంగా బిజెపి అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని రెండు రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో అమిత్ షా, ఆంధ్రప్రదేశ్‌లో పీయూష్ గోయల్‌లు వ్యాఖ్యానించారు. ముస్లింలలో పేదవారుగా ఉన్న వారందరిని ఆదుకోవాలని, అటువంటి పేద ముస్లింలకు దేశ సంపదపై మొదటి హక్కు ఉంటుందని 2009లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ వ్యాఖ్యలు చేశారు. మన్మోహన్ సింగ్ చేసిన ఈ వ్యాఖ్యల తరువాత దేశంలో 2014, 2019లో పార్లమెంటుకు ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో మోడీతోపాటు ఏ ఇతర బిజెపి జాతీయ నాయకుడూ మన్మోహన్ సింగ్ ముస్లింల గురించి చేసిన వ్యాఖ్యలు ప్రస్తావించిన దాఖలాలు లేవు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల సమయంలో బిజెపి అగ్రనేతలంతా మూకుమ్మడిగా పదిహేను సంవత్సరాల క్రితం మన్మోహన్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ఎన్నికల బహిరంగ సభలలో ప్రస్తావించడం పరిశీలిస్తే భారతీయ జనతాపార్టీ బలహీనపడిందనే అనుమానాలు ప్రజలలో తలెత్తుతున్నాయి. అదే సమయంలో బిజెపి మత రాజకీయాలకు మళ్లీ తెరదీసిందనే అనుమానాలు కూడా ప్రజలకు కలుగుతుండడం గమనార్హం. ఉత్తరాదిన మత రాజకీయాలకు ప్రాముఖ్యత ఉంటుందని గతంలో అనేక పర్యాయాలు రుజువు అయ్యాయి. కానీ దక్షిణాదిన ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత రాజకీయాలకు తావులేదు అనేది నిర్వివాదాంశం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కుల రాజకీయాలకు పెట్టింది పేరు. అయినా మత రాజకీయాలకు పెద్దపీట వేసే బిజెపితో తెలుగుదేశం పార్టీ పొత్తు పెట్టుకుంటుందంటే దానికి అనేక కారణాలు ఉన్నాయి.




భవిష్యత్తు రాజకీయ పరిణామాల దృష్ట్యా కేంద్రంలో అండ కొరకే తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో బిజెపితో పొత్తు పెట్టుకుందని కచ్చితంగా చెప్పవచ్చు. తెలుగుదేశం పార్టీకి చెందిన అధిక భాగం కార్యకర్తలు, నాయకులలో బిజెపితో పొత్తు పెట్టుకోవడంపై అసంతృప్తిగా ఉన్నారు. అధినేత నారా చంద్రబాబు నాయుడు స్వయంగా చొరవతీసుకుని వెంటపడి బిజెపితో పొత్తుపెట్టుకోవడంతో ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు తమ అసంతృప్తిని మనసులోనే పెట్టుకుని కుమిలిపోతున్నారు. బిజెపికి ఆరు పార్లమెంటు స్థానాలు కేటాయించడాన్ని కూడా టిడిపి శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నారు. రాజధాని లేకుండా కట్టుబట్టలతో నడిరోడ్డుపై నిలబడ్డ రాష్ట్రానికి సంజీవని లాంటి ప్రత్యేకహోదా, రైల్వే జోన్ లాంటి అనేక ముఖ్యమైన విభజన హామీలు పది సంవత్సరాలు కేంద్రంలో అధికారంలో ఉండి కూడాఅమలు చేయకపోవడం, 32 మంది ప్రాణాలు కోల్పోవడంతో వచ్చిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్‌పరం చేయడంలాంటి విషయాల వలన రాష్ట్ర ప్రజలలో బిజెపిపట్ల ఏర్పడిన వ్యతిరేకతే దానికి ప్రధాన కారణం. అదే సమయంలో ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ముస్లింలవిషయంలో బిజెపి అనుసరిస్తున్న వైఖరి తెలుగుదేశం పార్టీకి కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. అదేవిధంగా తెలుగుదేశం పార్టీకి ప్రధాన రాజకీయ ప్రత్యర్థి పార్టీ అయిన వై.సి.పికి ఈ పరిణామం కలిసివచ్చే అంశంగా మారింది. రాష్ట్రంలో ముస్లింలు పది శాతంపైగా ఉన్నారు. వారిలో అధికభాగం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీవైపుఉన్నారు. ముస్లింలను రాష్ట్రంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఓటు బ్యాంకుగా చెప్పవచ్చు. తెలుగుదేశం, జనసేన పార్టీలలో ముస్లింలు కొద్దిశాతం మాత్రమే ఉన్నారు. బిజెపి తాము అధికారంలోకివస్తే ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని చెపుతుండడంతో టిడిపి, జనసేన పార్టీలలో ప్రస్తుతం ఉన్నముస్లింలు కూడా కూటమికి ఓట్లు వేసే పరిస్థితి కనిపించడం లేదు. అదేవిధంగా వైసిపిలోఉండి ఆ పార్టీపై అసంతృప్తితో ఉన్న ముస్లింలు కూడా ప్రస్తుత పరిస్థితులలో ఆపార్టీ వదలి టిడిపికి వచ్చే అవకాశం లేదు. ప్రధాని నరేంద్రమోడీ మే 3,4 తేదీలలో రెండు రోజుల పాటు రాష్ట్రంలో పర్యటించి పలు ఎన్నికల బహిరంగ సభలలో ప్రసంగించనున్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఆంధ్రప్రదేశ్‌లో ముస్లిం రిజర్వేషన్ల విషయం ప్రస్తావించినా, ప్రస్తావించకపోయినా కూటమికి ప్రత్యేకంగా ఒరిగేదేమీ లేదు. ఇప్పటికే కూటమికి ముస్లింల విషయంలో జరగాల్సిననష్టం జరిగిపోయింది. యస్.డి.ఏ కూటమి రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బిజెపికి దశ, దిశ నిర్దేశించే ప్రధాని నరేంద్రమోడీ, అమిత్ షాల వ్యాఖ్యల ప్రకారం ముస్లింలకు రిజర్వేషన్లు తొలగిస్తారని ముస్లిం ప్రజలలోకి బలంగా వెళ్లింది. ఈ సమస్యను తెలుగుదేశం, జనసేన పార్టీల అధినేతలు ఎలా అధిగమిస్తారో అంతుచిక్కని అంశం. ●

## కంచికచర్ల గ్రంథాలయంలో ఘనంగా శ్రీశ్రీ జయంతి

కంచికచర్ల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: శ్రీ శ్రీ 114వ జయంతి సందర్భంగా కంచికచర్ల శాఖా గ్రంథాలయం నందు సమ్మర్ క్యాంప్ విద్యార్థులకు తెలుగు మాస్టర్ యెస్.కె ఇస్మాయిల్ సాహిత్య రంగంలో శ్రీ శ్రీ గారు చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. తెలుగు సాహిత్యం మరియు చలనచిత్రాలలో తన రచనలకు ప్రసిద్ధి చెందిన భారతీయ కవి మరియు గేయ రచయిత. మహా



ప్రస్థానం అనే సంకలనానికి ప్రసిద్ధి చెందిన శ్రీ శ్రీ జాతీయ చలనచిత్ర పురస్కారం, నంది అవార్డు మరియు సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయాధికారి అల్లూరు రామచంద్రుడు, డ్రాయింగ్ మాస్టర్ సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమికి పట్టం కట్టండి..బిజెపి నాయకుల పిలుపు

నందిగామ ఏప్రిల్ 30 ప్రభాతవార్త: ఎన్డీఏ కూటమి తంగిరాల సౌమ్య గెలుపుని కాంక్షిస్తూ నందిగామె నెహ్రూ నగర్ 14వ వార్డులో బిజెపి జనసేన తెలుగుదేశం నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి ఎన్టీఆర్ జిల్లా స్పోక్స్ పర్సన్ శ్రీ కేదార్నాథ్ మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల కాలంలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలయిందని సంక్షేమ ముసుగేసి ప్రజాధనంతో ప్రజల ఓట్లను డైరెక్ట్‌గా కొనుక్కున్నారని తద్వారా రాష్ట్రంలో జరగాల్సిన అభివృద్ధి



కుంటూబడి రోడ్లు ఉపాధి వ్యాపారాలు దెబ్బతిని ప్రజల యొక్క స్థితిగతులు భవిష్యత్ తరాలకి అర్థం కాకుండా అయిపోయిందని తెలిపారు. ప్రజలను ఉపాధి మార్గాలు చూపించి వారి కాళ్ళ మీద వారు నిలబడేటట్లుగా చేయాలని లేకపోతే భవిష్యత్ తరాల్లో ఆర్థిక వనరుల సౌకర్యాలు మృగ్యం అవుతాయని జీవన పరిస్థితులు ఇబ్బందికర పరిణామలకు దారి తీస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి 14వ వార్డ్ నెంబర్ సీనియర్ టిడిపి నాయకకులు కొండూరి వెంకటరావు అమ్మినేని జ్వాలా ప్రసాద్ లేళ్ళ లక్ష్మీనారాయణ జనసేన నాయకులు కలకట్ల సారథి నాగబాబు రాజేష్ పవన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ: మున్సిపల్ కమిషనర్ హేమామాలిని



నందిగామ ఏప్రిల్ 30 ప్రభాతవార్త: నందిగామ పురపాలక సంఘ పరిధిలో ఉన్నటువంటి అన్ని వార్డు సచివాలయంల సిబ్బంది ఇంటి వద్దన సామాజిక పించన్లను ఇవ్వడం జరుగుతుందని మునిసిపల్ కమిషనర్ కె. హేమామాలిని మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వయో భారం వలన మంచానికి పరిమితమైన దివ్యాంగులు, వికలాంగులకు, డయాలసిస్ పెన్షన్ దారులు మొత్తము 950 మంది పెన్షణ్ దారులకు సచివాలయ సిబ్బంది ద్వారా 1వ తేది బుధవారం ఇంటి వద్దకే పింఛన్లు అందజేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు. మిగిలిన 3324 పెన్షన్ దారులకు డి.బి.టి. పద్ధతిన నేరుగా వారి బ్యాంక్ ఖాతాలకు జమ చేయబడును. పించన్లుదారులు సచివాలయం వద్దకు వెళ్ళవద్దని కమిషనర్ సూచించారు. ఒక వేళ పెన్షన్ అనివార్య కారణాల వలన బ్యాంకు ఖాతా నందె పెన్షన్ డబ్బులు జయ కాబడని యెడల సంబంధిత సచివాలయ సిబ్బంది 2,3 తేదీలలో ఇంటి వద్దకే వచ్చి ఫించన్లు ఇచ్చేందుకు సిద్ధం చేసినట్లు ఎవరు అధైర్య పడవద్దని ఆమె పేర్కొన్నారు.

## 'యువతరం ఓటు ప్రగతికి మెట్లు'

నందిగామ ఏప్రిల్ 30 ప్రభాతవార్త: యువతరం ఓట్లు ప్రకృతతికి మెట్లు ఎన్నికల అబ్జర్వర్ బల్విందర్ సింగ్ తెలిపారు. నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి ఏ రవీంద్ర రావు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం స్వీప్ కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందిగామ జగ్గయ్యపేట మరియు మైలవరం నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్ నరిందర్ సింగ్ బాలి ఐఏఎస్ అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్జర్వర్ మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గంలో గతంలో 89.9% ఒటింగ్ శాతం జరిగినా రానున్న ఎన్నికల్లో 100% ఒటింగ్ జరగాలని పిలుపు ఇవ్వడం



జరిగింది. డెమోక్రటిక్ భారతలో యువత ముఖ్యమైన పాత్ర కలిగి ఉన్నారని యువత ద్వారా మాత్రమే దేశ అభివృద్ధి పదంలో ముందుకు పోతుందని విద్యావంతులను యువత రానున్న ఎన్నికల్లో తమతో పాటు తమ పక్కన ఉన్న వారిని కూడా చైతన్య పరచడం ద్వారా 100% ఓటింగ్ జరిగేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమాన్ని రిటర్నింగ్ అధికారి 83-ఆర్వో మరియే ఆర్డీవో ప్రారంభించి కొత్తగా నమోదైన ఓటర్లు వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకునే విధముగా సందేశాన్ని ఇచ్చి ఉన్నారు. జిజ్ఞాస టీం ద్వారా ఓటుహక్కు వినియోగించుకున్న కార్యక్రమాని డాన్స్ పెర్ఫార్మెన్స్ ద్వారా తెలియపరిచారు. తదుపరి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథైన జనరల్ అబ్జర్వర్ నరేందర్ సింగ్ బాలి ఐఏఎస్ కొత్తగా నమోదైన ఓటర్లు వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని మరియు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నిర్భయంగా వినియోగించుకోవాలని, అందరూ ఓటు వేసి ఓటింగ్ శాతాన్ని పెంచాలని తెలిపియున్నారు. కొత్తగా నమోదైన ఓటర్లకు వారి యొక్క ఓటు గుర్తింపు కార్డును అందజేసే ఉన్నారు. ఈ కార్యక్రమానికి నందిగామ ఏసిపి స్రవంతి రాయ్ నందిగామ హేమామాలిని, మరియే కాలేజీ విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

## నందిగామ టిడిపికి షాక్

చందర్లపాడు ఏప్రిల్ 30 ప్రభాతవార్త: చందర్లపాడు మండల పరిధిలోని గుడిమెట్ల గ్రామం నందు ముదిరాజ్ మైనార్టీ చెందిన పలు కుటుంబాల వారు టిడిపి పార్టీ వీడి వైఎస్ఆర్ పార్టీలోకి ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ సమక్షంలో మంగళవారం చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వారికి పార్టీ కండువ కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ చందర్లపాడు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుల పెత్తందారీ విధానం నిరంకుశ వైఖరి తట్టుకోలేక పార్టీ మారుతున్నట్లు వారు ఎమ్మెల్సీ తెలియజేశారు. బీసీలకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెద్దపేట ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు జగనన్న ప్రభుత్వంతోనే ఆత్మగౌరవం రాజ్యాధికారంరానున్న ఎన్నికల్లో విజయం జగనన్నదేనని ప్రజలు డిసైడ్ అయ్యారన్నారు. ప్రతి ఇంటికి మేలు చేసిన జగనన్నకే ఓటు వేయడానికి మహిళలంతా సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్సీ డాక్టర్ మొడితోక అరుణ్‌కుమార్ తెలియజేశారు. అనంతరం నందిగామ పట్టణం చెందిన కీలక టిడిపి నేతలు అయిన వింజమూరు ఇమ్మానుయేల్ కేశవ మస్తాన్ ఆరిఫ్ మధుబాబులు కూడా టిడిపి పార్టీ వైఎస్ఆర్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పరిటాల రాము కన్నెకంటి జీవరత్నం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

మైలవరం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల కమీషన్ జారీ చేసిన మార్గదర్శకాలు, నియమనిబంధనలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి వుండాలని జాయింట్‌కలెక్టర్ ఆర్ఓ డా పి సంపత్ కుమార్ వెల్లడించారు. స్థానిక మైలవరం తహసీల్దార్ రిటర్నింగ్ కార్యాలయంలో మంగళవారం మైలవరం నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థులతో ఎన్నికల కమీషన్ నియమ నిబందనలను వివరించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అబ్యర్థులు ఎన్నికలు సజావుగా జరిగేలా బాధ్యతగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నియమనిబంధనలను పాటించి జిల్లా యంత్రాంగానికి పూర్తిగా సహకరించాలన్నారు. అభ్యర్థులు తమ ప్రచార కార్యక్రమాలకు సంబంధించిన ర్యాలీలు, బహిరంగ సభలు, వాహనాల ద్వారా ఎల్ఇడి స్క్రీన్‌ల ద్వారా ప్రచారం, తదితర ప్రతి అంశంలోనూ అనుమతులు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు ఎన్కిల ప్రచారానికి సంబందించి వాహనాల వినియోగం, సభల నిర్వహణ, ర్యాలీలు, ప్రకటనలు, తదితరాల అన్ని ఈవెంట్లకు సువిధ యాప్ ద్వారా అనుమతులు పొందాలన్నారు. అనుమతులకు 48 గంటల ముందుగా సమర్పిస్తే దరఖాస్తు చేసిన 24 నుండి 48 గంటల్లోగా అనుమతి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అనుమతి కోసం దరఖాస్తు చేసిన వివరాలను, క్షేత్రస్థాయిలో వీడియో సర్వైలెన్స్ బృందాలు పరిశీలిస్తాయని, వారి పరిశీలనలో దరఖాస్తు చేసిన దానికి విరుద్దంగా వుంటే ఆ విషయాలపై అభ్యర్ది వద్ద వివరణ తీసుకుంటామన్నారు.

### 'అలోవేరా నూతన శ్రేణి'

విజయవాడ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : శిరోజాల రక్షణకు కలబందతో కూడిన కొబ్బరి నూనెల మిశ్రమం ఎంతో ఉపయుక్తంగా వుంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. అలోవేరా శిరోజ వృద్ధిని పెంచటం, జుట్టు పలచన కాకుండా నిరోధిస్తుందన్నారు. వేసవిలో శిరోజ రక్షణకు అలోవేరా ఒక ఉత్తమ పరిష్కారమందిస్తుందన్నారు.




## విజయవాడ నగరపాలక సంస్థ మినిస్టీరియల్ అండ్ ఆల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సత్కారం



విజయవాడ,ఏప్రిల్ 30, ప్రభాతవార్త: విజయవాడ నగరపాలక సంస్థలో వివిధ హోదాల్లో ఉత్తమ సేవలు అందించి మంగళవారం పదవీవిరమణ చేసిన కెవి రత్నం,రికార్డు అసిస్టెంట్, , బి.రాధా టైమ్ స్కేల్ ఎస్ఎంఆర్‌లను విజయవాడ నగరపాలక సంస్థ మినిస్టీరియల్ అండ్ ఆల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించి పదవీ విరమణ వీడ్కోలు తెలిపారు. అసోసియేషన్ హాలులో జరిగిన కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ చక్రవర్తి, అకౌంట్స్ ఆఫీసర్ నరసింహామూర్తి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ దారా రాంబాబు, జనరల్ సెక్రటరీ ఎస్‌వివిఎస్ చలం, వైస్ ప్రెసిడెంట్ మురళీ, జాయింట్ సెక్రటరీ ప్రతాప్‌కుమార్, కోశాధికారి సిహెచ్ నాగరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గుర్రం వెంకటేశ్వరరావు, బి.రాజేంద్రచేతన్, కొమర కిశోర్, ఆర్‌జి అశోక్, వి.గోపాలకృష్ణ, చీఫ్ అడ్వైజర్ రమణరెడ్డి, బివిఎస్ బృంద, సుబ్బారావు, రఘు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి అభివృద్ధితోనే తెనాలి అభివృద్ధి

**-చంద్రబాబు నాయుడు**



తెనాలి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :విభజన తరువాత అమరావతిని రాజధానిగా ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపుకు నడిపించే ప్రయత్నంలో అమరావతి చుటూ ట ఉన్న ప్రాంతాలను కూడా అభివృద్ధి చేసే లక్ష్యంతో ఒక విజన్ ద్వారా పని చేశామని, అయితే ప్రజలు సైకో మాటలు నమ్మి ఒక్క అవకాశం కల్పించడం ద్వారా గడచిన ఐదేళ్ళలో అన్ని సామాజిక వర్గాలు నష్టపోవడమే కాక అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ముఖ్యంగా అమరావతి అభివృద్ధితోనే ఆంధ్రాప్యారీస్ తెనాలి అభివృద్ధి ముడిపడి ఉందని మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రజల నుద్దేశించి అన్నారు. ప్రజాగళం, ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సాయంత్రం చంద్రబాబునాయుడు సుల్తానాబాద్ వద్ద ఏర్పాటు చేసిన హెలిఫ్యాడ్‌కు చేరుకోవడంతో, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు చంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు. గుంటూరు ఎంపి అభ్యర్ధి



పెమ్మసాని చంద్రశేఖర్, కూటమి తెనాలి ఎమ్మెల్యే అభ్యర్ధి నాదెండ్ల మనోహర్, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌లతో కలసి ర్యాలీగా పురపాలక సంఘం సమీపంలో గల మార్కెట్ సెంటర్‌కు చేరుకున్నారు. దారి పొడవునా తెలుగుదేశం, జనసేన శ్రేణులు బారీ సంఖ్యలో పాల్గొని చంద్రబాబుకు స్వాగతం పలికారు. పట్టణంలోని అన్ని ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తెలుగు మహిళలు, యువత, మార్కెట్ సెంటర్‌కు చేరుకుని బహిరంగ సభలో పాల్గొన్నారు. సభనుద్దేశించి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ గడచిన ఐదేళ్ళ కాలంలో ఏ సామాజిక వర్గం కూడా బాగుపడిన దాఖలాలు లేవన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టో అంశాన్ని ప్రస్తావిస్తూ కూటమి మ్యానిఫెస్టోకు సైకో మ్యానిఫెస్టోకు గల వత్యాసం చూడాలన్నారు. గడచిన రాజకీయాలకు ప్రస్తుతం ఉన్న రాజకీయాలకు ఉన్న వత్యాసాన్ని వివరించారు. విలువలకు తిలోదకాలు ఇచ్చే ఒక అహంకారి తనకు లభించిన అధికారంతో సైకోలో వ్యవహరిస్తూ



ప్రతిపక్షాలను ఇబ్బందులకు గురి చేయడం లక్ష్యంగా పెట్టుకుని పని చేశారని ఆరోపించారు. ప్రజలు నమ్మి అవకాశం ఇస్తే ఎన్నికల ముందు జోలపాడి ఎన్నికలు అయ్యాక బాదుడే బాదుడే, గుద్దుడే గుద్దుడు అనే విధానాన్ని అందరిపైన ప్రయోగించారని, విధ్వంసకాండ, సైకో లక్షణం కలిగిన జగన్మోహనరెడ్డి రాజకీయాలకు అనర్హుడన్నారు. ప్రజలు గెలవాలి, రా ష్ట్రానికి బంగారు భవిషత్తు రావాలనే లక్ష్యంతో తెలుగుదేశం, జనసేన పార్టీలు, బిజెపిని కలుపుకుని ఎన్డీయే కూటమిగా ఎన్నికల బరిలో నిలిచాయని ప్రజలు వాస్తవాలు గమనించి గుంటూరు పార్లమెంట్ నుండి చంద్రశేఖర్‌ను, తెనాలి అసెంబ్లీ నాదెండ్ల మనోహర్‌ను బారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కూటమి నేపథ్యంలో తెనాలి సీటును రాజకీయంగా త్యాగం చేసిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ విలువల గల నాయకుడని అభివర్ణిస్తూ అటువంటి నాయకుడ్ని పార్టీ ఎప్పుడూ వదలుకోదని సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. నాయకుడంటే ఆలపాటి రాజేంద్రప్రసాద్ అని కొనియాడారు. ఓటు చీలకుండా పరస్పర అవగాహనతో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్ళి కూటమి అభ్యర్థు విజయానికి తోడ్పడాలని కోరారు. చంద్రబాబు తమ సుదీర్ఘ ఉపన్యాసంలో అనేక అంశాలను ప్రస్తావిస్తూ రాష్ట్ర భవిష్యత్‌కు కూటమి నాయకత్వ అవసరాన్ని విశ్లేషించారు.

## రాష్ట్ర అభివృద్ధి ప్రధాన ఏజెండా ఈ మేనిఫెస్టో...

నందిగామ ఏప్రిల్ 30 ప్రభాతవార్త: నేటి అవసరాలు తీరుస్తాం రేపటి ఆకాంక్షలు సాకారం చేస్తాం అన్న నినాదంతో మేనిఫెస్టో ఉందని ఎన్డీఏ కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య తెలిపారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మేనిఫెస్టో గురించి మీడియాతో మాట్లాడుతూ మూడు పార్టీలకు ప్రజలు, వివిధ వర్గాల నుంచి వచ్చిన వినతులు, అగ్ర నేతల ఆలోచనలు, వివిధ సందర్భాల్లో ఇచ్చిన హామీల కలబోతగా మేనిఫెస్టో ఉంటుందని ఎన్డీఏ కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య స్పష్టం చేసారు. మంగళవారం నాడు నందిగామ పట్టణం 4,5,6 వార్డుల్లో ఇంటింటికీ విస్తృత పర్యటన చేపట్టారు. సూపర్ సిక్స్ పథకాల అమలు గురించి వివరించి ఓట్లను అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ నేటి అవసరాలు తీరుస్తాం, రేపటి ఆకాంక్షలు సాకారం చేస్తాం అన్న నినాదంతో మేనిఫెస్టో ఉందన్నారు. అప్పులు,న పన్నుల బాదుడుతో కాకుండా ఆలోచన లని సౌమ్య వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు పాల్గొన్నారు. 'రాష్ట్ర సమగ్ర అభివృద్ధితో పాటు ప్రజల వ్యక్తిగత జీవితాల్లో మార్పు తెచ్చేలా ఒకో పథకం, కార్యక్రమం ఉంటాయన్నారు. లబ్ధిదారుల, రాష్ట్ర రాబడులు, నిధుల లభ్యత తదితర అంశాలపై లోతైన కసరత్తు తర్వాతే పథకాల డిజైన్ జరిగిందన్నారు. రాష్ట్రం మీద, ప్రజల మీద మమకారం ఉండాలి. ఇవి చంద్రబాబుకు ఉన్నాయి. కాబట్టి సంపదను పెంచి చూపించారని, జగన్‌కు ఇందులో ఒక్కటి కూడా లేవు అని ఎద్దేవా చేసారు. అందుకే ఉన్న వృద్ధి కూడా దిగజారిందని విమర్శించారు.

## బలహీనవర్గాలకు జగన్ తీవ్ర అన్యాయం

విజయవాడ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త' :రాష్ట్రంలో బడుగు, బలహీనవర్గాలపై దాడులకు పాల్పడ్డ దాడిశెట్టి రాజా, తోట త్రిమూర్తులు, కిర్లం జగ్గిరెడ్డి, బొత్స సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వంటి వారికి ఉన్నత పదవులు కట్టబెట్టి ప్రోత్సాహమందించిన సిఎం జగన్ మోహన్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాలకు తీవ్రమైన అన్యాయం చేశారంటూ సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర




ప్రధాన కార్యదరి ్శ పిల్లి సురేంద్ర బాబు ఆరోపించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పైకి సామాజిక సాధికారిత చేశానని డాంబికాలు చెపుతూ తనను తాను బడుగు, బలహీనవర్గాల బిడ్డనని చెప్పుకుంటూనే, నిధులు లేని పనికిమాలిన పదవులను దళితులకు ఇచ్చి అత్యంత ముఖ్యమైన 750 నామినేటెడ్ పదవులు మాత్రం తన సామాజికవర్గానికి కట్టబెట్టిన కుల ఉన్మాది జగన్ అని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు శ్రీకాంత్, కనిగంటి విజయ్, తులిమెల్లి శ్రీను, సిద్దం అశోక్, జమ్మిసాగర్, మైలవరం నియోజకవర్గ అధ్యక్షుడు పిట్టల అనిల్‌కుమార్, సమతా సైనికులు పాల్గొన్నారు.

## పలు సంప్రదాయాల్లో ఐపిఎల్ క్రీడా వేడుకలు

విజయవాడ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) దేశం యొక్క బావోద్వేగాలను ఆకర్షించే ఒక సాంస్కృతిక వేడుకగా పలువురు ప్రముఖులు పేర్కొంటున్నారు. దాని విజయోత్సవాల పండుగ ఉత్సాహానికి పరిమ్యాచ్ తోడ్పడుతుందన్నారు. భారతదేశమంతటా క్రికెట్ సందడి చేస్తున్నందున వివిధ సంప్రదాయాలు ఉద్భవించాయన్నారు. అభిమానులు ఈ క్రీడా వేడుకలను జరుపుకోడానికి విభిన్న మార్గాలనుసరిస్తారని, ఐదవ పరిమ్యాచ్ యొక్క ఫెస్టివల్ ఆఫ్ విన్నింగ్‌పై దృష్టిసారిస్తూ దేశమంతటా ఎక్కువగా కనిపించే టాప్ ఐదు ఐపిఎల్ వేడుక సంప్రదాయాలు ఇక్కడ వున్నాయన్నారు. కమ్యూనిటీ స్క్రీనింగ్‌లు, గృహసమావేశాలు, స్ట్రీట్ క్రికెట్ ప్రత్యర్థులు, సోషల్ మీడియా బజ్‌లతో పాటు పరిమ్యాచ్ యొక్క ఫెస్టివల్ ఆఫ్ విన్నింగ్స్ సంప్రదాయాలతో ఐపిఎల్ వేడుకగా జరుగుతందన్నారు.

## నందిగామలో వలంటీర్ల రాజీనామాల పర్వం...

నందిగామ ఏప్రిల్ 30 ప్రభాతవార్త: నందిగామ ఆరో వార్డుకు చెందిన వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలు మంగళవారం చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని అధికారులకు తమ రాజీనామా పత్రాలను అందజేసినట్లు వారు తెలియజేశారు.

## '20వ శతాబ్దపు మహాకవి శ్రీశ్రీ'

గుంటూరు కల చ్చరల్,ఏప్రిల్ 30,ప్రభాతవార్త : సామ్యవాదమే నాగమ్యం అది నాకవిత్వంలోను ,జీవితంలోను అని ప్రకటించిన స్వాప్నికుడు,ఇరవయ్యో శతాబ్ధపు మహాకవి శ్రీశ్రీ అని మంచి పుస్తకం,బుక్ లవర్స్ రీడర్స్ క్లబ్‌లు నిర్వహించిన శ్రీశ్రీ 114వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న సాహితీవేత్తలు,కవులు నివాళులర్పించారు.

## అక్షయ తృతీయ సందడి

విజయవాడ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : అక్షయ తృతీయ పర్వదినాన్ని మరింత వేడుకగా జరుపుకోడానికి బీమా జ్యువెల్స్ ఉత్తమ ఆఫర్లను వెల్లడించింది. మే 8 వరకు ఆభరణాల ప్రేమికులు 10శాతం అడ్వాన్స్ బుకింగ్ ద్వారా గ్రాముకు రు.100 తక్కువలో ఆభరణాలు స్వంతం చేసుకోవచ్చని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.


భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్

**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్**

రికవరీ ఆఫీసర్-I కార్యాలయం: 31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro1.drt_vskp@outlook.com. ఫోన్: 0891-2957044

**ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు**

(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)

**R.P. No. 45 of 2018 in OA No. 188 of 2016**

(1) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (e-ఆంధ్రాబ్యాంక్), ఎస్ఎమ్ఇ బ్రాంచ్, గుంటూరు, గుంటూరు జిల్లా వర్సెస్ M/s. కళ్యాణ లక్ష్మి నరసింహా ట్రేడర్స్ మరియు ఇతరులు మధ్యనున్న ఒ.ఎ.నెం.188/2016నకు సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు ఋణబకాయిల వసూలు చట్టం 1993, సెక్షన్ 19, సబ్-సెక్షన్(22) పరిధిలోని ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం, ఎ.పి. వారిచే రికవరీ సర్టిఫికెట్ 21.03.2018 తేదిన జారీచేయబడినది & దానిని అమలు పరచు నిమిత్తం క్రింద సంతకందారునికి పంపబడినది.

(2) రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన రూ.2,43,32,901.10 (రెండు కోట్ల నలభై మూడు లక్షల ముప్పై రెండు వేల తొమ్మిది వందల ఒక రూపాయలు మరియు పది పైసలు) – రూ. 95,73,000 తీసివేయగా (realized by Bank stated Supra) తో పాటు ఖర్చులు వగైరా ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ నుండి వసూలు చేయుటకు ఆర్.పి.నెం.45/2018 నందలి తీర్మానములు అమలుపరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.

(CD-1) M/s కళ్యాణ లక్ష్మి నరసింహా ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్నరు శ్రీమతి చదలవాడ సంపతి కుమారి, భర్త: శ్రీ శంకర్ రావు, డి.నెం. 3-1-94/6, 6వ లైన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు జిల్లా.

(CD-2) శ్రీమతి చదలవాడ సంపతి కుమారి, భర్త: శ్రీ శంకర్ రావు, డి.నెం. 3-1-93/6, 9వ లైన్, కృష్ణానగర్, గుంటూరు జిల్లా.

(CD-3) శ్రీ పాలేటి కృష్ణ, తండ్రి: శ్రీ నాగేశ్వరరావు, డి.నెం. 5-85, రామ్ మందిర్ దగ్గర, మెయిన్ రోడ్డు, దక్షిణంవీధి, కొర్నిపాడు గ్రామం, గుంటూరు జిల్లా.

(CD-4) శ్రీ గుంటుపల్లి పూర్ణచంద్రరావు, తండ్రి: లేటు సత్యనారాయణ, డి.నెం. 3-28-48, 6వ లైన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు జిల్లా.

(CD-5) శ్రీ నిడుముక్కల వేణు గోపాలరావు, తండ్రి: శ్రీ రంగనాయకులు, డి.నెం 2-3-703/2/B/8/1, లాల్ భాగ్, తిరుమల నగర్, అంబర్‌పేట, హైదరాబాద్.

(CD-6) శ్రీమతి దుద్దినేని రజని, భర్త: రాంబాబు, విజయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, సక్కుల రోడ్డు, విజయవాడ, కృష్ణా జిల్లా

(3) తేది 31.03.2024 నాటికి చెల్లించవలసిన మొత్తం బకాయి రూ.3,33,78,566.97/- (తేది 31.03.2024 వరకు వడ్డీ లెక్కించబడినది) + భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు వగైరాలు పొందుటకు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించడమైనది.

(4) సర్టిఫికెట్ డెటార్స్‌కి చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరచిన వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు దిగువ సంతకందారు నిర్ణయించడమైనది. వేలం తేది, సమయం, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరి తేది, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం మొ॥నవి ప్రతి ఐటమ్ / షెడ్యూలు దిగువ సూచించడమైనది.

బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 01.06.2024, సా॥ 4 గం.ల వరకు | వేలం తేది: 03.06.2024

| షెడ్యూలు/ఐటమ్ నెం. | ఆస్తి విస్తీర్ణం | రిజర్వు ధర | ధరావత్తు సొమ్ము | బిడ్ పెంపుదల | వేలం సమయం* |
|---|---|---|---|---|---|
| షెడ్యూలు-ఎ ఆస్తులు యొక్క ఐటమ్ నెం.3 | 266.66 చ॥గ॥ విస్తీర్ణంతో ఖాళీ ప్లాట్, ప్లాట్‌నెం.91, ఎస్.నెం. 12, 98/12,13, డాక్యుమెంట్ నెం. 3663/07 | రూ. 16,00,000/- | రూ. 1,60,000/- | రూ. 10,000/- | ఉ॥11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.లవరకు |

* ఇ-వేలం సమయం - ఆటో ఎక్స్‌టెన్షన్ పద్ధతిలో ప్రతి సారి 5 నిమిషములు పొడిగించబడుతుంది అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినచో వేలం 5 నిమిషములు పొడిగించబడుతుంది.

(5) సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది.వేలంకు సంబంధించి ఒకవేళ ఏమైనా అభ్యంతరములు ఉన్నచో దిగువ సంతకందారునికి ఈ నోటీసు తేది నుండి 30 దినములలోగా తెలుపవలెను. సర్వీస్ ప్రొవైడర్ వివరములు: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వ్యక్తి పేరు: శ్రీ ధరణి కృష్ణ, ఫోన్: 9948182222, ఇ-మెయిల్: andhra@c1india.com

(6) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొన్నవారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌ఫారమ్‌లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించడమైనది.

(7) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొనువారు ఇ.ఎమ్.డి. సొమ్ము ఆర్.టి.జి.ఎస్. / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ఇ-ఆక్షన్ కలెక్షన్ అకౌంట్ నెం.172911980050000, IFSC Code:UBIN0817295, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్, విశాఖపట్నం వారికి క్రెడిట్ చేయవలెను మరియు బిడ్ ఫారమ్‌లు పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరితేదీలోగా సమర్పించవలెను మరియు పూర్తిచేసిన బిడ్ ఫారమ్స్‌ను, ఆధార్ కార్డు, పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్, ప్లాట్ నెంబరు, అడ్రస్ ప్రూఫ్ మరియు ఇఎమ్‌డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకందారునికి రిజిష్టర్డు పోస్టు / స్పీడ్ పోస్టు / కొరియర్ ద్వారా 01.06.2024 సాయంత్రం 4 గంటల లోపు అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు బాధ్యత వహించబడదు.

(8) వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు వేలం నియమ నిబంధనలు, విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, షెడ్యూలు ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు చీఫ్ మేనేజర్ శ్రీ అమర్‌దీప్ కుమార్ పండా (మొబైల్ నెం.9324517291), ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు బిడ్ సమర్పించేముందు స్వయంగా ఆస్తి ఎన్‌కంబరెన్సు సర్టిఫికెట్‌లు మరియు ఆస్తి టైటిల్ గురించి పరీక్షించుకొని తృప్తి చెంది వేలంలో పాల్గొనవలెను.దిగువ సంతకందారు ధృవీకరించిన విజయవంతమైన బిడ్డర్‌కు ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ డాక్యుమెంట్లను సిహెచ్ బ్యాంక్ యొక్క బ్రాంచ్ హెడ్ గారు అందచేస్తారు.

**షెడ్యూలు ఆస్తి వివరములు**

షెడ్యూలు-ఎ: ఐటమ్ నెం.3 (సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 3663/07 తేది 28.05.2007 శ్రీ ఎన్. వేణుగోపాలరావు పేరునగల ఆస్తి). కృష్ణా జిల్లా, గన్నవరం ఎస్ఆర్ఓ, చిన అవుటపల్లి గ్రామం, ఆర్.ఎస్.నెం. 12, 98/12,13, ప్లాట్ నెం. 91 మొత్తం 266.66 చ॥గ॥ విస్తీర్ణం కలిగిన ఖాళీ ప్లాట్. హద్దులు: తూర్పు: 40 అ॥ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 92, పడమర: ప్లాట్ నెం. 62, ఉత్తరం: ప్లాట్ నెం. 90.

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.22-04-2024 న జారీచేయడమైనది)

సం/- (అవసరాల అనిల్), రికవరీ ఆఫీసర్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

## ‘కూటమి మేనిఫెస్టోతో వైకాపాలో ఎవరూ మిగిలే పరిస్థితి లేదు’

చిలకలూరిపేట,ఏప్రిల్30,ప్రభాతవార్త: చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ప్రకటించిన కూటమి మేనిఫెస్టో తరువాత అధికార వైకాపాలో ఎవరూ మిగిలే పరిస్థితి లేదని, మాజీమంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చంద్రబాబు, మోడీ, పవన్ దార్శనీకతకు నిదర్శనంగా వచ్చిన కూటమి హామీలు, రాష్ట్రంలోని అన్నివర్గాల సంక్షేమం, అభివృద్ధి ఆలంబనగా నిలవబోతున్నాయని ప్రత్తిపాటి తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ప్రకటించన వైకాపా మేనిఫెస్టోతో పోల్చితే కూటమి



వాగ్దాన పత్రం ఎన్నోరెట్లు మెరుగ్గా ఉందని, అదే తమను గెలుపుతీరాలకు చేర్చబోతుందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం మండలంలోని ఈవూరివారిపాలెం గ్రామంలోని ఎస్‌సి, ఎస్‌టి కాలనీకి చెందిన 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. గ్రామ నాయకులు ఆధ్వర్యంలో వారంతా తెలుగుదేశం తీర్ధం పుచ్చుకున్నారు. ప్రత్తిపాటి సమక్షంలో వారంతా టిడిపిలో చేరగా వారికి ప్రత్తిపాటి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాది, అభివృద్ధి అవకాశాలు ఊసులేని వైకాపా మేనిఫెస్టో కంటే మెరుగైన సంక్షేమం, మరింత అభివృద్ధితో పాటు మహిళలు, యువతకు బాసటగా ఎన్‌డిఏ మేనిఫెస్టో ఉందని ప్రశంసలు కురిపించారు. సంక్షేమఫలాలతో పాటు 20లక్షల మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలంటే ఒక్క అంశమే రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చబోతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం చంద్రబాబు, మోడీ, పవన్‌లాంటి ధృఢ చిత్తం, సమాజంపట్ల భాధ్యత ఆలోచన ఉన్నవారికే సాధ్యమని అన్నారు. ఎన్ని సవాళ్లు ఉన్నా సంపద సృష్టించడం, సంక్షేమానికి పంచడం ఎలానో ప్రజాప్రభుత్వం ద్వారా మరోసారి నిరూపించబోతున్నామని ప్రత్తిపాటి వివరించారు.

## ‘గాజు గ్లాసు గుర్తుపై వైకాపా కుట్రలు మానుకోవాలి’

చిలకలూరిపేట,ఏప్రిల్30,ప్రభాతవార్త: ఓటమి భయంతో రోజురోజుకి దిగజారిపోతున్న అధికార వైసిపి జనసేన పార్టీ గుర్తు గాజుగ్లాసుపై చేస్తున్న కుట్రలు ఇకనైనా మానుకోవాలని మాజీమంత్రి, కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ప్రభంజనంలా వస్తున్న తెలుగుదేశం ఓట్లు చీల్చేందుకే వైకాపా తన అధికార బలాన్ని ఉపయోగించుకొని ఈ కుతంత్రాలు చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. జనసేన పోటీలో లేనిచోట గాజుగ్లాసుకు ఫ్రీ సింబల్‌గా పెట్టి స్వతంత్రులకు కేటాయించాలన్న ఈసి నిర్ణయం తమకు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని ప్రత్తిపాటి అన్నారు. తెలుగుదేశం పార్టీలోకి రోజురోజుకి వైసిపినుంచి వలసలు పెరుగుతున్నాయన్నారు. వందలమంది వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి వీడ్కోలు పలికి తెలుగుదేశం తీర్ధం పుచ్చుకుంటున్నారని తెలిపారు. మంగళవారం పసుమర్రు గ్రామానికి చెందిన 20 వైసిపి కుటుంబాలు, 38వ వార్డుకు చెందిన 10 వైసిపి కుటుంబాలు ప్రత్తిపాటి సమక్షంలో టిడిపిలో చేరాయి. వీరందరికి ప్రత్తిపాటి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పసుమర్రు నుంచి జానీ, 38వ వార్డునుంచి జంగా వినాయకరావు ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఎన్‌డిఏ కూటమి అభ్యర్దులు బలంగా ఉన్నచోట్ల కావాలనే ఓట్లు చీల్చుడానికి వైకాపా కుట్రలు చేసిందన్నారు. పార్లమెంట్ స్థానాలలో చిన్నచిన్న పార్టీలకు గాజుగ్లాస్ గుర్తును కేటాయించడాన్ని ఎన్నికల సంఘం పున:సమీక్షించాలని ప్రత్తిపాటి కోరారు.

## శ్రీకృష్ణదేవరాయలు సమక్షంలో టిడిపిలో చేరిక

చిలకలూరిపేట,ఏప్రిల్30,ప్రభాతవార్త: మండలంలోని కావూరు గ్రామానికి చెందిన నలుగురు వైసిపి ముఖ్యనాయకులు మంగళవారం ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.చేరినవారిలో గ్రామ మాజీ సర్పంచ్ నాయుడు సురేష్‌బాబు, గ్రామ పార్టీ



అధ్యక్షులు మద్దాలి అశోక్‌బాబు, సీనియర్ నాయకులు నాయుడు శ్రీనివాసరావు, ఒజూరి సాంబశివరావు లు నరసరావుపేట పార్లమెంట్ కూటమి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు కార్యాలయంలో టిడిపిలో చేరగా వారికి కృష్ణదేవరాయలు టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మే13వతేదీన జరగనున్న ఎన్నికలలో చిలకలూరిపేట నియోజకవర్గ కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు, యంపి అభ్యర్థి కృష్ణదేవరాయలు విజయానికి తాము కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు కావూరి రమేష్ పాల్గొన్నారు.

## మురికిపూడిలో శరత్ ప్రచారం

చిలకలూరిపేట,ఏప్రిల్30,ప్రభాతవార్త: మండలంలోని మురికిపూడి గ్రామంలో నియోజకవర్గ అసెంబ్లీ కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు తరుపున ఆయన తనయుడు ప్రత్తిపాటి శరత్‌బాబు మంగళవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శరత్‌బాబుకు తొలుత గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చి దీవించారు. అనంతరం మురికిపూడి గ్రామంలో పలు కాలనీలలో శరత్‌బాబు పార్టీ నాయకులతో కలసి ఇంటింటికి వెళ్లి శంఖారావం, సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరించారు. సూపర్‌సిక్స్ పథకాలు ముద్రించిన కరపత్రాలను వారికి అందచేశారు. మే13వతేదిన జరగనున్న ఎన్నికలలో కూటమి అభ్యర్థులైన ప్రత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట పార్లమెంట్ కూటమి అభ్యర్థి అయిన లావు శ్రీకృష్ణదేవరాయలుకు సైకిల్ గుర్తుపై తమ పవిత్రమైన రెండు ఓట్లువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసినదిగా శరత్‌బాబు కోరారు. కూటమి అధికారంలోకి రాగానే సూపర్‌సిక్స్ పథకాలు వెంటనే అమలు చేస్తుందని దాని ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాలతో పాటు రైతులు, మహిళలు, యువతకు ఎంతో లబ్ది చేకూరుతుందని ఆయన వివరించారు. సంవత్సరానికి 4లక్షల ఉద్యోగాలు వంతున 5 సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం యువతకు అందివ్వబోతుందని చంద్రబాబు చెప్పిన సంగతి గుర్తుచేశారు. కావున ప్రజలందరూ జరగనున్న ఎన్నికలలో కూటమి అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసినదిగా కోరారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మండల, గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ఓట్లు చీల్చేందుకే జనసేన సింబల్‌ను ఇతరులకు కేటాయిస్తున్నారు

చిలకలూరిపేట,ఏప్రిల్30,ప్రభాతవార్త: కూటమి ఓట్లు చీల్చాలనే దురుద్దేశంతో జనసేనకు చెందిన గాజుగ్లాసును ఇతర అభ్యర్థులకు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్, ఉంగుటూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు పెంటేల బాలాజీ ఆరోపించారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనసేన పోటీలో లేని పలు శాసనసభ,లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల సంఘం గాజుగ్లాసు గుర్తు కేటాయించిందని తెలిపారు. టిడిపి, బిజెపి పొత్తులో భాగంగా జనసేన 21 శాసనసభ, రెండు లోక్‌సభ స్థానాలలో పోటీ చేస్తున్నట్లు విషయం అందరికి తెలిసిందేనని అన్నారు. జనసేన పార్టీ బరిలో లేని నియోజకవర్గాలలో గాజుగ్లాసు గుర్తును ఎన్నికల సంఘం ఫ్రీ సింబల్స్ జాబితాలో పెట్టి స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించడం దారుణమని ఎన్‌డిఏ కూటమి అభ్యర్థులలో గందరగోళం సృష్టించి ఓట్లు చీల్చేందుకే ఈ కుట్రకు తెరలేపారని ఆరోపించారు. ఈ సారి కూటమిలో భాగస్వామిగా ఉన్న పవన్ గాజుగ్లాసుతో తమ గుర్తుగా బలంగా ప్రచారం చేస్తున్నారు, అలాంటిది జనసేన అభ్యర్థులు లేనిచోట ఇతరులకు ఆ గుర్తు ఎలా కేటాయిస్తారని బాలాజీ ప్రశ్నించారు. జనసేన రెబల్స్ కొందరు ఈ గుర్తును పొందడం గమనార్హమని అన్నారు. స్వతంత్ర అభ్యర్థులకు గాజు గ్లాసు కేటాయిస్తూ ఈసి తీసుకున్న నిర్ణయంను పునరాలోచన చేయాలని, జనసేనకు కేటాయించిన గాజుగ్లాసును ఇతర అభ్యర్థులకు కేటాయించొద్దంటూ ఆయన ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు.

## కనపర్రు గ్రామ ఎస్‌టి కాలనీనుంచి 20 కుటుంబాలు బిజెపిలో చేరిక

నాదెండ్ల,ఏప్రిల్30,ప్రభాతవార్త: మండలంలోని కనపర్రు గ్రామంలో మంగళవారం బిజెపి విస్తృత స్థాయి ఎన్నికల సమావేశం మండల పార్టీ అధ్యక్షులు పిన్నిండి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధులుగా జిల్లా బిజెపి అధ్యక్షులు ఆలోకం సుధాకరబాబు, నియోజకవర్గ బిజెపి కన్వీనర్ తాడివర్తి జయరామిరెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు పోట్రు పూర్ణచంద్రరావు, బిజెపి సీనియర్ నాయకులు కస్తూరి వెంకటేశ్వర్లు



పాల్గొన్నారు. ఈ సమావేశంలో కనపర్రు ఎస్‌టి కాలనికి చెందిన 20 కుటుంబాలు మండల ఎస్‌టి మోర్చా అధ్యక్షులు మొగిలి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బిజెపిలో చేరాయి. వీరందరికి పార్టీ కన్వీనర్ జయరామిరెడ్డి, జిల్లా అధ్యక్షులు సుధాకరబాబులు పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గరికపాటి వెంకట్రావు, టిడిపి నాయకులు వజ్రా సింగయ్య, మల్లవరపు ప్రసాద్, నాతాని రాఘవయ్య, కందిమళ్ల శ్రీనివాసరావు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నూతక్కి బ్రహ్మయ్య, బిజెపి మండల మాజీ అధ్యక్షులు ఆలా శివకోటి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో మహాకవి జయంతి

నరసరావుపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : స్థానిక ప్రకాష్‌నగర్‌లో అంతర్జాతీయ సాహిత్య సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో మహాకవి శ్రీశ్రీ 114వ జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ కార్యదర్శి గుండాల రాకేష్ మాట్లాడుతూ శ్రీశ్రీ అని పిలువబడే శ్రీరంగం శ్రీనివాసరావు విప్లవ కవిగా, సాంప్రదాయ కవిత్వాన్ని ధిక్కరించినవాడిగా ప్రసిద్ధి చెందాడన్నారు. ఆయన రచనా శైలి ఎంతో మందికి ఆదర్శప్రాయమైందన్నారు. యువ కళాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రముఖ రచయిత గుర్రం జాషువా ప్రభుత్వ అవార్డు గ్రహీత డాక్టర్ కె.ప్రతాప్ స్థాపించిన కళావేదిక ఇప్పటివరకు 117 జాతీయ శతధిక కవి సమ్మేళనాలను నిర్వహించిందన్నారు. 40 రంగస్థల కళా ప్రదర్శనలు, మరో 40 సాహిత్య సదస్సులు నిర్వహించిందని గుండాల రాకేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో షేక్.కరిముల్లా, డి.శ్రీనివాసరావు, కరీష్మ, అమర్, సఫ్రిన్నీసా, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

నరసరావుపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : కృష్ణవేణి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ప్రాంగణ ఎంపికలను నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య వివరాలను తెలియజేశారు.



బెంగుళూరుకు చెందిన గ్లోబల్ క్వెస్ట్‌కు నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు వారు తెలియజేశారు. అదే విధంగా కోడానెస్ట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ డాక్టర్ సాధినేని రామారావు తెలిపారు. వారికి వార్షికవేతనం రూ.4 లక్షలు ఉంటుందని కళాశాల ఛైర్మన్ మేదరమెట్ల శేషగిరిరావు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ట్రైనింగ్ అధికారి జె.రవిశంకర్, ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావులు అభినందించారు.

## నరసరావుపేటను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపుతాం : డాక్టర్ అరవింద్‌బాబు



నరసరావుపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : నరసరావుపేటను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపుతామని టిడిపి నియోజవర్గ ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మంగళవారం పట్టణ, పరిసర ప్రాంతాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. పట్టణంలోని 10, 26, 34 వార్డుల నుండి భారీగా టిడిపిలో వివిధ వర్గాల ప్రజలు చేరడం సంతోషంగా ఉందన్నారు. వారందరికీ టిడిపి కండువాలను కప్పి సాదరంగా ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. నరసరావుపేట నియోజకవర్గంలో అధికారపార్టీ కోలుకునే పరిస్థితి లేదన్నారు. గత 20 రోజులుగా వలసలు భారీ సంఖ్యలో జరగడంతో అధికారపార్టీ అయోమయంలో పడిపోయిందన్నారు. మరో వైపు తెలుగుదేశం విజయోత్సాహంతో ముందుకు వెళ్తుందన్నారు. పేదల జీవితాలకు భరోసా కల్పించేది తెలుగుదేశంపార్టీ మాత్రమేనన్నారు. అభివృద్ధితోనే పేదల జీవితాల్లో వెలుగులు నింపే మేనిఫెస్టోతో కూటమి ప్రజల ముందుకు వచ్చిందన్నారు. అభివృద్ధికి, అరాచక పాలనకు జరుగుతున్న పోరాటంలో ప్రజలు తెలుగుదేశం వైపే ఉన్నట్లు తెలిపారు. ఖచ్చితంగా అధికారపార్టీని ప్రజలు గద్దె దించేందుకు సిద్ధమయ్యారని డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు.

## వైకాపాకు అండగా ఉండాలి : ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : ప్రతి ఇంటికి సంక్షేమం కొనసాగించేందుకు వైకాపాకు ప్రజలు అండగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం 29వ వార్డు పరిధిలోని మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద నుండి పరిసర ప్రాంతాల్లో ఆయన ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. అదే విధంగా పట్టణంలోని కోట సెంటర్ వద్ద గల వాసవి కళ్యాణ మండపంలో



బ్రాహ్మణ ఆత్మీయ సమావేశానికి ఎం.పి.అభ్యర్థి అనీల్‌కుమార్ యాదవ్‌తో కలిసి హాజరయ్యారు. సాయంత్రం సత్తెనపల్లి రోడ్డులోని బైపాస్ రోడ్డులోని వినాయకుని గుడి వద్ద నుండి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పాలన అందించిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. నరసరావుపేట నియోజకవర్గంలో సంక్షేమంతో పాటు అభివృద్ధిని చేతల్లో చేసి చూపామన్నారు. అసత్యాలను, అబద్దాలను నమ్ముకొని తెలుగుదేశం పార్టీ ప్రచారాలు చేయడం ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నించగా హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలందరూ ఇప్పటికే వైకాపా ప్రభుత్వాన్ని తిరిగి తెచ్చుకోవాలని, ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని నిలబెట్టుకోవాలని నిర్ణయం తీసుకున్నారన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆయన వెంట వార్డు నాయకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలను మోసగించే విధంగా టిడిపి మేనిఫెస్టో

నరసరావుపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : ప్రజలను మోసగించే విధంగా టిడిపి మేనిఫెస్టో ఉందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. వైకాపా అమలు చేస్తున్న పథకాలను పేర్లు మార్చి అలివికాని విధంగా హామీలతో మేనిఫెస్టోను ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు ప్రకటించారని తెలిపారు. టిడిపి కూటమి మేనిఫెస్టో హామీలన్నీ ప్రజలకు ఎంతమాత్రం మేలు చేసేవి కాదన్నారు. గతంలో ఇచ్చిన హామీలు వేటిని అమలు చేయని చంద్రబాబు జనసేన, బిజెపి పార్టీలతో కలిసి కూటమి మేనిఫెస్టో అంటూ అబద్దాల హామీలను ప్రకటించారని ధ్వజమెత్తారు. సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలకు రాష్ట్రం అప్పులపాలు అవుతుందని గగ్గోలు పెట్టిన తెలుగుదేశం ఇప్పుడు అంతకు మించి హామీలను ఏ విధంగా అమలు చేయాలని చెప్తున్నారన్నారు. మేనిఫెస్టోను వైకాపా బైబిల్, ఖురాన్, భగవద్గీతగా భావిస్తే టిడిపి మాత్రం కేవలం ఎన్నికల్లో లబ్ది పొందేందుకు, ప్రజలను మాయ చేసేందుకు మాత్రమే ప్రకటనలు చేస్తుందన్నారు. నరసరావుపేట నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో ఇచ్చిన మాటను తప్పకుండా హామీలను అమలు చేసిన ఘనత వైకాపాకు మాత్రమే ఉందన్నారు. అందుకే ప్రజలలో వైకాపా విశ్వసనీయత ఎంతమాత్రం తగ్గలేదని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు.

## కూటమి మేనిఫెస్టోతో రాష్ట్రానికి భవిష్యత్తు...ప్రజలకు సంక్షేమం

నరసరావుపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : కూటమి మేనిఫెస్టోతో రాష్ట్రానికి భవిష్యత్తు...ప్రజలకు సంక్షేమం అందుతుందని టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మెగా డిఎస్సీపై తొలి సంతకం చేయడం ద్వారా వేలాది మంది నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేందుకు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. దివ్యాంగులకు రూ.6 వేలు పెన్షన్ ప్రకటించడం అద్భుతంగా ఉందన్నారు. అదే విధంగా యువతకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి, ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితం, వాలంటీర్లకు గౌరవ వేతనం రూ.10 వేలు, ఉచిత ఇసుక, అన్న క్యాంటీన్లు, ప్రతి ఇంటికి ఉచిత ట్యాప్ కనెక్షన్, బిసిలకు 50 ఏళ్ళకే పెన్షన్, పెళ్ళి కానుక రూ.లక్ష, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, విదేశీ విద్యకు విద్యా పథకం, అన్ని పండుగలకు ప్రభుత్వ కానుకలు తదితర కూటమి హామీలు అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే హామీలు ఇచ్చిన తెలుగుదేశంతో పాటు కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని అరవింద్‌బాబు పిలుపునిచ్చారు.

## కూటమి మేనిఫెస్టోలో మహిళలకు వరాల జల్లు

చిలకలూరిపేట,ఏప్రిల్30,ప్రభాతవార్త: చంద్రబాబు, వపన్‌కళ్యాణ్‌లు ప్రకటించిన ఎన్‌డిఏ మేనిఫెస్టోలో మహిళలకు వరాలజల్లు కురిపించారని మాజీమంత్రి, నియోజకవర్గ కూటమి అసెంబ్లీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి వెంకటకుమారి తెలిపారు. మంగళవారం రాత్రి మండలంలోని పసుమర్రు, గుదేవారిపాలెం గ్రామాలలో ప్రత్తిపాటి తరుపున ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ఆయన సతీమణి వెంకటకుమారి చేపట్టారు. గ్రామాలలో ఇంటింటికి వెళ్లి సూపర్‌సిక్స్ కరపత్రాలను పంపిణీచేసి పధకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూపర్‌సిక్స్ పధకాలతో పాటు ఉద్యోగం చేసే మహిళలకు ప్రత్యేక వసతి సౌకర్యం, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న గ్రాట్యూటి



సౌకర్యం కల్పించడం, ఆశా వర్కర్లకు కనీస వేతనం పెంపు హామీ,ఆడపిల్లల విద్యకు ప్రోత్సాహకం కోసం తెచ్చిన కలలకు రెక్కల పదకం, ఇంటింటికి ఉచిత కుళాయితో మంచినీరు వంటివి మహిళలకు ఎంతో మేలు చేయనునాన్నరని వెంకటకుమారి తెలిపారు. చంద్రబాబు, పవన్, ప్రధాని మోదీకి మహిళ సంక్షేమం, అభివృద్ధిపట్ల ఉన్న ఆలోచనలకు ప్రతిరూపం ప్రస్తుత కూటమి మేనిఫెస్టో అని అన్నారు. ఇవన్నీ అమలుచేసే శక్తి అవకాశం వారికి ఇచ్చేందుకు కూటమి చిలకలూరిపేట అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట స్థానంనుంచి పోటీచేస్తున్న యంపి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలకు సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె అభ్యర్థించారు.

## జగన్ మళ్లీ గెలిస్తే ఎవరిభూమి మిగలనివ్వరు : హీరో శివాజీ

చిలకలూరిపేట,ఏప్రిల్30,ప్రభాతవార్త: జగన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో ఎవరి భూములు మిగలనివ్వరని సినీ హీరో శివాజీ అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని మురికిపూడి గ్రామంలో కూటమి అభ్యర్ది ప్రత్తిపాటి తరుపున సినీ హీరో శివాజి, ప్రత్తిపాటి తనయుడు శరత్‌లు ఎన్నికల ప్రచారం చేశారు. సినీ హీరో శివాజీకి, ప్రత్తిపాటి తనయుడు శరత్‌కు గ్రామంలోని కూటమి నాయకులు, ప్రజలు, మహిళలు అపూర్వస్వాగతం పలికారు. వారిని పూలవర్షంతో ముంచెత్తారు. ఈ సందర్భంగా



వారు గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీచేశారు. అనంతరం హీరో శివాజీ మాట్లాడుతూ జగన్‌రెడ్డి తెచ్చిన ల్యాండ్ టైట్లింగ్ చట్టం కబ్జాకోరుల చేతులకు ఒక ఆయుధంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది మొదలు రాష్ట్రంలో ఎక్కడెక్కడ భూములు ఉన్నాయి. వాటిని ఎలా కబ్జాచేయాలి అన్నదానిమీద దృష్టిపెట్టారన్నారు. భూరక్ష పేరుతో సర్వేచేసి భూముల గుట్లు,మట్లు తెలుసుకున్నారన్నారు. ఈ చట్టం ద్వారా భూములకు ఎసరుపెట్టే పనిచేపట్టారని విమర్శించారు. చంద్రబాబు హయంలో పోలవరం 72శాతం పూర్తిచేస్తే జగన్‌రెడ్డి హయంలో కనీసం 2శాతం పనులు కూడా చేయలేదని శివాజీ ఎద్దేవా చేశారు. చంద్రబాబు యువతకు ఐటిఐ, ప్రపంచస్థాయి అవకాశాలు బహుమతులుగా ఇస్తే జగన్‌రెడ్డి గంజాయిని, విద్వేషాలను నింపి ఒకతరానికి తీరని ద్రోహం చేశారన్నారు. చంద్రబాబు, జగన్‌రెడ్డి ఆలోచనలలో ఎవరివి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేవిగా ఉన్నాయో, ఎవరి పాలనలో భవిష్యత్‌కు బరోసా ఉంటుందో వారికి ఓటేయ్యాలని ప్రత్తిపాటి శరత్ సూచించారు. మేనెల 13వతేదీన జరగనున్న ఎన్నికలలో నియోజకవర్గ కూటమి అభ్యర్ద్ధిగా మాజీమంత్రి ప్రత్తిపాటిని, నరసరావుపేట యంపి అభ్యర్ధిగా లావు శ్రీకృష్ణదేవరాయలను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సినీ హీరో శివాజి, ప్రత్తిపాటి తనయుడు శరత్‌లు గ్రామ ప్రజలను అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలేరమ్మ అమ్మవారి తిరుణాళ్లకు భారీగా తరలివచ్చిన భక్తులు

యడ్లపాడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : మండల పరిధిలోని మైదవోలు గ్రామంలో ఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మవారి 41వ తిరుణాల కార్యక్రమం సందర్భంగా మంగళవారం భక్తులు భారీగాతరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుండే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మొక్కులు ఉన్న భక్తులు అమ్మవారి సన్నిధిలో పొంగళ్ళను పొంగించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. సాయంత్రం జరిగే తిరుణాల కార్యక్రమంలో నిర్వహించారు. విచ్చేసే భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందని అలయ నిరా వ్వాహకులు గ్రామ పెద్దలు తెలుపుతున్నారు.



## ఎంపీ కారును తనిఖీ చేసిన పోలీసులు

యడ్లపాడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో మండల సరిహద్దు ప్రాంతమైన యడ్లపాడు గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై వాహన తనిఖీలు ముమ్మరంగా నిర్వహించుతున్నారు. ఇందులో భాగంగా గుంటూరు నుండి ఒంగోలు వైపు వెళుతున్న



బాపట్ల ఎంపీ నందిగం సురేష్ తన కారులో రావటం జరిగింది. ఇటుగా వచ్చిన ఎంపీ కారును అపి పోలీసులు తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సమయంలో పోలీసులకు సహకరిస్తూ కారుదిగి నుంచున్నారు. తనిఖీల అనంతరం వెళ్ళిపోవటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై శ్యామూల్ రాజీవ్ కుమార్ వివరిస్తూ ప్రతి వాహనాన్ని అపి తనిఖీ నిర్వహించుతున్నామని తెలిపారు.

## 20 మద్యం సీసాలు స్వాధీనం

యడ్లపాడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : మండల పరిధిలోని సంగంగోపాలపురం గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకోవటం జరిగిందని ఎస్సై శామ్యూల్ రాజీవ్ కుమార్ తెలిపారు. అయన వివరిస్తూ తనిఖీల సమయంలో మంగళవారం మల్లవరపు దుర్గారావు అనే వ్యక్తి 20క్వార్టర్ బాటిల్స్ తీసుకొని చెంఘీస్కాన్‌పేట గ్రామం వెళుతున్న సమయంలో అతనిని అపి తనిఖీ నిర్వహించటం జరిగిందని, అతని వద్ద నున్న మద్యం సీసాలను స్వాదీనం చేసుకోవటం జరిగిందని, అతనిపై కేసు నమోదుచేయటం జరిగిందన్నారు.



## టిడిపిలో చేరిక

సత్తెనపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : పట్టణంలోని 24వ వార్డుకు చెందిన వైకాపా నాయకులు తాళ్లూరి మోహన్‌బాబు మాజీమంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో టిడిపిలో చేరారు. జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సంఘం ఉపాధ్యక్షునిగా తాళ్లూరి మోహన్‌బాబు కొనసాగుతున్నారు. ఆయన పార్టీలోకి రావడం చాలా సంతోషంగా ఉందని మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. పార్టీలోకి వెల్లువలా వలసలు జరుగుతున్నాయని కన్నా పేర్కొన్నారు. కూటమి విజయం తథ్యమని ఈ సందర్భంగా మోహన్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి, మాజీ వైస్ ఛైర్మన్ ఆతుకూరి చిన్నబాబు, మాజీ కౌన్సిలర్ చౌట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి సంక్షేమం వైకాపా లక్ష్యం: నంబూరు

పెదకూరపాడు (సత్తెనపల్లి), ఏప్రిల్30, ప్రభాతవార్త: ఐదేళ్లలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన తనను ప్రజలు ఆదరించి ఆశీర్వదిస్తేమరింత అభివృద్ధి చేసి చూపిస్తానని పెదకూరపాడు ఎమ్మెల్యే, వైకాపా అభ్యర్థి నంబూరు శంకరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రాత్రి ఆయన గ్రామంలో ప్రతి ఇంటికి సంక్షేమం అందటంతోపాటు, అభివృద్ధి కూడా జరగటంతో గ్రామస్థులు ఎంతో సంతోషంగా వైకాపా నేతలకు స్వాగతం పలికారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను మళ్లీ అధికారంలోకి రాగానే పునరుద్ధరిస్తామని తెలిపారు.



## ‘ఉమ్మడి’ కూటమి మేనిఫెస్టోతో ప్రజలకు లబ్ది

బెల్లంకొండ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి: మండలంలోని ఎమ్మాజీగూడెంకు చెందిన 10 కుటుంబాలకు మంగళవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. అనంతరం వీరందరికీ పెదకూరపాడు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ పార్టీకండువాలు కప్పి సాదరంగా ఆశీర్వదించారు. కూటమి తరపున చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్, బిజెపి సీనియర్ నేత సిద్ధార్ధనాథ్ సింగ్ తదితరులు స్వాగతం పలికారు.సైకో పాలనను తరిమికొట్టి సైకిల్‌ను అధికారంలోకి తెచ్చుకునేందుకురాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. టిడిపినేతలు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# భగ భగమంటున్న సూర్యుడు!

## అధిక ఉష్ణోగ్రతలతో విలవిల్లాడుతున్న ప్రజలు

### నిర్మానుష్యంగా రహదారులు

కారంపూడి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: భగ భగమండే సూర్యుని ప్రతాపానికి ప్రజలు విలవిల్లాడుతున్నారు. అధిక ఉష్ణోగ్రతలతో ప్రజలు భయటకు రావాలంటే భయపడుతున్నారు. మంగళవారం మండలంలో 43 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఉదయం 7 గంటల నుంచి సూర్యుడి ప్రతాపం సాయంత్రం 6 గంటల వరకు ఉండటంతో ప్రజలు ఇళ్లకే పరిమితమవుతున్నారు. మండలంలోని గ్రామాల్లో ఉన్న ప్రధాన రహదారులన్నీ నిర్మానుష్యంగా మారాయి. ఈ ఏడాది సరైన వర్షాలు లేకపోవడంతో ఎండల తీవ్రత అధికంగా ఉంది. ఎండ తీవ్రత, ఉక్కపోత ఎక్కువగా ఉండటం, వడగాడ్పులతో వృద్ధులు, చిన్న పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. తీవ్ర ఎండలను తట్టుకోలేక ప్రజలు శీతల పానీయాలపై దృష్టి పెడుతున్నారు. మండల కేంద్రమైన కారంపూడిలో ఎప్పుడు రద్దీగా ఉండే ఇందిరానగర్ కాలనీ, చెక్‌పోస్టు సెంటర్, బస్టాండ్ సెంటర్లు నిర్మానుష్యంగా మారాయి. ఎండలకు బయటకు రావద్దని తప్పని పరిస్థితుల్లో వచ్చినా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు కోరుతున్నారు.

**కానరాని చలివేంద్రాలు:**

పాదచారుల సౌకర్యార్థం ప్రతి ఏటా వేసవి కాలంలో అధికారులు, స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రాలను ఏర్పాటు చేసేవారు. కానీ ఈ ఏడాది అలాంటి చలివేంద్రాలు కనపడలేదు. కార్యాలయాలకు వచ్చిన వారికి ప్రభుత్వం చలివేంద్రం కూడా ఏర్పాటు చేసేవారు. ఉన్నతాధికారులు కూడా అధికారులకు ఆదేశాలు జారీ చేసేవారు. తహశీల్దారు కార్యాలయం, గ్రామకచేరీ, బస్టాండ్ సెంటర్లో కూడా అలాంటి చలివేంద్రాలు లేకపోవడంతో కార్యాలయాలకు వచ్చిన ప్రజలు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. కూల్‌డ్రింక్స్ షాపులకు వెళ్లి డబ్బు ఇచ్చి నీళ్లు కొనుక్కునే పరిస్థితి ఏర్పడింది.

**జాగ్రత్తలు పాటించాలి:**

మండుతున్న ఎండలు, వడగాడ్పులకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని విపత్తుల సంస్థ కోరింది. బయటకు వెళ్లే ప్రజలు



తలకు టోపీ, రుమాలు కట్టుకోవాలని ఎక్కువగా మంచినీరు, మజ్జిగ, గ్లూకోజు, నిమ్మరసం, కొబ్బరినీరు తాగాలను కోరింది.

### శ్రీ వీరాంజనేయస్వామికి లక్ష తమలపాకుల పూజ



పొన్నూరు, ఏప్రిల్ 30,ప్రభాతవార్త: టెంపుల్ సిటీగా ప్రసిద్ధిగాంచి స్వర్ణపురి పట్టణంలో వేంచేసియున్న శ్రీ సహస్రలింగేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయస్వామివారికి మంగళవారం లక్ష తమలపాకుల పూజ నిర్వహించారు. రాజమండ్రి సమీపంలోని కడియం గ్రామానికి చెందిన ఓ భక్తుడు తాను కోరుకున్న కోర్కెలను స్వామివారి తీర్చడంతో కుటుంబ సమేతంగా స్వామివారికి మొక్కు చెల్లించుకొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి అతి పెద్ద గజమాలలతో అలంకరించారు. 22మంది రుత్విక్కుల వేద మంత్రాల నడుమ సహస్రనామార్చన, అష్టోత్తర కార్యక్రమాలను నిర్వహించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ పూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదాన్ని పొందారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్ ఆదేశాల మేరకు సిబ్బంది ఏర్పాట్లు చేశారు.==

### పోటీలో 14మంది అభ్యర్థులు

#### -హోం ఓటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి-రిటర్నింగ్ అధికారి లక్ష్మీకుమారి

పొన్నూరు, ఏప్రిల్ 30,ప్రభాతవార్త: సాధారణ ఎన్నికలకు సంబంధించి గత నెల 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించామని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి లక్ష్మీకుమారి చెప్పారు. స్థానిక రిటరి ్నంగ్ అధికారి వారి కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల



సమావేశంలో ఆమె మాట్లాడారు. గత నెల 29వ తేదీ నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిశాక మొత్తం 14మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు చెప్పారు. వీరిలో 12మంది వివిధ పార్టీలకు చెందినవారు కాగా, ఇరువురు స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉన్నట్లు చెప్పారు. వీరిలో అంబటి మురళీకృష్ణ(వైకాపా), కిషోర్ యాతాటి(బహుజన సమాజ్ పార్టీ), జక్కా రవీంద్రనాథ్(కాంగ్రెస్), ధూళిపాళ్ళ నరేంద్రకుమార్(టిడిపి), అక్కిదాసు జోసఫ్(రిఫామ్స్ పార్టీ ఆఫ్ ఇండియా), డాక్టర్ కూరపాటి మాణిక్యరావు(విదుత్తలై తిరుత్తలైగల్ కాచి), డాక్టర్ గాలింకి జాన్ సామ్యూల్(ఇండియన్ లేబర్‌పార్టీ), గోన రాబర్ట్(తెలుగు రాజాధికార సమితి పార్టీ), జొన్నాదుల రమేష్(పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా), మెుద్దు సాంబశివరావు(జైభీమ్‌రావ్ భారత్ పార్టీ), వరికుంట రోశయ్య(జై భారత్ నేషనల్ పార్టీ), షేక్ మస్తాన్‌వలి(నవరంగ్ కాంగ్రెస్ పార్టీ), దొప్పలపూడి వాసుదేవరావు(స్వతంత్ర అభ్యర్థి, గుర్తు మంచం),లక్ష్మణరావు అదాల(స్వతంత్ర అభ్యర్థి, గుర్తు హార్మోనియం) పోటీలో ఉన్నట్లు చెప్పారు. 3,4తేదీల్లో హోమ్ ఓటింగ్ పూర్తి చేయనున్నట్లు చెప్పారు. అందుకు సంబంధించి 13టీములను ఏర్పాటు చేశామన్నారు.పోస్టల్ బ్యాలెట్లు ఇప్పటి వరకు 2,150 వచ్చినట్లు చెప్పారు. 5,6తేదీలలో పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకొనే విధంగా షెడ్యూల్ రూపొందించామన్నారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏడు నియోజకవర్గాలకు సంబంధించిన ఉదో ్యగులు పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోవచ్చన్నారు. కోడ్ ఉల్లంఘించిన 102మంది వాలంటీర్లును ఉద్యోగం నుంచి తొలగించినట్లు చెప్పారు. దే విదంగా ఆరుగురు కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించామన్నారు. ముగ్గురు రెగ్యుల్ ఉద్యోగులపై కూడా చ్యలు తీసుకున్నామన్నారు. ఇందులో యూనివర్సిటీ సూపరింటెండెంట్ వెంకటప్పారెడ్డిని,మన్నవ విఆర్యే కోటేశ్వరరావును సస్పెండ్ చేశామన్నారు. పెదకాకాని దేవాలయం కార్యనిర్వహణాధికారి ప్రసాద్‌ను బదిలీ చేశామన్నారు. వైఎస్సా ర్ కాంగ్రెస్‌కు సంబంధించి నాలుగు కేసులు, టిడిపికి సంబంధించి ఒక కేసును నమోదు చేశామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరు నడుచుకొన్నా ఉపేక్షించబోమని హెచ్చరించారు.

### ఇరువురు వలంటీర్ల రాజీనామా

పొన్నూరు, ఏప్రిల్ 30,ప్రభాతవార్త: పట్టణంలోని రెండవ సచివాలయం పరిధిలోని ఇరువురు వాలంటీర్లు టిడిపి నాయకుల అవమానాన్ని భరించలేక, వైకాపా గెలుపు కోరుతూ ఉద్యోగాలకు



రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. వాలంటీర్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను పార్టీలతో, కులాలు, మతాలతో సంబంధం లేకుండా అర్హులందరికీ అందజేశామన్నారు. అయితే తమను ప్రతిపక్ష పార్టీలు అవమానపరుస్తూ,ఇబ్బందులకు గురి చేస్తుండడంతో వాలంటీర్ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. బొండాడ శ్రీలక్ష్మి, శనివారపు వెంకట హరికృష్ణ రాజీనామా పత్రాలను మునిసిపల్ కమిషన్ సీఎం నయీం అహమ్మద్‌కు అందజేశారు.

### సమస్యల పరిష్కారానికై వినతి

పొన్నూరు, ఏప్రిల్ 30,ప్రభాతవార్త: పట్టణానికి సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్యవైశ్య సంఘం నాయకుడు నాగసూరి ప్రతాప్‌బాబు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ముఖ్యమంత్రి పొన్నూరు పర్యటిస్తున్న నేపథ్యంలో



పట్టణంలో ఇటీవల రోడ్ల విస్తరణ చేపట్టారని, అయితే అందుకు సంబంధించిన నష్టపరిహారం, టిడిఆర్ బాండ్లు ఇంత వరకు ఇవ్వలేదని, రోడ్ల విస్తరణలో ఎక్కువగా చిరు వ్యాపారులమైన వర్తకులకు నష్టం జరిగిందని అర్జీలో పేర్కొన్నారు. రోడ్ల విస్తరణకు తామంతా సహకరించినట్లు చెప్పారు. అందుకు సంబంధించి జూన్‌లో మన ప్రభుత్వం మళ్ళీ అధికారాన్ని చేపట్టబోతుందని, అధికారాన్ని చేపట్టాక పొన్నూరుకు సంబంధించిన అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సీఎం జగన్ హామీ ఇచ్చినట్లు నాగసూరి చెప్పారు.

### పోలీస్ అధికారులకు ఆత్మీయ సన్మానం

బాపట్ల,ఏప్రిల్30,ప్రభాతవార్త: బాపట్ల జిల్లా పోలీస్ విభాగంలో విదులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీస్ అధికారులకు మంగళవారం జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ 1983 సంవత్సరంలో పోలీస్ కానిస్టేబుల్‌గా పోలీస్



శాకలో చేరి నెల్లూరు జిల్లాలో పలు పోలీస్ స్టేషన్‌లలో వివిధ విభాగాలలో విదులు నిర్వహించి ఎస్ఐగా పదోన్నతి అనంతరం బాపట్ల డిఎస్‌బి విభాగంలో ఎస్ఐగా విదులు నిర్వహిస్తూ తన 40 సంవత్సరాల సర్వీసును పూర్తి చేసుకున్న జి రామకోటేశ్వరరావు సేవలుఅ భినందనీయమన్నారు. అదే విధంగా 1984 సంవత్సరంలో కానిస్టేబుల్‌గా చేరి ఉమ్మడి గుంటూరు జిల్లాలో పలు పోలీస్ స్టేషన్‌లలో వివిధ విభాగాలలో విధులు నిర్వహించి 42 రివార్డులను పొంది ప్రస్తుతం బాపట్ల డిసిఆర్బి విభాగంలో ఎఎస్ఐగా విదులు నిర్వహిస్తూ తన 40 సంవత్సరాల సర్వీసును పూర్తి చేసుకుని పదవి విరమణ పొందిన అంగిరేకుల సుబ్బరాజు సేవలు అభినందనీయమన్నారు. సుదీర్ఘ కాలం పాటు సేవలందించడానికి సహాయ సహకారాలు అందించిన వారి కుటుంబ సభ్యులకు ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.పదవీ విరమణ పొందిన తరువాత జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతూ ఆరోగ్యం పై దృష్టి సారించాలన్నారు. పదవీ విరమణ అనంతరం ఏవిదమైన అవసరం వచ్చినా మీకు మీ కుటుంబ సభ్యులతో పాటు మేము కూడా తోడుంటామన్నారు. ఏ అవసరం వచ్చినా పోలీస్ శాఖ నుంచి మావంతు సహాయాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్ఐ డి శ్రీనివాసరెడ్డి,పదవీ విరమణ పొందిన సిబ్బంది ,కుటుంబ సభ్యులు ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అధికార పక్షంపై నిందలు మోపటం సరికాదు

రేపల్లె, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : ఎన్నికల సమయంలో అధికార పక్షంపై నిందలు మోపేందుకు ప్రతిపక్షాలు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని మున్సిపల్ వైస్‌చైర్మన్ టికెవి గుప్తా అన్నారు. మంగళవారం స్థానిక చైర్‌పర్సన్ చాంబర్‌హాలులో ఏర్పాటు చేసిన సమావేశలంఓ ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రతిపక్ష నాయకులు, కొన్ని పార్టీలు పనిగట్టుకొని పట్టణంలో త్రాగునీటి సరఫరా చేయటం



లేదని ప్రజలు నీటికోసం నానా ఇబ్బందులు పడుతున్నారని వాటర్‌షెడ్ దగ్గరకు వెళ్ళి చెరువును పరిశీలించకుండా మాట్లాడటం సరికాదన్నారు. పట్టణంలోని అన్నివార్డులకు నీటి సరఫరా జరుగుతుందని అక్కడక్కడ కొన్నిచోట్ల ఇబ ్బం దులున్న అక్కడకు ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. చెరువు నుండి నీరు నింపటం జరిగిందని, వేసవికాలంలో ప్రజలకు త్రాగునీటికి ఇబ ్బంది లేకుండా నీటిని సరఫరా చేస్తామని ఆయన తెలిపారు. ఎన్నికల సమయం కావటంతో అధికార పక్షంపై బురద చల్లెందుకు మాట్లాడటం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు జి.ప్రశాంత్‌కుమార్, చైర్‌పర్సన్ కట్టామంగా, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

### 'సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇంటిలో సంక్షేమ వెలుగులు '

నూజెండ్ల,ఏప్రిల్30,ప్రభాతవార్త: తెదేపా అధినేత, మాజీ సీఎం చంద్రబాబునాయుడు అందించబోతున్న సూపర్ సిక్ ్స పథకాలతో ప్రతి ఇంటిలో సంక్షేమ కాంతులు నింపబోతున్నారని వినుకొండ కూటమి అభ్యర్థి జీ.వీ ఆంజనేయులు అన్నారు. మంగళవారం మండలంలోని జంగాలపల్లిలో మాజీ ఎమ్మెల్యే మక్కెన, జనసేన నాయకులుతో కలిసి జీ.వీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీ.వీ ఆంజనేయులు మాట్లాడుతూ తాను అధికారంలో ఉన్నా లేకున్నా వినుకొండ నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేసి ప్రజలకు నిత్యం అందుబాటు ఉన్నానన్నారు. బొల్లా ఎమ్మెల్యే అయిన తరువాత నియోజకవర్గంలో ఒక్క పేదవానికైనా సాయం చేశాడా అని ప్రశ్నించారు. సమస్యలతో వస్తే అవమానించే దుర్మార్గపు వ్యక్తిత్వం గల బొల్లాకు మరోసారి ఓటు వేస్తే నియోజకవర్గాన్ని అక్రమాలకు అడ్డాగా మార్చేస్తాడని ప్రజలు కూటమికి మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ సీనియర్ నేత గన్నమనేని వెంకయ్యకు ఘన నివాళి

వినుకొండ,ఏప్రిల్30,ప్రభాతవార్త: తెదేపా సీనియర్ నాయకులు, ఈపూరు మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ గన్నమనేని వెంకయ్య హఠాన్మరణం చెందారు. పట్టణంలోని 32వ వార్డు నందు గల వెంకయ్య నివాస గృహం వద్ద తెదేపా నాయకులు జీ.వీ ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావులు, జీ.వీ సతీమణి లీలావతి, జనసేన నాయకులు, తెదేపా



సీనియర్ నాయకులు, కార్యకర్తలు వెంకయ్య పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులరి ంచారు. కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. వెంకయ్య మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. అంతియ యాత్రలో పాల్గొన్నారు.

### ఫొటో అండ్‌వీడియో గ్రాఫర్స్‌తో ఆత్మీయ సమావేశం

వినుకొండ,ఏప్రిల్30,ప్రభాతవార్త: నియోజకవర్గంలోని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమాభివృద్ధికి తెదేపా, జనసేన, బీజేపీ కూటమి అన్ని విధాలుగా అండగా ఉటుందని వినుకొండ




కూటమి అభ్యర్థి జీ.వీ ఆంజనేయులు, ఆయన సతీమణి గోనుగుంట్ల లీలావతిలు అన్నారు. మంగళవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో తెదేపా నాయకులు మక్కెన, జనసేన నాయకులు నాగశ్రీనురాయల్, బీజేపీ నాయకులు లెనిన్ తదితరులు హాజరై ప్రసంగించారు. అసోసియేషన్ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని కూటమిని బలపర్చాలని కోరారు.

### అభివృద్ధికి సహకరించండి: బొల్లా

వినుకొండ,ఏప్రిల్30,ప్రభాతవార్త: మండలంలోని వెంకుపాలెం గ్రామంలో ఎమ్మెల్యే బొల్లా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి వీధిలో పర్యటించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### సంకీర్ణ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

బాపట్ల,ఏప్రిల్30,ప్రభాతవార్త:సంకీర్ణప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని బిజెపి,జనసేన,టిడిపి ఉమ్మడి కూటమి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ అన్నారు. పట్టణంలోని 21,22,23 వార్డుల్లో విసృతంగా ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి పాలనలో ప్రజలు పడిన



కష్టాలను తొలగించి బాపట్ల సర్వతోముఖాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు ఆయన యువతకు భరోసా కల్పించారు. ప్రజల ఆర్థిక అభివృద్ధి,సంక్షేమం కోసం ఎన్నో జనరంజకమైన పథకాలను సూపర్ సిక్స్ రూపంలో తెలుగుదేశం పార్టీ సిద్ధం చేసిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలే కాకుండా బాపట్ల నియోజకవర్గ ప్రజల కోసం లోకల్ మ్యానిఫెస్టోని కూడా సిద్ధం చేయడం జరిగిందన్నారు. స్థానిక సమస్యల గురించి మాట్లాడుతూ తాగునీరు,వీదిలైట్లు,మురుగుకాలువల ప్రక్షాలన ,దోమల నివారణ మొదులగు సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా తాను పనిచేస్తానన్నారు.బడుగు,బలహీన,మైనార్టీ వర్గాల జీవితాలు బాగుపడాలంటే సైకిల్ గుర్తుకు ఓట్లువేయాలన్నారు., ఇవన్నీ ప్రజలకు సక్రమంగా అందించాలనే లక్ష్యంతో మీ ముందుకు వచ్చానన్నారు. ఒక్కసారి మీకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని ప్రజలను అభ్యర్ధించారు.సైకిల్ గుర్తుకే ఓటేసి తెలుగుదేశం పార్టీ మిత్రపక్షం కూటమి బలపర్చిన తనను ఎమ్మెల్యేగానూ,తెన్నేటి కృష్ణప్రసాద్ ఎంపిగానూ గెలిపించి బాపట్ల నియోజకవర్గ అభివృద్ధిలో ప్రజలు కూడా బాగస్వాములు కావాలన్నారు.

### గడపగడపకు వైసీపీ ప్రచారం

గురజాల, ఏప్రిల్ 30 ప్రభాతవార్తః పట్టణంలోని ఒకటో వార్డు కొత మిషన్ సెంటర్, దివ్యాంగుల కాలనీలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి మురళీధరరెడ్డి తన కార్యకర్తలతో కలిసి గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈనెల 13వ తేదీన జరగనున్న పోలింగ్‌లో వైసీపీ అభ్యర్థులైన అనిల్‌కుమార్, కాసు మహేష్‌రెడ్డిలకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. వైసీపీ అధికారంలోకి వస్తే జగనన్న నేతృత్వంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బడేజాని, ఒకటో వార్డు కౌన్సిలర్ ఆచారి, అమరారెడ్డి, కందిమళ్ల శ్రీనివాసరావు, సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వైసీపీలో చేరిక

మాచర్ల, ఏప్రిల్ 30 ప్రభాతవార్తః టీడీపీ నేత, పట్టణంలోని 24వ వార్డుకు చెందిన గాజుల చెన్నయ్య మంగళవారం ఆ పార్టీని వీడి వైసీపీలో చేరారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. చెన్నయ్యతోపాటు 50 టీడీపీ కుటుంబాలు ఆ పార్టీని వీడి వైసీపీ పంచకు చేరాయి. వైసీపీ నరసరావుపేట



పార్లమెంట్ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, మాచర్ల అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వైసీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ నేత కొమ్మారెడ్డి చలమారెడ్డి ఆధ్వర్యాన ఈ చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

### గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

కారంపూడి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో చేరే విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపల్ పి.వేణుగోపాలరావు మంగళవారం తెలిపారు. అయిదో తరగతిలో ఎస్టీ 30, ఎస్సీ 5, బీసీ 2, ఓసీ 1, పీహెచ్‌సీ 1, గిరిజన ప్రాంతీయ ఉద్యోగులు 1, 6వ తరగతిలో ఎస్టీ 25, 7వ తరగతిలో ఎస్టీ 7, 8వ తరగతిలో ఎస్టీ 20, 9వ తరగతిలో ఎస్టీ 18 ఖాళీలు ఉన్నట్లు ఆయన తెలిపారు. దరఖాస్తులను మే 20 లోపు అందించాలని ఆయన కోరారు.



అలాగే కారంపూడిలోని గిరిజన బాలికల పాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి 5వ తరతిలో 40 సీట్లకు, 6వ తరగతిలో 26 సీట్లు, 7వ తరగతిలో 11 సీట్లు, 8వ తరగతిలో 4 సీట్లు, 9వ తరగతిలో 10 సీట్లకు ప్రవేశానికి దరఖాస్తున్నట్లు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 5వ తరగతిలో బీసీ, ఎస్సీ, ఓసీలకు కొన్ని సీట్లు కేటాయించారు. మిగతా తరగతులలో ఎస్టీ బాలికలకు మాత్రమే కేటాయించారు. దరఖాస్తులు మే 1 నుంచి 20వ తేదీ వరకు స్వీకరిస్తారు. ఆధార్‌కార్డు, కులధ్రువీకరణ, రేషన్ కార్డులతో పాఠశాలకు వచ్చి దరఖాస్తు ఇవ్వాల్సి ఉంటుంది.

### వైసీపీలోకి భారీ చేరికలు

కారంపూడి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: మండలంలోని పేటసన్నెగండ్ల గ్రామానికి చెందిన 30 బీసీ సామాజిక వర్గాలకు చెందిన వారు మంగళవారం తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రహ్మణ్యం, మాచర్ల ఏడుకొండలు, జవ్వాజి బాలరాజు, మామిడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### వైకాపా నేతల పర్యటన

కారంపూడి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: మాచర్ల వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ వైసీపీ నేతలు మంగళవారం మండల కేంద్రమైన కారంపూడిలోని బూత్ నెంబర్ 280లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ కరపత్రాలను పంపిణీ చేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి రామకృష్ణారెడ్డిని, ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పేదల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ముఖ్యమంత్రిగా మరలా జగన్మోహనరెడ్డిని కావాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ షేక్ షఫి, సర్పంచ్ ప్రమీలాబాయి తేజానాయక్, షేక్ అక్బర్, చల్లా ప్రసాద్, వేముల లింగయ్య, చోటా కరీం, మస్తాన్, పాతూరి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసి ఆదరించండి

విజయపురిసౌత్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: అభివృద్ధిని చూసి ఓటు వేసి ఆదరించాలని వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి పిన్నెల్లి రమ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సుబ్బారెడ్డిపాలెం, బోదనంపాడు, చెంచుకాలనీ, అలుగురాజుపల్లె, హస్నాబాద్‌తండా, గ్రామాల్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి



ప్రభుత్వం ద్వారా మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేసిన అభివృద్ధిని, ప్రతి కుటుంబానికి అందించిన సంక్షేమాన్ని వివరిస్తూ రామకృష్ణారెడ్డిని గెలిపించాలని కోరారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఆదరించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఉప ఎంపీపీ పోతిరెడ్డి సుజాత కోటిరెడ్డి, బూడిద సైదులు, సర్పంచ్‌లు గోగిరెడ్డి వెంకట్రావమ్మా వెంకటేశ్వరరెడ్డి, నోముల కృష్ణ, దేవదానంలు, మాజీ ఎంపీటీసీ బద్దెల శ్రీను, పేరుమల్ల వెంకట్రామయ్య, యోహాను, రామయ్య, పుల్లారావు, సత్యం, కేతావత్ రవి, ఠాగూర్, గోవిందరాజు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### మే 4న వైఎస్సార్‌సీపీ రజక సోదరుల ఆత్మీయ సమ్మేళనం

విజయపురిసౌత్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: వైఎస్సార్‌సీపీ మాచర్ల నియోజకవర్గ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి మద్ధతుగా మే 4వ తేదీన మధ్యాహ్నం మాచర్ల పట్టణంలోని మానుకొండ కల్యాణ మండపంలో వైఎస్సార్‌సీపీ రజక సోదరుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు మాచర్ల నియోజకవర్గ రజక నాయకులు వేముల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.



విజయపురిసౌత్‌లో జరిగిన రజక ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలను గురించి వివరించారు. సార్వత్రిక ఎన్నికల్లో మాచర్ల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ పి.అనిల్‌కుమార్‌యాదవ్‌కు రజకులందరూ ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ సమావేశంలో ధర్మవరపు సుబ్రహ్మణ్యం, నాగెండ్ల లక్ష్మీనారాయణ, నాగెండ్ల అంజి, భవిరి నాగరాజు, నంద్యాల వెంకటేశ్వరర్లు, పెద్దారపు సైదులు, సుంకర బసవయ్య, మిర్యాల బక్కయ్య, పి.అంజయ్య, సంతవరపు లక్ష్మీనారాయణ, ఆద్దూరి రాజు, పెద్దారపు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

### విజ్ఞతతో ఓటు వేయండి: పిఆర్కే

మాచర్ల, ఏప్రిల్ 30 ప్రభాతవార్తః మీ ఓటు పేదల పక్షాన నిలిచి నిత్యం వారి అభ్యున్నతికి పాటుపడిన వైసీపీకా.. నిత్యం కుట్రలు పన్నుతూ పదే పదే అబద్ధాలు చెప్పే కూటమికా.. అని వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రశ్నించగానే తమ అభ్యున్నతికి కృషి చేసిన వైసీపీకి అండగా నిలుస్తాం.. జగనన్నను మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుంటాం.. జై పిన్నెల్లి.. జైజై రామకృష్ణారెడ్డి అంటూ ప్రజలు నినాదాలు చేస్తూ హోరెత్తించారు.. ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నా.. ఎన్నికల్లో ఆలోచించి విజ్ఞతతో ఓటు వేయాలన్నారు. మంగళవారం ఎమ్మెల్యే పీఆర్కే దుర్గి మండలంలోని పోలేపల్లి, తేరాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలకు చేరుకున్న పీఆర్కేకు ఘనంగా స్వాగతం పలికారు. అడుగడుగునా పూలవర్షం కురిపించారు. నినాదాలు చేస్తూ.. విజిల్ వేస్తూ తమ



అభిమానాన్ని చాటుకున్నారు. వీధి వీధినా గజమాలలతో స్వాగతం పలికారు. పీఆర్కే ఎన్నికల ప్రచారం ఆయా గ్రామాల్లో పండుగ వాతావరణాన్ని తెచ్చింది. ప్రతి కార్యకర్తలోనూ కొండంత ధైర్యం, నూతనోత్సాహం అగుపించింది. పీఆర్కే మాట్లాడుతూ నాలుగుసార్లు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారు.. ప్రతి కుటుంబానికి అండగా నిలిచాను.. నియోజకవర్గంను ఎంతో అభివృద్ధి చేసుకున్నాం.. మరోమారు అవకాశం ఇవ్వండి.. మరింతగా నియోజకవర్గంను అభివృద్ధి చేసుకుందామని అన్నారు. నిరాధారమైన ఆరోపణలతో కూటమి నేతలు మన పార్టీపై విమర్శలకు దిగుతున్నారని, ఈనెల 13వ తేదీన జరిగే పోలింగ్ రోజు మన సత్తా చూపాలన్నారు. నిత్యం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశాం గానీ అరాచకాల జోలికి పోలేదన్నారు. కార్యకర్తలంతా ఒక తాటిపై నడవాలన్నారు. మనల్ని తట్టుకోలేక అందరూ ఏకమై కూటమిగా వస్తున్నారని, ఎంత మంది వచ్చినా బయపడేది లేదని అన్నారు. మీకు ఏ కష్టమొచ్చినా కొండంత అండగా పీఆర్కే ఉన్నాడని గుర్తు పెట్టుకోవాలన్నారు. నా ప్రాణమున్నంత వరకు మిమ్మల్ని కాపాడుకుంటానని నేతలు, కార్యకర్తలకు భరోసా నిచ్చారు. దీంతో నేతలు, కార్యకర్తల నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. మరోమారు తనను ఆదరించి ఆశీర్వదించాలన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# ఆనంద్ దేవరకొండ 'గం..గం. గణేశా'



బేబి..వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ ప్రేక్షకుల ముందు కొస్తున్న సినిమా 'గం..గం.గణేశా'. ఈసినిమాను హైలైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్‌శెట్టి ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆనంద్ దేవరకొండ తన కెరీర్‌లో చేస్తున్న తొలి యాక్షన్ మూవీ కావటం విశేషం. తాజాగా ఈసినిమా రిలీజ్‌డేట్‌ను ప్రకటించారు. మే 31న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా పోస్టర్‌ను విడుదలచేశారు. హీరో ఆనంద్ దేవరకొండ లుక్ ఆకట్టుకుంది. సరికొత్త కంటెంట్‌తో ఈ సమ్మర్‌లో అన్ని వర్గాల ప్రేక్షకులను ఈచిత్రం ఎంటర్‌టైన్ చేయనుందని మేకర్స్ తెలిపారు.

**కామెడీ కింగ్ అల్లరి నరేష్ తాజా చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు'. మల్లి అంకం దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈసినిమాను చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. ఇందులో ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది.. అల్లరి నరేష్ చాలా గ్యాప్ తర్వాత చేస్తున్న కామెడీ ఎంటర్‌టైనర్ కావటంతో ఈసినిమాపై ఆసక్తి పెరిగింది. మే 3న ఈచిత్రం విడుదల కానున్న నేపథ్యంలో దర్శకుడు మల్లి అంకం మీడియాతో మాట్లాడారు.**



## అందరికీ కనెక్ట్ అయ్యే కథ

**'ఆ ఒక్కటీ అడక్కు' క్లాసిక్ టైటిల్ కదా.. ఈసినిమాకు పెట్టాలన్నపుడు బరువుగా అన్పించలేదా?**

ఈ టైటిల్ ఈకథకు యాప్ట్ ..ఈ టైటిల్ పెట్టాలనే ఆలోచన కూడ నరేష్‌గారిదే. కేవలం టైటిల్ వరకే తీసుకున్నాం. ఈ కథకు, ఆ సినిమాకు సంబంధం లేదు. పెళ్లి చుట్టూ ఎలాంటి ఎమోషన్స్ ఉంటాయి? కొందరు ఆ ఎమోషన్స్‌ను ఎలా క్యాష్ చేసుకుంటారు? చాలా వినోదాత్మకంగా చూపిస్తూనే ఎమోషనల్ కనెక్ట్ అయ్యేలా ప్రజెంట్ చేశాం. ఇందులో ఉండే కంటెంట్ అందరూ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. ఇది అందరినీ అలరించే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మూవీ.

**ఇందులో సందేశం ఏమైనా ఉందా?**

పెళ్లి ఎపుడు? అని అడగటం కన్నా మీ దగ్గర ఏదైనా మంచి సంబంధం ఉంటే చూసి పెట్టండనే ఆలోచనతో సినిమా ఉంటుంది.

**కామెడీ సినిమాల్లో నరేష్‌కు ఇది రీఎంట్రీ కదా. ఆయన్ని ఎలా ఒప్పించారు?**

నరేష్‌గారిని అమ్మిరాజు గారి ద్వారా కలిశాను. అప్పటికే ఆయన నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. కామెడీ కథ, అనేసరికి మొదట అంత ఉత్సాహం చూపించలేదు. అయితే నేను కథ చెప్పటం మొదలుపెట్టాను. ఫస్ట్ హాఫ్ విని షేక్ హ్యాండ్ ఇచ్చి ఈ కథ మనం చేసేద్దాం అన్నారు. చిలక ప్రొడక్షన్ రాజీవ్ గారు చాలా సపోర్ట్‌చేశారు. ఈ కథకు కావాల్సిన బడ్జెట్‌ను సమకూర్చారు. వారితో నాకు ముందే అనుబంధం ఉంది. చోటా బీమ్స్‌కి సంబంధించిన కొన్ని పనులు నేనే చేసేవాడిని. వారికి ఎప్పటి నుంచో సినిమా చేయాలని ఉంది.

# దాదా సాహెబ్ ఫాల్కే ఫిలిం ఫెస్టివల్‌కు 'మా ఊరి పొలిమేర 2' ఎంపిక



సాహెబ్ ఫాల్కే ఫిలింఫెస్టివల్ 2024లో మా ఊరి పొలిమేర 2 అధికారికంగా ఎంపికైంది.. ఢిల్లీలో ఈవెంట్ జరగనుంది. ఈచిత్రాన్ని గౌరు గణబాబు సమర్పణలో శ్రీ కృష్ణక్రియేషన్స్ బ్యానర్‌పై గౌరీ కృష్ణ నిర్మించారు. డాక్టర్ అనిల్ విశ్వనాథ్ దర్శకత్వం వహించారు. సత్యం రాజేష్, బాలాదిత్య, కామాక్షి భాస్కర్ల, గెటప్ శీను, రవి వర్మ, రాకేందు మౌళి , చిత్రం శ్రీను, సాహిత్య నటించారు..

టాలీవుడ్‌లో సక్సెస్‌ఫుల్ ఫిలిం సిరీస్‌గా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది 'మా ఊరి పొలిమేర'. ఈ సిరీస్‌లో వచ్చిన రెండు సినిమాలు సూపర్‌హిట్ అయ్యాయి. కాగా గత ఏడాది నవంబర్‌లో ప్రేక్షకులముందుకు వచ్చిన మా ఊరి పొలిమేర2 సస్పెన్స్ థ్రిల్లర్ కథతో ఆకట్టుకుంది.. ఈసినిమాను నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి డిస్ట్రిబ్యూట్ చేశారు. ఇపుడీ చిత్రం అరుదైన గౌరవం దక్కించుకుంది. ప్రతిష్టాత్మక దాదా

## పెళ్లి ప్రస్తావన!



అందాల భామ కీర్తి సురేష్.. ఇపుడు ఆమె చేతిలోఉన్న ప్రాజెక్టులు పూర్తిచేసిన తర్వాత పెళ్లిచేసుకుంటుందనే ప్రచారం జరుగుతోంది. తాజాగా ఆమె కెరీర్ పీక్స్‌లో ఉంది. వరుసగా సినిమాలు చేస్తూ వస్తోంది. అందునా తమిళంలోచాలా బిజీగా ఉంది.. ఈనేపథ్యంలో బాలీవుడ్‌లోనూ లాంచ్ అవుతోంది.. బేబి జాన్ అనే సినిమాలో నటిస్తోంది. అంతేకాకుండా ఓ వెబ్‌సిరీస్‌లో కూడా నటిస్తోంది. కెరీర్ విషయం పక్కనపెడితే గ్లామర్ విషయంలో ఎలాంటి కండిషన్స్ పెట్టుకోకుండా పనిచేస్తోందని తెలుస్తోంది.. కాగా ఈ తరుణంలోనే ఆమె పెళ్లి విషయం ప్రస్తావనకు రావటం విశేషం. అయితే ఇందులో నిజమెంతో తెలియాల్సి ఉంది..

## ఈ కాన్సెప్ట్‌తో ఇప్పటివరకూ ఏ సినిమా రాలేదు...

యంగ్ టాలెంటెడ్ సుహాస్ హీరోగా రూపొందిన యూనిక్ సస్పెన్స్ థ్రిల్లర్ 'ప్రసన్న వదనం'. స్టార్ డైరెక్టర్ సుకుమార్ వద్ద అసోసియేట్‌గా పనిచేసిన అర్జున్ వై.కె దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని జెఎస్ మణికంఠ, టిఆర్ ప్రసాద్‌రెడ్డి నిర్మిస్తున్నారు. పాయల్ రాధాకృష్ణ, రాశిసింగ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. మే3న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలో నిర్మాత జెఎస్ మణికంఠ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. కలర్‌ఫొటో, ఫ్యామిలీ డ్రామా చిత్రాలకు సహ నిర్మాతగా పనిచేశాను. ఓ స్నేహితుడి ద్వారా ప్రసన్న వదనం కథ నా దగ్గరకు వచ్చింది. ఈచిత్ర దర్శకుడు అర్జున్, సుకుమార్ గారి వద్ద పనిచేశారు. అర్జున్ చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. సుహాస్‌కి విన్పిస్తే ఆయనకు కూడ నచ్చింది. అలా ప్రాజెక్టు మొదలైంది. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇచ్చేలా సినిమా చేశాం. నిర్మాణంలోఅన్ని జాగ్రత్తలు తీసుకున్నాం. బిజినెస్ పరంగా లాభాల్లో ఉన్నాం. మైత్రీ, హోంబలే లాంటి పెద్ద సంస్థలు ఈసినిమాను విడుదల చేయటం ఆనందంగా ఉంది. అర్జున్ చెప్పిన కథ చాలా ఎక్సయిటింగ్‌గా అన్పించింది.. సుహాస్‌కి యూనిక్ కాన్సెప్ట్. కథలు భలే నప్పుతాయి.. ఈసినిమా ఫేస్ బ్లైండ్‌నెస్ కాన్సెప్ట్‌తో వస్తుంది. ఇలాంటి కాన్సెప్ట్ ఇండియన్ సినిమాలో ఇప్పటివరకూ రాలేదు. ఇది అన్నివర్గాల ప్రేక్షకులను అలరించేలా ఉంటుంది. చివరి వరకు సర్‌ప్రైజ్ అయ్యే కంటెంట్ ఉంటుంది. తమిళం నుంచి ఓ పెద్ద ఆఫర్ వచ్చింది. డబ్బింగ్ చేయాలా? రీమేక్ చేయాలా? అనేది చర్చిస్తున్నాం. అర్జున్ అద్భుతమైన వర్క్‌చేశాడు. కథను చాలా పకడ్బందీగా రాశారు.. దాని కోసం చాలా కసరత్తులు చేశాడు.



# 'బ్రహ్మచారి' రిలీజ్ డేట్ విశేషాలు



అద్వితీయ ఎంటర్‌టైనర్స్ బ్యానర్‌పై రాంభూపాల్‌రెడ్డి నిర్మాతగా ఎన్నో చిన్నచిత్రాలకు పనిచేసిన నర్సింగ్ దర్శకుడిగా పరిచయం అవుతూ, తెరకెక్కిస్తున్న చిత్రం బ్రహ్మచారి.. తెలంగాణ యాసలో వస్తున్న పర్ఫెక్ట్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈసినిమా రూపొందింది. యూట్యూబ్‌లో షార్ట్ ఫిల్మ్స్ చేసే మల్లేశం హీరోగా నటించిన ఈచిత్రం మే10న థియేటర్లలో విడుదల కానుంది.. ఈసందర్భంగా యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌నునిర్వహించారు.. ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన కార్యక్రమంలో దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొనానరు. కార్యక్రమంలో తుమ్మలపల్లి రామసత్యనారాయణ, తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ్, సీనియర్ డైరెక్టర్ చంద్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు. వీరశంకర్ మాట్లాడుతూ, ఈచిత్రం ట్రైలర్‌లో మంచి టైమింగ్ ఉందన్నారు.

# 'తిండిబోతు దెయ్యం' ప్రారంభం



నూతన చిత్ర నిర్మాణ సంస్థ శ్రీ శౌర్య క్రియేషన్స్ తన ప్రొడక్షన్ నెం.1గా 'తిండిబోతు దెయ్యం' అనే చిత్రాన్ని పూజా కార్యక్రమాలో ప్రారంభించింది.. నరసింహ దోదాసు, మోనికా సమ త్తార్, తన్నీరు వాసవి హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రాన్ని తన స్వీయ దర్శకత్వంలో నరసింహ బోదాసు తెరకెక్కిస్తున్నారు. ఈచిత్రానికి సంబంధించి మంగళవారం ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు నంది అవార్డు గ్రహీత రేలంగి నరసింహారావు క్లాప్ ఇవ్వగా, నిర్మాత శిరీష నరసింహ బోదాసు కెమెరా స్విచ్చాన్ చేశార. రేలంగి నరసింహారావు మాట్లాడుతూ,కామెడీ అనేది ఎవర్‌గ్రీన్ అంశమే అన్నారు. చలనచిత్ర పరిశ్రమలో కామెడీకి తిరుగులేదనానరు. ఈచిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. నిర్మాత, దర్శకుడు, హీరో నరసింహ బోదాసు మాట్లాడుతూ, మంచి చిత్రాలను ఇండస్ట్రీకి అందించాలని తమ సంస్థను ప్రారంభించినట్టు తెలిపారు..

## చెలి

# ఇంట్లో ఈగల బెడదా?



వేసవికాలం ఇంట్లో ఈగల బెడద మొదలవుతుంది. డైనింగ్ టేబుల్, వంటగట్టు మీద, గచ్చుపైనా, పెంపుడు జంతువుల చుట్టూ వాలి ఇబ్బంది పెడుతుంటాయి. దీనినుంచి బయట పడాలంటే ఈ కింది చిట్కాలను పాటించేయండి.

రెండు నిమ్మ చెక్కలను లీటరు వేడినీటిలో వేసి మరిగించాలి. ఆపై దానికి కొన్ని చుక్కల రోజ్‌మేరీ నూనెను కలిపి ఒక స్ప్రేబాటిల్లో పోసుకోవాలి. ఈగలు ఉన్నచోట చల్లితే సరి సమస్య పోవడమే కాదు పరిమళాలూ వెదజల్లుతాయి.

- కప్పు నీటికి, రెండుకప్పుల వెనిగర్, అరకప్పు నిమ్మరసం కలిపి ఇంట్లోనే ఈగల మందునూ తయారు చేసుకోవచ్చు.
- వచ్చేవి వేసవి సెలవులు. చిన్నపిల్లలు ఉంటే ఆహారపదార్థాలు కింద పడకుండా తినరు. సోఫా, కార్పెట్లు ఇలా ఎక్కడబడితే అక్కడ పడేస్తారు. వీటిని శుభ్రం చేయడమూ కష్టమే. ఇలాంటప్పుడు వంటసోడాను వీటిపై చల్లి మందపాటి బ్రష్‌తో రుద్ది, కొద్దిసేపయ్యాక దులిపేయాలి. దీంతో కంటికి కనిపించని ఈగల గుడ్లు కూడా తొలగిపోతాయి. □

# అటుకులతో జంతికలు

కావాల్సినవి : బియ్యప్పిండి, అటుకులు-కప్పు చొప్పున, కారం-టీస్పూన్, నువ్వులు-రెండు టీస్పూన్లు, వాము-టీస్పూన్, పసుపు-చిటికెడు, ఉప్పు-తగినంత.

తయారీ : అటుకుల్లో నీళ్లు పోసి కాసేపు నానబెట్టి నీటిని వంచేయాలి. తర్వాత వీటిని మెత్తని పేస్టులా చేయాలి. గిన్నెలో బియ్యప్పిండి, అటుకుల పేస్టు, మిగతా పదార్థాలన్నీ వేయాలి. కొద్దిగా నీళ్లు పోస్తూ ఈ మిశ్రమాన్ని ముద్దలా కలపాలి. జంతికల గొట్టంలో కాస్త నూనె రాసి, పిండి మిశ్రమాన్ని పెట్టాలి. కడాయిలో నూనె పోసి వేడి చేసి జంతికలు వేయాలి. వీటిని మధ్యస్థంగా ఉండే మంట మీద రెండు వైపులా వేయించి తీయాలి. కొన్ని జంతికలను సన్నగా, మరికొన్నింటిని కాస్త లావుగానూ వేసుకోవచ్చు. □



# అమ్మాయిలు చేయలేని పని లేదు ..

**ఎసి గదుల్లో కొలువులు, బ్రాండెడ్ దుస్తులూ, డిజిటల్ గ్యాడ్జెట్లూ, వారాంతాల్లో విహారయాత్రలు.. ఇదే మా స్టైల్ అంటోంది ఈ తరం. కానీ, హైదరాబాద్‌కి చెందిన బండి గాయత్రి..మాత్రం బిందాస్‌గా గడిపే ఉద్యోగాన్ని కాదనుకుని.. మగవాళ్లు సైతం కష్టంగా భావించే భూగర్భ గనిలో కొలువుని ఎంచుకుంది. 114 ఏళ్ల టాటా స్టీల్ చరిత్రలో ఈ అవకాశాన్ని దక్కించుకున్న మొదటి మహిళగా గుర్తింపు పొందింది.**

ఏ పని చేసినా నాదైన ప్రత్యేకత ఉండాలనుకోవడం చిన్నప్పటి నుంచీ అలవాటు. అందుకే సంప్రదాయ చదువునీ, కొలువుల్నీ వద్దనుకున్నా నాన్న కెప్టెన్ బండి వేణు సైన్యంలో పనిచేసి పదవీ విరమణ తీసుకున్నారు. అమ్మ తారక జెపి మోర్గాన్ అండ్ ఛేజ్‌లో వైస్ ప్రెసిడెంట్. అక్క ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ రంగంలో స్థిరపడింది. ఫిజిక్స్, మ్యాథ్స్‌పై ఉన్న ఇష్టంతో నేను డేటా సైన్స్‌లో నైపుణ్యం సాధించా. పలు హ్యాక్‌థాన్‌లలో బహుమతులెన్నో అందుకున్నా. ఈ రంగంలో పలు ఉద్యోగావకాశాలు వచ్చాయి. కానీ, నా లక్ష్యం ఇది కాదు.


**కాలు విరిగినా పరీక్ష రాసి...** చిన్నప్పటి నుంచీ ఏది పాడైనా మరమ్మతులు చేసేదాన్ని. అది చూసి అమ్మ.. నువ్వు పెద్దయ్యాక మెకానికల్ ఇంజినీర్‌వి అవుతావు అనేది. కానీ, అందరి అంచనాలకూ దూరంగా నేను మైనింగ్ ఇంజనీరింగ్‌లో కెరియర్‌ని వెతుక్కున్నా. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ప్లస్ టూ వరకు చదివా. దాంతో పాటు క్రీడలూ, సాంస్కృతిక విభాగాల్లోనూ నన్ను నేను నిరూపించుకోవాలని తపన పడేదాన్ని. లాన్‌టెన్నిస్‌తో పాటు కర్ణాటక సంగీతంలోనూ పట్టు సాధించా. పన్నెండు తరవాత ఉన్నత చదువులకోసం పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యే సమయంలో అనారోగ్యం వెంటాడింది. దాంతో ఇంట్లోనే ఉండి సొంతంగా ప్రిపేరయ్యా. తీరా జెఇఇ పరీక్ష రాసే సమయానికి కాలు విరిగింది. అయినా సరే, బాధని పంటిబిగువున భరిస్తూ పరీక్షకు హాజరవ్వాలని నిర్ణయించుకున్నా. నా కష్టం వృథాపోలేదు. మంచి ర్యాంకు సాధించి వారనాసిలోని ఐఐటి బిహెచ్‌యులో మైనింగ్ ఇంజినీరింగ్ చేరా. అక్కడా అమ్మాయిల సంఖ్య తక్కువే. తరచూ అక్కడి అధ్యాపకులు మీరీ చదువుతో భవిష్యత్తులో విదేశాలకు వెళ్లి జాబ్‌లు చేస్తారని అనేవారు. కానీ, నేనందుకు విరుద్ధమని చెప్పాలనుకునేదాన్ని. మాటలతో కంటే దాన్ని ఆచారణలో పెట్టి చూపించాలని నిర్ణయించుకున్నా. ఐఐటి ఐఎస్‌ఎమ్ ధన్‌బాద్ నుంచి ప్రతిష్ఠాత్మక చాణక్య టెక్స్‌మిన్ ఫెలోషిప్ దక్కించుకున్నా. ఇది మైనింగ్‌లో హైపర్ స్పెక్టల్ ఇమేజెస్‌పై పరిశోధన చేసే దిశగా నన్ను నడిపించింది.



**వింటారో లేదోనని భయపడ్డా...** ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో చదివిన వారంతా ఎసి గదుల్లో ఉద్యోగం చేస్తుంటే నువ్వెందుకు మైనింగ్ ఇంజినీరింగ్‌లోకి అడుగు పెట్టావని చాలామంది అడుగుతూ ఉంటారు. కష్టానికి భయపడితే. ఎదగలేం. దేశ భవిష్యత్తునీ ఊహించలేం. అమ్మాయిలు అరుదుగా ఉన్న రంగాల్లో ఇదీ ఒకటని తెలిసి ముందడుగు వేశా. బిటెక్ అయ్యాక టాటా స్టీల్‌లో ఉద్యోగంలో చేరా. మొదట ఆరునెలలు నోవాముండీలోని ఓపెన్ కాస్ట్ మెటల్ మైన్స్‌లో పనిచేశా. తరవాత ఝరియాలోని అండర్‌గ్రౌండ్ కోల్ మైన్స్‌లో పనిచేసే అవకాశం లభించింది. అయితే, ఆడపిల్ల భూగర్భ గనిలో పనిచేయచడం కష్టమేమో అన్న మాటలు చెవిన పడినా నేను మాత్రం వెనక్కి తగ్గలేదు. గత 114 ఏళ్లలో ఒక్క మహిళా ఇంజినీరూ అక్కడ పనిచేయలేదనీ, నేనే మొదటి దాన్నీ సంస్థ ప్రకటించడం భలే సంతోషంగా అనిపించింది..

**అంత సులువేం కాదు ...** మైనింగ్ ఉద్యోగం అంత సులువేం కాదు. భూగర్భగనిలో 500 మీటర్ల లోతులో పనిచేయాలి. చిమ్మ చీకటి. ఏ పై కప్పు ఎప్పుడు కూలుతుందో తెలియదు. పైగా ఝరియా మైన్స్‌లో గ్యాస్ ఆవరించి ఉండటం వల్ల లోనికి డిజిటల్ పరికరాలు కానీ, ఫోన్లూ, వాచ్‌లు వంటివేవీ తీసుకెళ్లడానికి లేదు. ఇక్కడ అత్యధిక ఉష్ణోగ్రతలతోపాటు 90-100 శాతం హ్యూమిడిటీ ఉంటుంది. ఇలాంటి చోట రోజంతా నడుస్తూనే విధులు నిర్వర్తించాలి. కొన్నిసార్లు బరువుల్నీ మోయాలి. దేనికీ వెనుకాడని తత్వమే నన్ను ధైర్యంగా ముందడుగు వేసేలా చేసింది. అయినా కొత్తల్లో ఆస్తమా, గాయాలు.. మరెన్నో అనారోగ్యాలు ఇబ్బంది పెట్టాయి. వీటన్నింటినీ గుర్తించి శారీరకంగానూ దృఢత్వాన్ని పెంచుకుంటూ, అన్ని సమస్యలూ సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్తున్నా. ఆరంభంలో 300 మందిలో ఒకరిగా పనిచేయడం మొదలుపెట్టిన నేను.. ఇప్పుడు 1000 మంది పనిచేస్తోన్న కీలక విభాగంలో కొన్ని బాధ్యతలు తీసుకున్నా ముఖ్యంగా గనిలోని వస్తువుల రవాణా, నట్రాక్స్ లైన్, షాఫ్ట్ డ్రెస్సింగ్ వంటివాటిని చూసే కొద్ది మందిలో నేనొకదాన్ని. నా స్నేహితుల్లా నేను ఎసి గదుల్లో పనిచేయకపోయినా.. సామాజిక మాధ్యమాల్లో గడిపేయలేకపోయినా సంతృప్తిగా పనిచేయ గలుగుతున్నా. అమ్మాయిలు చేయలేని పనులంటూ ప్రత్యేకంగా ఏమీ ఉండవు. ఇష్టంగా చేసే పని ఏదైనా కష్టమనిపించదు. ఇందుకు నేనే ఉదాహరణ. □

# అంధ పరంపర



ఒకసారి కంచి పరమాచార్య అనుకరణ గురించి మాట్లాడుతూ మీకో కథ చెబుతాను. సంపూర్ణ చంద్రగ్రహణ సమయంలో ఒక సాధువు నదీస్నానం చేసేందుకు వచ్చాడు. జనం ఎక్కువగా ఉన్నందున నా చేతిలోని రాగి కమండలం ఒడ్డున ఉంచితే ఎవరైనా పట్టుకుపోవచ్చు. పోనీ చేతిలోనే ఉంచుకుని నీళ్లలోకి దిగితే ప్రవాహ వేగానికి కొట్టుకుపోవచ్చు అనుకుని, జనరద్దీ లేని చోటుకు వెళ్లి.. ఇసుక తవ్వి, కమండలాన్ని గోతిలో ఉంచాడు. గురునత కోసం ఇసుకను లింగాకృతిలో కుప్పగా అమర్చి. ఇక పదిలం అనుకునానడు తిరిగి ఇవతికి వచ్చి స్నానం చేశాడు. సాధువు ఇసుకతో లింగాకృతి చేయం గమనించిన ఓ వ్యక్తి గ్రహణం రోజున సాధువు, సైకత లింగాన్ని చేశారంటే అదెంతో పుణ్యప్రదం అన్నమాట అనుకున్నాడు. అతడు కూడా మరో ఇసుక లింగం చేసి వెళ్లాడు. అది చూసి అంధ పరంపరగా ఇంకొకరు. మరొకరు సైకత లింగాలను చేశారు. స్నానం ముగించి వచ్చిన సాధువుకు అసంఖ్యాకంగా ఇసుక లింగాలు కనిపించి ఆశ్చర్యపోయాడు. లోకులు చాలా స్నానం ముగించి వచ్చిన సాధువుకు అసంఖ్యా కంగా ఇసుక లింగాలు కనిపించి ఆశ్యర్చపోయాడు. లోకులు చాలా సంద ర్భాల్లో ఎదుటివారు ఎందుకు చేశారనే విచక్షణ లేకుండా అనాలోచితంగా అనుకరి స్తుంటారు. మన ఎవరు? ఈ లోకానికి ఎందుకొచ్చాం? ఏం చేయాలి? జీవిత పరమార్థం ఏమిటి అనే విషయాల పట్ల ద్యాస ఉండాలి. అంతే గానీ ఆచారం, విశ్వాసం పేరుతో అనాలోచితంగా దేన్నీ అనుకరించ కూడదు. ఏది ముక్తం, ఏది అయుక్తం అనే విచక్షణతో చేయాలి అంటూ వివరించారు. □

# బఫే ల్యాడర్

కొన్నిసార్లు బంధు మిత్రులను పిలిచి విందు ఇస్తుంటాం. అలాంటప్పుడు. కూర, చారు, పచ్చడి, రసం.. ఇలా ఒక్కో పాత్రనూ విడివిడిగా తెచ్చే బదులు.. అన్నీ ఒక స్టాండ్‌లో ఉన్నాయనుకోండి. వీలుగా ఉంటుంది కదూ! ఈ ఆలోచనతో రూపొందించే 'బఫే ల్యాడర్'. ఇందులో అన్నం, కూరలే కాదండోయ్. పండ్లు, స్వీట్లు, డ్రైఫ్రూట్స్ ఇలా వేటినైనా అమర్చవచ్చు. అదివ్వు, ఇదివ్వు.. అంటూ ఎవరూ, ఎవర్నీ అడగాల్సిన అవసరం లేకుండా.. ఈ స్టాండ్‌లో ఉంచామంటే ఎంచక్కా అందరూ కలిసి ఆనందంగా ఆరగించవచ్చు.

# ఎండకి స్క్రీన్ వేసేద్దాం !

**చర్మ సంరక్షణ కోసం ఏవేవో క్రీములు వాడుతుంటాం. ఏ కాలమైనా సన్‌స్క్రీన్ రాయమంటే మాత్రం అబ్బా..**

మావల్లకాదు అనేస్తారు చాలామంది. అసలే ఎండాకాలం. అది ముఖాన్ని మరింత జిడ్డు చేస్తుందని కొందరంటే.. పొరలుగా ఊడొస్తుంది, తెల్ల మచ్చల్లా కనిపిస్తుంది. అంటూ కారణాలు చెప్పేవారు మరికొందరు. కానీ చర్మ ఆరోగ్యానికి ఇది తప్పనిసరి అని తెలుసా? ముప్ఫైల్లోనే ముడతలు, గీతలు వగైరా ముఖంపైకి చేరి, అసలు వయసు కంటే పెద్ద కనిపిస్తున్నారా? ఎండ చలవే ఇదని తెలుసా? ముడతలు, వృద్ధాప్యఛాయలకు 90 శాతం కారణం ఎండేనట. పైగా వేసవిలో వేడే కాదు. అతినీలలోహిత కిరణాల తాకిడీ ఎక్కువే. ఇవి చర్మకణాలను దెబ్బతీస్తాయి. దానినన అరికట్టాలంటే సన్‌స్క్రీన్ రాయాల్సిందే !

- చర్మం ఆరోగ్యంగా నిగనిగలాడాలంటే ఎలాస్టిన్, కొల్లాజెన్ వంటి న్యూట్రియంట్లు తప్పనిసరి. ఎండ ప్రభావం వీటి విడుదలలో ఆటంకాలను కలుగజేస్తుంది. కొద్దిసేపు ఎండకి ఏమవుతుందిలే అనుకున్నా.. అది చేసే నష్టం ఇంతా అంతా కాదు. అదే సన్‌స్క్రీన్ లోషన్ వాడితే, అది రక్షణ పొరగా ఏర్పడి, ఈ హాని నుంచి కాపాడుతుంది.
- . కాసేపు అలా బయటకు వెళ్లి వస్తే చాలు. ముఖం ఎర్రబడటం, దద్దుర్లు, మంట వగైరా పలకరిస్తాయి కదూ! వీటి నుంచీ సన్‌స్క్రీనే రక్షణ. ఇవేం అంత ప్రమాదం. కొద్దిసేపట్లో తిరిగి అంతా చక్కబడుతుందిగా అని తేలిగ్గా తీసుకోవద్దు. దీనివల్ల చర్మ క్యాన్సర్ ప్రమాదమూ ఉంది.
- నల్లబడొద్దనేగా రాసుకునేది! నా చర్మమెలాగూ నలుపే. ఇక అవసరమేముంటుంది అని వాదించేవారికీ లోటు లేదు. లేత వర్ణం చర్మం వారికి ఎక్కువ సమస్య అన్నది వాస్తవమే! కానీ డార్క్ స్కిన్ వారికీ యాక్నే, వృద్ధాప్యఛాయలతోపాటు క్యాన్సర్‌కీ దారితీయొచ్చు కాబట్టి, నిర్లక్ష్యం వద్దు. □






# ఆంధ్రప్రదేశ్ ఎన్నికల బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులు

| అసెంబ్లీ నియోజకవర్గం | వైసీపీ | తెలుగుదేశం కూటమి | కాంగ్రెస్ |
|---|---|---|---|
| | | శ్రీకాకుళం జిల్లా | |
| ఇచ్ఛాపురం | పిరియా విజయం | బెందాళం అశోక్ | ఎం. చక్రవర్తి రెడ్డి |
| పలాస | సిదిరి అప్పలరాజు | గౌతు శిరీష | ఎం. త్రినాథ్ బాబు |
| టెక్కలి | దువ్వాడ శ్రీనివాస్ | కె. అచ్చెన్నాయుడు | కిల్లి కృపారాణి |
| పాతపట్నం | రెడ్డి శాంతి | మామిడి గోవిందరావు | కె. వెంకట్రావు |
| శ్రీకాకుళం | ధర్మాన ప్రసాదరావు | గొండు శంకర్ | పి. నాగభూషణ్‌రావు |
| ఆముదాలవలస | తమ్మినేని సీతారాం | కూన రవికుమార్ | ఎన్ అన్నాజీరావు |
| ఎచ్చెర్ల | జి కిరణ్‌కుమార్ | ఎన్ ఈశ్వరరావు(బిజెపి) | కే. మల్లేశ్వరరావు |
| నరసన్నపేట | ధర్మాన కృష్ణదాస్ | బి. రమణమూర్తి | ఎం. నరసింహమూర్తి |
| రాజాం | టి. రాజేష్ | కె. మురళీమనోహర్ | రాజవర్ధన్ |
| పాలకొండ | వి. కళాభారతి | ఎన్. జయకృష్ణ(జెఎస్‌పి) | వి. చంటిబాబు |
| | | విజయనగరం జిల్లా | |
| కురుపాం | పుష్పవాణిశ్రీ | బి. జగదీశ్వరి | ఎం. రమణ(సిపిఎం) |
| పార్వతీపురం | ఎ. జోగారావు | విజయచంద్ర | బత్తిన మోహన్‌రావు |
| సాలూరు | పి. రాజన్నదొర | జి. సంధ్యారాణి | ఎం. మోహన్‌రావు |
| బొబ్బిలి | చిన అప్పలనాయుడు | రంగారావు | ఎం. పుష్పారావు |
| చీపురుపల్లి | బొత్స సత్యనారాయణ | కిమిడి కళావెంకట్రావు | ఎం. విద్యాసాగర్ |
| గజపతినగరం | బొత్స అప్పలనర్సయ్య | కే. శ్రీనివాస్ | డి. శ్రీనివాస్ |
| నెల్లిమర్ల | బి. అప్పలనాయుడు | నాగమాధవి (జెఎస్‌పి) | రమేష్‌కుమార్ |
| విజయనగరం | కే. వీరభద్రస్వామి | ఎ. విజయలక్ష్మి | ఎస్. సతీష్‌కుమార్ |
| ఎస్ కోట | కె. శ్రీనివాసరావు | కె లలిత కుమారి | గెదెల తిరుపతి |
| | | విశాఖపట్నంజిల్లా | |
| భీమిలి | ముత్తంశెట్టిశ్రీనివాసరావు | గంటా శ్రీనివాసరావు | ఎవి ధర్మరాజు |
| విశాఖ ఈస్ట్ | ఎంవివిసత్యనారాయణ | వి. రామకృష్ణబాబు | గుత్తుల శ్రీనివాసరావు |
| విశాఖ సౌత్ | వి. గణేష్‌కుమార్ | వంశీకృష్ణ (జెఎస్‌పి) | వి. సంతోష్ |
| విశాఖ నార్త్ | కేకే రాజు | విష్ణుకుమార్‌రాజు(జెఎస్‌పి) | ఎల్. రామారావు |
| విశాఖ వెస్ట్ | ఆదారి ఆనంద్ | పీజీవిఆర్ నాయుడు | అత్తిలి విమల (సిపిఐ) |
| గాజువాక | గుడివాడ అమర్నాథ్ | పి. శ్రీనివాసరావు | ఎం. జగ్గునాయుడు(సిపిఎం) |
| చోడవరం | కరణం ధర్మశ్రీ | కేఎస్ఎన్ఎస్ రాజు | జగత్ శ్రీనివాస్ |
| మాడుగుల | అనురాధ | బి. సత్యనారాయణమూర్తి | బిబిఎస్ శ్రీనివాసరావు |
| అరకు | మత్స్యలింగం | పాంగిరాజారావు (బిజెపి) | శెట్టి గంగాధరస్వామి |
| పాడేరు | ఎం. విశ్వేశ్వరరావు | గిడ్డి ఈశ్వరి | ఎస్. బుల్లిబాబు |
| అనకాపల్లి | ఎం. భరత్‌కుమార్ | కె. రామకృష్ణ(జెఎస్‌పి) | ఇ. గంగాధరరావు |
| పెందుర్తి | ఎ. అదీప్ రాజు | పంచకర్ల రమేష్ | పి. భగత్ |
| యలమంచిలి | యు. రమణమూర్తిరాజు | విజయ్‌కుమార్(జెఎస్‌పి) | నరసింగరావు |
| పాయకరావుపేట | కే. జోగులు | వి. అనిత | బోని తాతారావు |
| నర్సీపట్నం | పి. ఉమాశంకర్‌గణేష్ | సిహెచ్ అయ్యన్నపాత్రుడు | ఆర్. శ్రీరామమూర్తి |
| | | తూర్పుగోదావరి జిల్లా | |
| తుని | దాడిశెట్టి రాజా | యనమల దివ్య | జి. శ్రీనివాసరావు |
| ప్రత్తిపాడు | వరుపుల సుబ్బారావు | వరుపుల రత్నప్రభ | ఎన్‌వివి సత్యనారాయణ |
| పిఠాపురం | వంగా గీత | పవన్ కల్యాణ్ (జనసేన) | ఎం. సత్యానందరావు |
| కాకినాడ రూరల్ | కురసాల కన్నబాబు | పంతం నానాజీ (జెఎస్‌పి) | పిల్లి సత్యలక్ష్మి |
| పెద్దాపురం | దువ్వూరి దొరబాబు | నిమ్మకాయల చినరాజప్ప | టి. దొరబాబు |
| అనపర్తి | పత్తిసూర్యనారాయణరెడ్డి | ఎన్. రామకృష్ణారెడ్డి(బిజెపి) | శ్రీనివాసరావు |
| కాకినాడ సిటీ | ద్వారంపూడిచంద్రశేఖర్‌రెడ్డి | వి. వెంకటేశ్వరరావు | నూకరాజు |
| రామచంద్రపురం | పిల్లి సూర్యప్రకాశ్ | వాసంశెట్టి సుభాష్ | కోట శ్రీనివాసరావు |
| ముమ్మిడివరం | పి. వెంకటసతీష్ కుమార్ | దాట్ల సుబ్బరాజు | పి. ధర్మారావు |
| అమలాపురం | పినిపె విశ్వరూప్ | ఎ. ఆనందరావు | ఎ. సుభాషిణి |
| రాజోలు | గొల్లపల్లి సూర్యారావు | దేవ వరప్రసాద్(జెఎస్‌పి) | ఎన్. ప్రసన్నకుమార్ |
| పి గన్నవరం | వి. వేణుగోపాల్ | సత్యనారాయణ(జెఎస్‌పి) | కొండేటి చిట్టిబాబు |
| కొత్తపేట | చిర్ల జగ్గారెడ్డి | బండారు సత్యానందరావు | రైతు ఈశ్వరరావు |
| మండపేట | తోట త్రిమూర్తులు | వి. జోగేశ్వరరావు | కే. ప్రభాకర్‌రావు |
| రాజానగరం | జక్కంపూడి రాజా | బి. బలరామకృష్ణ(జెఎస్‌పి) | ఎం. వెంకటశ్రీనివాస్ |
| రాజమండ్రి సిటీ | మార్గాని భరత్ | ఆదిరెడ్డి వాసు | బోడా వెంకట్ |
| రాజమండ్రి రూరల్ | సిహెచ్ వేణుగోపాల కృష్ణ | గోరంట్ల బుచ్చయ్యచౌదరి | బి. మురళీధర్ |
| రంపచోడవరం | ఎన్. ధనలక్ష్మి | మిరియాల శిరీష | లోతా రామారావు(సిపిఎం) |
| | | పశ్చిమగోదావరి జిల్లా | |
| కొవ్వూరు | తలారి వెంకట్రావు | ముప్పిడి వెంకటేశ్వరరావు | అరుణకుమార్ |
| నిడదవోలు | జి. శ్రీనివాసనాయుడు | కందుల దుర్గేష్(జెఎస్‌పి) | పెద్దిరెడ్డి సుబ్బారావు |
| ఆచంట | సిహెచ్. శ్రీరంగనాథరాజు | పితానిసత్యనారాయణ | ఎన్‌వి సత్యనారాయణ |
| పాలకొల్లు | జి. శ్రీహరి గోపాలరావు | నిమ్మల రామానాయుడు | కే అర్జునరావు |
| నరసాపురం | ఎం. ప్రసాదరావు | బొమ్మిడినాయకర్(జెఎస్‌పి) | కె. ఉదయ భాస్కర్ |
| భీమవరం | గ్రంధి శ్రీనివాస్ | పి. ఆంజనేయులు(జెఎస్‌పి) | ఆంకం సీతారాము |
| ఉండి | నరసింహరాజు | రఘురామ కృష్ణంరాజు | గోపాలకృష్ణమ్ |
| తణుకు | కారుమూరి నాగేశ్వరరావు | ఎ. రాధాకృష్ణ | కదిలి రామారావు |
| తాడేపల్లిగూడెం | కొట్టు సత్యనారాయణ | బి. శ్రీనివాస్(జెఎస్‌పి) | ఎం. శేఖర్ |
| ఉంగుటూరు | పుప్పాల శ్రీనివాసరావు | పి. ధర్మరాజు (జెఎస్‌పి) | పి. హరికుమారరాజు |
| దెందులూరు | అబ్బయ్యచౌదరి | చింతమనేని ప్రభాకర్ | ఆలపాటి నరసింహమూర్తి |
| ఏలూరు | ఆళ్ల కృష్ణ శ్రీనివాస్ | బి. రాధాకృష్ణ | బి. వెంకటేశ్వరరావు |
| గోపాలపురం | తానేటి వనిత | మద్దిపాటి వెంకటరాజు | ఎస్. మార్లిన్ లూథర్ |
| పోలవరం | రాజ్యలక్ష్మి | చిర్రి బాలరాజు(జెఎస్‌పి) | దువ్వెల సృజన |
| చింతలపూడి | కంభం విజయరాజు | ఎస్ రోషన్‌కుమార్ | విఆర్ ఎలీజా |
| | | కృష్ణాజిల్లా | |
| తిరువూరు | ఎన్. స్వామిదాస్ | కే శ్రీనివాసరావు | తాంతియా కుమార్ |
| నూజివీడు | ఎంవివి అప్పారావు | కొలను పార్థసారథి | మరిదు కృష్ణ |
| గన్నవరం | వల్లభనేని వంశీమోహన్ | యార్లగడ్డ వెంకట్రావు | కే. వెంకటేశ్వరరావు సిపిఎం |
| గుడివాడ | కొడాలి వెంకటేశ్వరరావు | వెనిగండ్ల రాము | వడ్డాది గోవిందరావు |
| కైకలూరు | దూలం నాగేశ్వరరావు | కామినేని శ్రీనివాస్(బిజెపి) | బొడ్డు నోబెల్ |
| పెడన | ఉప్పాల రాము | కాగిత కృష్ణప్రసాద్ | శొంఠి నాగరాజు |
| మచిలీపట్నం | పేర్ని కృష్ణకుమార్ | కొల్లు రవీంద్ర | అబ్దుల్ మతీన్ |
| అవనిగడ్డ | సింహాద్రి రమేష్‌బాబు | ఎం. బుద్ధప్రసాద్(జెఎస్‌పి) | ఎ. శ్రీరామమూర్తి |
| పామర్రు | కె. అనిల్‌కుమార్ | వర్ల కుమార్‌రాజా | డివై దాస్ |
| పెనుమలూరు | జోగి రమేష్ | బోడె ప్రసాద్ | ఎ. సుబ్రహ్మణ్యం |
| విజయవాడ వెస్ట్ | షేక్ ఆసీఫ్ | సుజనా చౌదరి | జి. కోటేశ్వరరావు |
| విజయవాడ సెంట్రల్ | వెల్లంపల్లి శ్రీనివాస్ | బొండా ఉమ | సిహెచ్ బాబూరావు |
| విజయవాడ ఈస్ట్ | దేవినేని అవినాశ్ | గద్దె రామ్మోహన్‌రావు | పి. నాంచారయ్య |
| మైలవరం | తిరుపతిరావు | వసంత కృష్ణప్రసాద్ | బొర్రా కిరణ్ |
| నందిగామ | ఎం. జగన్మోహన్‌రావు | తంగిరాల సౌమ్య | మందా వజ్రయ్య |
| జగ్గయ్యపేట | సామినేని ఉదయభాను | శ్రీరామ్ రాజగోపాల్ | కర్నాటి అప్పారావు |
| | | గుంటూరు జిల్లా | |
| మంగళగిరి | మురుగుడు లావణ్య | నారా లోకేష్ | జొన్నా శివశంకర్ (సిపిఎం) |
| పొన్నూరు | అంబటి మురళీకృష్ణ | ధూళిపాళ్ల నరేంద్ర | జక్కా రవీంద్రనాథ్ |
| వేమూరు | వి. అశోక్‌బాబు | నక్కా ఆనంద బాబు | బి. సుబ్బారావు |
| రేపల్లె | ఈపూరు గణేష్ | అనగాని సత్యప్రసాద్ | ఎం. శ్రీనివాసరావు |
| తెనాలి | అన్నాబత్తుని శివకుమార్ | ఎన్. మనోహర్(జెఎస్‌పి) | చందు సాంభశివుడు |
| బాపట్ల | కోన రఘుపతి | వి. నరేంద్ర వర్మ | గంటా అంజిబాబు |
| ప్రత్తిపాడు | బి. కిరణ్‌కుమార్ | బి. రామాంజనేయులు | కే. వినయ్‌కుమార్ |
| గుంటూరు వెస్ట్ | విడుదల రజని | పి. మాధవి | ఆర్ జాన్‌బాబు |
| గుంటూరు ఈస్ట్ | నూర్ ఫాతిమా | మహ్మద్ నజీర్ | షేక్ మస్తాన్ వలీ |
| చిలకలూరిపేట | మనోహర్‌నాయుడు | ప్రత్తిపాటి పుల్లారావు | ఎం. రాధాకృష్ణ |
| నరసరావుపేట | గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి | పి. అరవిందబాబు | షేక్ మహబూబ్‌బాష |
| సత్తెనపల్లి | అంబటి రాంబాబు | కన్నా లక్ష్మీనారాయణ | చుక్కా చంద్రపాల్ |
| వినుకొండ | బి. బ్రహ్మనాయుడు | జీవీ ఆంజనేయులు | చెన్నా శ్రీనివాసరావు |
| గురజాల | కాసు మహేష్‌రెడ్డి | శ్రీనివాసరావు | టి. యలమందారెడ్డి |
| మాచర్ల | పిన్నెల్లి రామకృష్ణారెడ్డి | జూలకంటిబ్రహ్మానందరెడ్డి | వై. రామచంద్రారెడ్డి |
| తాడికొండ | మేకతోటి సుచరిత | తెనాలి శ్రావణ్‌కుమార్ | మంచాల సుశీల్ రాజా |
| | | ప్రకాశం జిల్లా | |
| యర్రగొండపాలెం | తాటిపర్తి చంద్రశేఖర్ | జి. ఎరిక్షన్‌బాబు | బూదాల అజిత్‌రావు |
| దర్శి | బి. శివప్రసాద్‌రెడ్డి | గొట్టిపాటి లక్ష్మి | పి. కొండారెడ్డి |
| పర్చూరు | యడం బాలాజీ | ఏలూరు సాంబశివరావు | శివశ్రీ లక్ష్మిజ్యోతి |
| అద్దంకి | పి. చిన్నహనిమిరెడ్డి | గొట్టిపాటి రవికుమార్ | ఎ. కిశోర్‌బాబు |
| చీరాల | కరణం వెంకటేష్ | ఎంఎం కొండయ్య | ఆమంచి కృష్ణప్రసాద్ |
| సంతనూతలపాడు | మేరుగ నాగార్జున | బిఎన్ విజయకుమార్ | పి. విజేశ్‌రాజ్ |
| ఒంగోలు | బాలినేని శ్రీనివాసరెడ్డి | దామచర్ల జనార్ధన్ | టి. నాగలక్ష్మి |
| కందుకూరు | బి. మధుసూదన్‌యాదవ్ | ఇంటూరి నాగేశ్వరరావు | సయ్యద్ గౌస్ మొహిద్దీన్ |
| కొండపి | ఆదిమూలపు సురేష్ | డి. శ్రీబాలవీరాంజనేయస్వామి | పసుమర్తి సుధాకర్ |
| మార్కాపురం | అన్నా రాంబాబు | కందుల నారాయణరెడ్డి | సయ్యద్ జావేద్ అన్వర్ |
| గిద్దలూరు | కుందురు నాగార్జునరెడ్డి | ఎం. అశోక్‌రెడ్డి | పి. పెద్ద రంగస్వామి |
| కలిగిరి | బినారాయణయాదవ్ | ముక్కు ఉగ్రనరసింహారెడ్డి | డి. సుబ్బారెడ్డి |
| | | నెల్లూరు జిల్లా | |
| కావలి | రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి | కావ్య కృష్ణారెడ్డి | పి కల్యాణ్ |
| ఆత్మకూరు | మేకపాటి విక్రమ్‌రెడ్డి | ఆనం రామనారాయణరెడ్డి | చెరువు శ్రీధర్‌రెడ్డి |
| కోవూరు | నల్లపరెడ్డిప్రసన్నకుమార్‌రెడ్డి | వేమిరెడ్డిప్రశాంతిరెడ్డి | ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి |
| నెల్లూరు సిటీ | మహ్మద్ ఖలీల్ అహ్మద్ | పొంగూరు నారాయణ | మూలం రమేష్ (సిపిఎం) |
| నెల్లూరు రూరల్ | ఆదాల ప్రభాకర్‌రెడ్డి | కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి | షేక్ ఫయాజ్ |
| సర్వేపల్లి | కాకాని గోవర్ధన్‌రెడ్డి | సోమిరెడ్డిచంద్రమోహన్‌రెడ్డి | పివి శ్రీకాంత్‌రెడ్డి |
| గూడూరు | మేరుగ మురళీధర్ | పాశం సునీల్‌కుమార్ | యు రామ కృష్ణారావు |
| సూళ్లూరుపేట | కలివేటి సంజీవయ్య | నెలవల విజయశ్రీ | సిహెచ్ శివ |
| వెంకటగిరి | ఎన్. రాంకుమార్‌రెడ్డి | కురుగొండ్ల రామకృష్ణ | పి. శ్రీనివాసులు |
| ఉదయగిరి | మేకపాటి రాజగోపాల్‌రెడ్డి | కాకర్ల సురేష్‌సోము | అనిల్‌కుమార్‌రెడ్డి |
| | | కడప జిల్లా | |
| బద్వేల్ | దాసరి సుధ | బొజ్జ రోశన్న (బిజెపి) | ఎన్. విజయజ్యోతి |
| రాజంపేట | ఎ. ఆమర్‌నాథ్‌రెడ్డి | బాలసుబ్రహ్మణ్యం | బి. విశ్వనాథనాయక్ |
| కడప | అంజద్ బాషా | రెడ్డప్పగారి మాధవీరెడ్డి | టికె అఫ్జల్ అలీఖాన్ |
| కోడూరు | కే. శ్రీనివాసులు | ఆరవ శ్రీధర్ | గోశాల దేవి |
| రాయచోటి | గండికోట శ్రీకాంత్‌రెడ్డి | ఎం. రాంప్రసాద్‌రెడ్డి | షేక్ అల్లాభక్ష్ |
| పులివెందుల | వైఎస్ జగన్మోహన్‌రెడ్డి | బిటెక్ రవి | ఎం. ధృవకుమార్‌రెడ్డి |
| కమలాపురం | పి. రవీంద్రనాథ్‌రెడ్డి | పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి | జి. చంద్ర |
| జమ్మలమడుగు | ఎం. సుధీర్‌రెడ్డి | ఆదినారాయణరెడ్డి(బిజెపి) | పి. బ్రహ్మానందరెడ్డి |
| ప్రొద్దుటూరు | రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి | ఎన్. వరదరాజులురెడ్డి | షేక్ అహ్మద్ నజీర్ |
| మైదుకూరు | శెట్టిపల్లి రఘురామిరెడ్డి | పుట్టా సుధాకర్‌యాదవ్ | జి. శ్రీరాములు |
| | | కర్నూలు జిల్లా | |
| ఆళ్లగడ్డ | గంగుల బిజేంద్రరెడ్డి | భూమా అఖిలప్రియ | బి. హుస్సేన్ |
| శ్రీశైలం | శిల్పా చక్రపాణిరెడ్డి | బుడ్డా రాజశేఖర్‌రెడ్డి | ఇస్మాయిల్ |
| నందికొట్కూరు | దారా సుధీర్ | గిత్తా జయసూర్య | టి ఆర్థర్ |
| కర్నూలు | ఎ. మహ్మద్ ఇంతియాజ్ | టిజి భరత్ | షేక్ జిలానీ బాషా |
| పాణ్యం | కె. రాంభూపాల్‌రెడ్డి | గౌరు చరితారెడ్డి | గౌస్ దేశాయ్ (సిపిఎం) |
| నంద్యాల | శిల్పా రవిచంద్రారెడ్డి | ఎన్ఎండి ఫరూఖ్ | షేక్ జిలానీ బాషా |
| బనగానపల్లి | కాటసాని రామిరెడ్డి | బీసీ జనార్ధన్‌రెడ్డి | జి. పుల్లయ్య |
| డోన్ | బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి | కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి | జి. మద్దిలేటి |
| పత్తికొండ | కంగాటి శ్రీదేవి | కేఈ శ్యాంబాబు | పి. రామచంద్రయ్య (సిపిఐ) |
| కొడుమూరు | ఆదిమూలపు సతీష్ | బొగ్గుల దస్తగిరి | పి. మురళీకృష్ణ |
| ఎమ్మిగనూరు | బుట్టా రేణుక | బి. జయనాగేశ్వరరెడ్డి | ఎం. ఖాశీం వలీ |
| మంత్రాలయం | ఎల్లారెడ్డిగారి నాగిరెడ్డి | రాఘవేంద్ర | మురళీకృష్ణంరాజు |
| ఆదోని | వై. సాయిప్రసాద్‌రెడ్డి | డాక్టర్ పార్థసారథి(బిజెపి) | గొల్ల రమేష్ |
| అలూరు | బి. విరూపాక్షి | వీరభద్రగౌడ్ | నవీన్‌కిశోర్ |
| | | అనంతపురం జిల్లా | |
| రాయదుర్గం | మెట్టు గోవిందరెడ్డి | కాలువ శ్రీనివాసులు | ఎంబి చిన్న అప్పయ్య |
| ఉరవకొండ | ఎల్లారెడ్డిగారి విశ్వేశ్వర్‌రెడ్డి | పయ్యావుల కేశవ్ | వై. మధుసూదన్‌రెడ్డి |
| గుంతకల్లు | వై. వెంకట్రామిరెడ్డి | గుమ్మనూరు జయరాం | కావలి ప్రభాకర్ |
| తాడిపత్రి | కేతిరెడ్డి పెద్దారెడ్డి | జేసీ అస్మిత్‌రెడ్డి | గుజ్జల నాగిరెడ్డి |
| శింగనమల | వీరాంజనేయులు | బండారు శ్రావణిశ్రీ | సాకే శైలజానాథ్ |
| అనంతపురం అర్బన్ | అనంత వెంకట్రామిరెడ్డి | దగ్గుపాటివెంకటేశ్వరప్రసాద్ | సి. జాఫర్ (సిపిఐ) |
| కళ్యాణదుర్గం | తలారి రంగయ్య | ఎ. సురేంద్రబాబు | పి. రామ్‌భూపాల్‌రెడ్డి |
| రాప్తాడు | తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి | పరిటాల సునీత | ఎ. ఆంధ్రా శంకరయ్య |
| మడకశిర | ఈర లక్కప్ప | ఎంఎస్ రాజు | కే. సుధాకర్ |
| హిందూపురం | టి నారాయణదీపిక | నందమూరి బాలకృష్ణ | ఇనయతుల్లా |
| పెనుగొండ | కేవీ ఉషశ్రీ చరణ్ | సంజీవరెడ్డిగారి కవిత | పి. నరసింహప్ప |
| పుట్టపర్తి | డి. శ్రీధర్‌రెడ్డి | పల్లె సింధూరరెడ్డి | టి. మధుసూదన్‌రెడ్డి |
| ధర్మవరం | కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి | కే. సత్యకుమార్ | ఆర్. అశ్వత్థనారాయణ |
| కదిరి | బిఎస్ మఖ్బూల్‌అహ్మద్ | కందికుంటవెంకటప్రసాద్ | కేఎస్ షాన్‌వాజ్ |
| | | చిత్తూరు జిల్లా | |
| తంబళ్లపల్లి | పెద్దిరెడ్డిద్వారకానాథ్‌రెడ్డి | డి. జయచంద్రారెడ్డి | ఎంఎస్ చంద్రశేఖర్‌రెడ్డి |
| పీలేరు | చింతల రామచంద్రారెడ్డి | నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి | బి. సోమశేఖర్‌రెడ్డి |
| మదనపల్లి | నిషార్ అహ్మద్ | షాజహాన్ బాషా | పవన్‌కుమార్‌రెడ్డి |
| పుంగనూరు | పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి | చల్లా రామచంద్రారెడ్డి | జి. మురళీమోహన్ యాదవ్ |
| చంద్రగిరి | చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి | పులివర్తి నాని | కనుపర్తి శ్రీనివాసులు |
| తిరుపతి | భూమన అభినయ్‌రెడ్డి | ఆరణి శ్రీనివాసులు | పి. మురళీ |
| శ్రీకాళహస్తి | బి. మధుసూధన్‌రెడ్డి | బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి | పి. రాకేశ్ నాయుడు |
| సత్యవీడు | మాకతోటి రాజేష్ | కోనేటి ఆదిమూలం | బి. బాబు |
| నగిరి | ఆర్‌కె రోజా | గాలి భానుప్రకాశ్ | పోచారెడ్డి రాకేశ్‌రెడ్డి |
| జిడి నెల్లూరు | కే. కృపాలక్ష్మి | పిఎం థామస్ | రమేష్‌బాబు |
| చిత్తూరు | ఎంవి విజయానదరెడ్డి | గురజాల జగన్‌మోహన్ | జి. తికారాం |
| పూతలపట్టు | ఎం. సునీల్‌కుమార్ | కే. మురళీమోహన్ | ఎంఎస్ బాబు |
| పలమనేరు | ఎస్ వెంకటేశ్ గౌడ | ఎన్ అమర్నాథ్‌రెడ్డి | బి. శివశంకర్ |
| కుప్పం | కేఆర్‌జే భరత్ | నారాచంద్రబాబునాయుడు | ఆవుల గోవిందరాజులు |

| పార్లమెంటు నియోజకవర్గం | వైసీపీ | తెలుగుదేశం కూటమి | కాంగ్రెస్ |
|---|---|---|---|
| అరకు | చెట్టి తనూజా రాణి | కొత్తపల్లి గీత | పి. అప్పలనర్స |
| విజయనగరం | బి. చంద్రశేఖర్ | కలిశెట్టిఅప్పలనాయుడు | బొబ్బిలి శ్రీను |
| విశాఖపట్నం | బొత్స ఝాన్సీ | ఎం శ్రీభరత్ | పి. సత్యనారాయణరెడ్డి |
| అనకాపల్లి | బి. ముత్యాలనాయుడు | సిఎం రమేష్ | వేగి వెంకటేశ్ |
| కాకినాడ | సిహెచ్ సునీల్ | టి. ఉదయ్ శ్రీనివాస్ | ఎంఎం పల్లంరాజు |
| అమలాపురం | రాపాక వరప్రసాద్ | గంటి హరీష్ | జంగా గౌతమ్ |
| రాజమండ్రి | గూడూరు శ్రీనివాసులు | దగ్గుబాటి పురందేశ్వరి | గిడుగు రుద్రరాజు |
| నరసాపురం | గూడూరి ఉమాబాల | బిహెచ్ శ్రీనివాస్ | కె బ్రహ్మానందరావు |
| ఏలూరు | కే. సునీల్ కుమార్ | పుట్టా గోపాల్ యాదవ్ | కావూరి లావణ్య |
| మచిలీపట్నం | సింహాద్రిచంద్రశేఖర్‌రావు | వల్లభనేని బాలశౌరి | నల్లూరి భార్గవ |
| గుంటూరు | కిలారి రోశయ్య | పెమ్మసాని చంద్రశేఖర్ | జంగాల అజయ్‌కుమార్ |
| నరసరావుపేట | పి. అనిల్‌కుమార్ | లావు కృష్ణదేవరాయలు | జి. అలగ్జాండర్ |
| బాపట్ల | నందిగం సురేష్ | టి. కృష్ణప్రసాద్ | జెడీ శీలం |
| ఒంగోలు | చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి | ఎంశ్రీనివాసులురెడ్డి | ఈదా సుధాకర్ |
| నంద్యాల | పోచా బ్రహ్మానందరెడ్డి | బైరెడ్డి శబరి | లక్ష్మీ నరసింహ యాదవ్ |
| కర్నూలు | బివై రామయ్య | బి. నాగరాజు | రాంపుల్లయ్య యాదవ్ |
| అనంతపురం | ఎం. శంకర నారాయణ | అంబికా లక్ష్మీనారాయణ | వి. మల్లికార్జున |
| హిందూపురం | జె. శాంత | బికే పార్థసారథి | సమద్ షాహీన్ |
| కడప | వైఎస్ అవినాష్‌రెడ్డి | సిహెచ్ భూపేష్‌రెడ్డి | వైఎస్ షర్మిలారెడ్డి |
| నెల్లూరు | విజయసాయిరెడ్డి | వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి | కొప్పుల రాజు |
| తిరుపతి | మద్దిల గురుమూర్తి | వి. వరప్రసాదరావు | చింతా మోహన్ |
| రాజంపేట | పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి | నల్లారికిరణ్‌కుమార్‌రెడ్డి | షేక్ బషీద్ |
| చిత్తూరు | ఎన్. రెడ్డప్ప | దగ్గుమళ్ల ప్రసాద్ | ఎం జగపతి |
| విజయవాడ | కేశినేని శ్రీనివాస్(నాని) | కేశినేని శివనాద్(చిన్ని) | వల్లూరి భార్గవ్ |

## మెదక్ పార్లమెంట్‌లో త్రిముఖ పోటీ

(ప్రభాతవార్త /సంగారెడ్డి బ్యూరో)

తెలంగాణ రాష్ట్రంలోనే మెదక్ పార్లమెంట్ స్థానానికి ఓ ప్రత్యేకమైన స్థానం ఉంది. మెదక్, సంగారెడ్డి, పటాన్‌చెరు, నర్సాపూర్, సిద్ధిపేట, గజ్వేల్, దుబ్బాక ఏడు అసెంబ్లీ సెగ్మెంట్‌లతో కలిసిన ఈ స్థానానికి పార్లమెంట్ ఎన్నికల్లోనే ప్రత్యేక స్థానం ఉంది. గతంలో దేశంలోనే కాంగ్రెస్ గడ్డు పరిస్థితి ఎదుర్కొంటున్న సమయంలో ఇందిరా గాంధీని పార్లమెంట్‌కు పంపి ప్రధానిని చేసిన ఘనత ఈ ప్రాంత ప్రజలకే దక్కుతుంది. అదేవిధంగా తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న సమయంలోనూ 2004 నుంచి తెలంగాణ రాష్ట్ర సమితి వరుస విజయాలను సొంతం చేసుకుంటూ గులాబీ కంచుకోటగా మారింది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా గులాబీ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటికీ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్‌తో పాటు ట్రబుల్ షూటర్‌గా ఉన్న హరీష్‌రావులు సొంత గడ్డ అయిన ఈ స్థానం పైనే బీఆర్ఎస్ ఎక్కువ ఆశలు పెట్టుకుంది. అదేవిధంగా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నూతన ఉత్సాహంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ తమ సత్తా చాటాలనే ప్రయత్నం చేస్తుంది. ఇక దేశ వ్యాప్తంగా ఉన్న మోడీ మేనియా పైనే కమలం పార్టీ అభ్యర్థి ఆశలు పెట్టుకున్నారు. మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్‌పై 1952లో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం మొదటి సారిగా ఏర్పాటైంది. అప్పటి నుండి ఇప్పటి వరకు పలు ధపాలుగా 16 సార్లు మెదక్ పార్లమెంట్‌కు ఎన్నికలు జరిగాయి. మెదక్ పార్లమెంట్ మొదటి ఎంపీగా పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్ పార్టీ నుండి జయసూర్య ఎన్నిక కాగా, 1957, 1962లలో కాంగ్రెస్ పార్టీ నుండి హనుమంతరావు, 1967లో అదే పార్టీ నుండి లక్ష్మీబాయి, 1971, 1977లలో తెలంగాణ ప్రజా సమితి పార్టీ నుంచి మల్లికార్జున్‌గౌడ్, 1980లో కాంగ్రెస్ నుంచి ఇందిరా గాంధీ, 1984లో టీడీపీ నుంచి మాణిక్‌రెడ్డి, 1989-96 వరకు వరుసగా నాలుగు సార్లు కాంగ్రెస్ పార్టీ నుంచి బాగారెడ్డి, 1999లో బీజేపీ నుండి ఆలె నరేంద్ర, 2004లో బీఆర్ఎస్ నుంచి ఆలె నరేంద్ర, 2009లో బీఆర్ఎస్ నుంచి విజయశాంతి, 2014-19వరకు కేసీఆర్, కొత్త ప్రభాకర్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో దాదాపు 12 లక్షల మంది ఓటర్లు ఉండగా బీఆర్ఎస్ అభ్యర్థి కొత్తప్రభాకర్‌రెడ్డికి 5,96,048, కాంగ్రెస్‌అభ్యర్థి గాలిఅనిల్‌కు 2,79,621 బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావుకు 2,01,567 ఓట్లు వచ్చాయి. ప్రస్తుతం జరుగుతున్న 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఏడు సెగ్మెంట్ల పరిధిలో 18లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు.

**-బీఆర్ఎస్ కంచుకోట బద్ధలయ్యేనా**
**-కాంగ్రెస్ ఇందిరమ్మ చరిత్ర తిరగరాసేనా**
**-మోడీ మేనియా పైనే కమలం ఆశలు**



### బీఆర్ఎస్ కంచుకోట బద్ధలయ్యేనా..

2004 నుంచి 2019 వరకు మెదక్ పార్లమెంట్ స్థానంపై గులాబీ జెండాను ఎగురవేస్తూ వరుస విజయాలతో మెదక్ స్థానం గులాబీ కంచుకోటగా మారింది. బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి, ట్రబుల్ షూటర్ హరీష్‌రావుల సొంత గడ్డ కావడంతో పార్టీ ఆవిర్భావం నుంచే ఇక్కడ గులాబీ పార్టీ తమ సత్తా చాటుతూ వస్తుంది.



### కాంగ్రెస్ ఇందిరమ్మ చరిత్ర తిరగరాసేనా..

మెదక్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీలో ఓ ప్రత్యేకమైన స్థానం ఉంది. ఇక్కడి నుంచి గెలుపొందిన ఇందిరా గాంధీ ప్రధాని కావడంతో పాటు బాగారెడ్డి వరుస విజయాలతో మెదక్ పార్లమెంట్‌పై కాంగ్రెస్ పార్టీ తిరుగులేని పార్టీగా నిలిచింది. కానీ తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ఉవ్వెత్తున ఎగిపడుతున్న సమయంలో పార్టీ పుట్టిన నేల కావడంతో కాంగ్రెస్ తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోలేపోయింది. 1999 నుంచి ఇప్పటి వరకు 24 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ఒక్క పర్యాయం కూడా గెలుపొందలేదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుహ్యంగా పుంజుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో నాయకులు, కార్యకర్తల్లో నూతన ఉత్సాహం వెల్లువెత్తింది. అంతేకాకుండా బీసీ ముదిరాజ్ వ్యక్తి అయిన నీలం మధుకు టికెట్ కేటాయించి బీసీలకు సముచిత స్థానం కల్పించామంటూ కాంగ్రెస్ ప్రచారం చేసుకుంటుంది. బీసీలు, ముదిరాజ్‌ల హక్కుల కోసం తన గళం వినిపిస్తూ రాష్ట్రంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని కల్పించుకున్న నీలం మధు ముదిరాజ్‌కు టికెట్ కేటాయించడంతో కాంగ్రెస్ శ్రేణులు మరింత ఉత్సాహంతో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెల్లోనే ప్రజలకు ఇచ్చిన ఐదు గ్యారెంటీలను అమలు చేశామని, గతంలో కాంగ్రెస్ గడ్డు పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఇందిరమ్మను ప్రధానిని చేసిన మెదక్ ప్రజలు ఈసారి కాంగ్రెస్ పార్టీని ఆదరించి రాహుల్‌ను ప్రధానిని చేస్తుందని, 24 ఏళ్ల చరిత్రను కాంగ్రెస్ పార్టీ తిరగరాస్తుందన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు.



### మోడీ మేనియా పైనే కమలం ఆశలు..

రెండు పర్యాయాలు దేశ ప్రధానిగా మోడీ చేస్తున్న అభివృద్ధితో పాటు దశాబ్ధాల నాటి కల అయిన అయోధ్య రామ మందిర నిర్మాణం పూర్తి చేయడంతో దేశ వ్యాప్తంగా మోడీ మేనియా పెరిగిపోయింది. అంతేకాకుండా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీజేపీ మరింతగా పుంజుకుంది. మెదక్ పార్లమెంట్‌పై 1999లో ఆలె నరేంద్ర బీజేపీ నుంచి ఒక సారి మాత్రమే గెలుపొందారు. ప్రస్తుత అభ్యర్థి రఘునందన్‌రావు గత ఎన్నికల్లోనూ పార్టీ చేసినప్పటికీ మూడవ స్థానానికి పరిమితమయ్యారు. కానీ ప్రస్తుతం ప్రచారంలో ఉన్న మోడీ మేనియాతో గట్టెక్కుతామన్న ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

1-5pg6exHMNWJQE.qxd:1-5pg6exHMNWJQE.qxd 01/01/01 7:36 AM Page 1



# వైఎస్సార్సీకి అమ్ముడుపోయిన నేతల్ని ప్రజలు విశ్వసించరు

**-'జనసేన'ను వీడినవారు వైఎస్సార్సీ కోవర్టుల్లా పనిచేశారు -పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ పి.గౌతంరాజ్**

**అమరావతి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం వైకాపా గూటికి చేరి, జనసేన పార్టీని విమర్శించిన నాయకుల్ని ప్రజలు విశ్వసించటం లేదని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ పి.గౌతంరాజ్ అన్నారు.. మంగళవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. పార్టీ సిద్ధాంతాలు నచ్చి జనసేనలో చేరామని మాట్లాడి ఉన్నత పదవులు పొందిన పి.విజయబాబు వైకాపా కోవర్టులా వ్యవహరించారన్నారు. జనసేన అధ్యక్షుడు కూడా రాష్ట్ర అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించి పార్టీలో సముచిత స్థానమిచ్చారని, వైకాపా నుంచి భారీ ప్యాకేజీ తీసుకున్న కొందరు నేతలు జనసేనపై అవాకులు, చవాకులు పేలటం మానుకోవాలన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేసిందని ప్రజలకు తెలుసు అని అన్నారు. అంబేద్కర్ భావజాలంతో స్థాపించిన జనసేన పార్టీ దళితులకు, బలహీనవర్గాలకు అండగా నిలుస్తుందన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు పార్టీని వీడినా జనసేన పార్టీపై ఎలాంటి ప్రభావం ఉండదని అన్నారు.

## నిషేధ కాలంలో జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు ఎన్యూమరేషన్

**మత్స్యశాఖ కమిషనర్ ఎ.సూర్యకుమారి**

**సచివాలయం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** వేట నిషేధ కాలంలో జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు జీవన భృతి చెల్లించుటకు మే 2వ తేది నుండి ఎన్యూమరేషన్ ప్రారంభించి, అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు మత్స్యశాఖ కమిషనర్ ఏ.సూర్యకుమారి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సముద్రజలాల్లో 61 రోజుల పాటు చేపల వేట నిషేధించినందున మత్స్యకారులు జీవనోపాధి కోల్పోతున్న కారణంగా ప్రతి సంవత్సరం చెల్లిస్తున్న విధంగా ఈ సంవత్సరం కూడా జీవనభృతిని చెల్లించనున్నట్లు తెలిపారు. జీవనభృతి చెల్లించుటకు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా అనుమతిని కూడా తీసుకున్నామన్నారు. మే 2వ తేది నుండి ఎన్యూమరేషన్ ప్రారంభించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. మత్స్య కారులందరూ సహకరించవలసినదిగా మత్స్య శాఖ కమిషనర్ ఏ.సూర్యకుమారి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎన్నికల ప్రచారంలో సత్తాచాటుకున్న ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతలరామచంద్రారెడ్డిలు

**పీలేరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** పీలేరు నియోజకవర్గ పరిధిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కలికిరిలో మొట్టమొదటిసారి బహిరంగ సభ ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని ఆహ్వానించడమే కాకుండా సభను విజయవంతం చేసి ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామ చంద్రా రెడ్డిలు తమ సత్తా చాటుకున్నారు. అసలే సూర్యుడు భగభగ మండుతుంటే 45 డిగ్రీల ఎండలో ఎండను సైతం లెక్కచేయకుండా పీలేరు నియోజక వర్గంలోని ఆరు మండలాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వేలాదిమంది సభకు హాజరై విజయవంతం చేయడంతో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని, ఎంపీ మిథున్‌రెడ్డిని పలువురు అభినందిస్తున్నారు. గతంలోనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఉన్న ప్రతి గడపను తొక్కడమే కాకుండా ఓటర్లును పలకరించి వారిని ఆకర్షించడంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ముందుకు వెళుతున్నట్లు సంకేతాలు తెలియజేసినట్లు పలువురు వారిని అభినందించారు. ఏది ఏమైనప్పటికి అతి తక్కువ సమయంలో కలికిరిలో జరిగే సీఎం సభను విజయవంతం చేయడం పట్ల నియోజకవర్గ ప్రజలు హాజరవడం పట్ల ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రజలకు కతజ్ఞతలు తెలియజేశారు.

## ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్న నందమూరి రామకృష్ణ

**- నేటి నుంచి ఎన్నికల ప్రచారం**



**అమరావతి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి వ్యవస్థాపకులు, మాజీ సిఎం నందమూరి తారక రామారావు తనయుడు నందమూరి రామకృష్ణ మంగళవారం రాత్రి ఇంద్ర కీలాద్రిపై కనక దుర్గమ్మను దర్శించుకున్నారు. బుధవారం నుంచి ఆయన టిడిపి తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్నారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణా, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఎన్నికల ప్రచార సభల్లో ఆయన ప్రసంగించనున్నారు. కాగా బుధవారం ఉదయం నిమ్మకూరులో ఎన్టీఆర్ దంపతుల విగ్రహాలకు నివాళి అర్పించిన అనంతరం ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నారు. తొలుత గుడివాడలో రోడ్‌షో, పెడన, పామర్రులో నందమూరి రామకృష్ణ ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటారు.

## శనీశ్వర, కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం పునర్నిర్మించిన ప్రసాద్ చదలవాడి

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 27, ప్రభాత'వార్త' :** విజయవాడలోని సీతమ్మవారి పాదాల వద్ద పవిత్ర కృష్ణానది పుష్కరఘాట్‌వద్ద వేంచేసియున్న శ్రీ శనీశ్వర స్వామి మరియు శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామివార్ల దేవాలయాన్ని ఆగమోక్తంగా పునఃప్రారంభించారు. ఈ ఆలయాన్ని పునర్నిర్మించిన సాయి సిల్క్ కళామందిర్ లిమిటెడ్ ఎండి ప్రసాద్ చదలవాడి ఆయన సతీమణి చదలవాడి వెంకట ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. శ్రీ స్వామివార్ల విగ్రహ ప్రతిష్ట ఇతర పూజా కార్యక్రమాలను శ్రీ సచ్చిదానంద సరస్వతి మార్గనిర్దేశనంలో జరిపారు. పూజా కార్యక్రమాల అనంతరం దర్శనం కోసం భక్తులను అనుమతించారు. ఈ సందర్భంగా ఆలయ పునర్నిర్మాణానికి సహకరించిన ఎస్ఎస్‌కెఐ డైరెక్టర్లతో పాటు ప్రమోటర్లను ఆలయ అర్చకులు ఆశీర్వదించి ప్రసాదాలందించారు. ఈ సందర్భంగా ప్రసాద్ చదలవాడి మాట్లాడుతూ విజయవాడతో పాటు ఏపి, తెలంగాణ కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల్లో విస్తృత శ్రేణిలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.



పెనుగంచిప్రోలులో కొత్త యువ ఓటర్ల అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ నరేందర్ సింగ్ బాలి

# ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు వినియోగం అత్యంత కీలకం

**- కొత్త ఓటర్ల అవగాహన ర్యాలీలో ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ నరేందర్ సింగ్ బాలి**

**జగ్గయ్యపేట_పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు వినియోగం అత్యంత కీలకమైనదని, ప్రతి ఒక్కరూ శక్తివంతమైన తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జగ్గయ్యపేట, మైలవరం, నందిగామ అసెంబ్లీ నియోజకవర్గాల ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ నరేందర్ సింగ్ బాలి పిలుపునిచ్చారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట అసెంబ్లీ పరిధిలోని మండల కేంద్రమైన పెనుగంచిప్రోలు మేజర్ పంచాయితీలో మంగళవారం నిర్వహించిన స్వీప్ కార్యక్రమంలో ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ నరేందర్ సింగ్ బాలి పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం నుండి పోలీస్‌స్టేషన్ వరకు కొత్త యువ ఓటర్లతో ర్యాలీ జరిపి మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా నరేందర్ సింగ్ బాలీ మాట్లాడుతూ అధిక ఓటింగ్ శాతం నమోదు చేయటం ద్వారా ఆదర్శంగా నిలవాలన్నారు. ఓటు ప్రాముఖ్యత, ఓటర్ల బాధ్యత, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. కొత్త ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీచేశారు. కార్యక్రమంట యువ ఓటర్లు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామవాసులను అలరించాయి. కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి వెంకటేశ్వర్లు, స్వీప్ నోడల్ అధికారి యు శ్రీనివాస్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## విజయ్‌కుమార్ హఠాన్మరణం దిగ్భ్రాంతి కల్గించింది: పవన్‌కళ్యాణ్

**అమరావతి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీపై అమితమైన అభిమానంతో అమెరికా నుంచి వచ్చి ఎన్నికల ప్రచారంలో భాగస్వాములైన కటకం విజయ్‌కుమార్ హఠాన్మరణం దిగ్భ్రాంతి కల్గించిందని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాని తెలిపారు. అమెరికాలో వ్యాపార రంగంలో ఉన్న విజయ్‌కుమార్ , అక్కడి జనసేన ప్రవాసాంధ్ర విభాగంలో క్రియాశీలకంగా ఉన్నారని పేర్కొన్నారు.. పార్టీ గెలుపుకోసం నెల రోజుల నుంచి మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో ప్రచారం చేస్తున్నారని, ఆయన గుండెపోటుతో కన్నుమూశారని తెలిసి బాధపడ్డానని పవన్ పేర్కొన్నారు. విజయ్‌కుమార్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పవన్ పేర్కొన్నారు.

## బిసివై పార్టీ ప్రచార వాహనాలను ధ్వంసం చేసిన కేసులో ఏడుగురు అరెస్టు

**పీలేరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** పీలేరు–మదనపల్లె జాతీయ రహదారిపై మండలంలోని వేపులబైలు పంచాయతీ జంగంపల్లె సమీపంలో జరిగిన బీసీవై పార్టీ ప్రచార రథాల ధ్వంసం చేసిన ఘటనలో ఏడు మందిని అరెస్టు చేసినట్లు రాయచోటి డీఎస్పీ సయ్యద్ మహబూబ్‌బాషా తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పై ఘటనలో రెండు వాహనాలు ధ్వంసం రెండు వాహనాలు దహనం అయినట్లు తెలిపారు. మండల అభివద్ధి అధికారి , ఎంసీసీటీం లీడర్ ఉపేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి ప్రాథమిక సమాచారం మేరకు ఏడుగురు నిందితుల్ని అదుపులోకి తీసుకుని వారిని విచారించగా వారందరూ వైసీపీ సానుభూతి పరులని డీఎస్పీ మహబూబ్‌బాషా తెలిపారు. ఈదాడులలో మరికొంతమంది ఉన్నట్లు భావించి వారిని కూడా త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు. అరెస్టు అయినవారు సురేష్‌కుమార్‌రెడ్డి సునీల్ కుమార్‌రెడ్డి, దీపు, ఖలీల్, మదు, సాయి, వెంకటరమణలుగా తెలిపారు.

## చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కుట్రలో భాగంగానే షర్మిల విమర్శలు చేస్తోంది: సిఎం జగన్



**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మరో పక్షం రోజుల్లో జరిగే ఎన్నికల కురుక్షేత్రంలో తాను అభిమన్యుడిలా పద్మవ్యూహంలో చిక్కుని పోతాననే భ్రమలో విపక్షాలున్నాయని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.ఒక జాతీయ ఛానల్, పత్రికలకు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో తాను ఎన్నికల్లో అర్జునుడినని, ప్రజా పార్థసారథుల సారథ్యంలో తన అడుగులు ముందుకు పడుతున్నాయన్నారు. తనపై కుట్రల్లో భాగంగా చంద్రబాబు,తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన చెల్లెలు వైఎస్ షర్మిలపై సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు చేసారు.తనపై అక్రమ కేసులు పెట్టిన వాళ్ళలో చంద్రబాబు,కాంగ్రెస్ పార్టీ ఉన్నాయన్నారు. అదే పార్టీలో తన చెల్లెలు చేరడం,పోటీ చేయడం తనకు బాధ కలిగించిందన్నారు. షర్మిల పోటీ చేసినా డిపాజిట్లు కుడా దక్కవని షర్మిల ఎలాగు ఓటమి చెందడం ఖ్యాయం అన్నారు.తన చెల్లి కాంగ్రెస్‌లో ఉన్నప్పటికి దాని వెనుక ఉన్నది చంద్రబాబు అన్నారు. ఐఎన్‌సీసీ,బిజెపి అనే రిమోట్‌ను చంద్రబాబు తన చేతుల్లో పెట్టుకుని ఏపీ నడిపిస్తున్నారన్నారు. తన సోదరి షర్మిలను అడ్డం పెట్టుకొని చంద్రబాబు కుట్రలకు పాల్పడుతున్నారన్నారు.సీఎం జగన్ ఈ మధ్య షర్మిల నేరుగా విమర్శిస్తున్నారు.జగన్ వలనే అక్రమాస్తుల కేసుల్లో తన తండ్రి పేరును చేర్చారని ఆమె ఆరోపించారు.

## వందే భారత్ రైలులో రూ.50 లక్షల నగదు పట్టివేత

**నెల్లూరు క్రైమ్,ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** ఎటువంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.50 లక్షలు నగదును నెల్లూరు ఆర్ పి ఎఫ్ పోలీసులు పట్టుకున్నారు.హైదరాబాదు నుండి నెల్లూరు వస్తున్న వందే భారత్ రైలులో ఇద్దరు వ్యక్తులు రూ.50 లక్షలు నగదు తరలిస్తున్నారనే సమాచారంతో ఆర్పిఎఫ్ పోలీసులు తనిఖీ చేయగా పవన్,కుమార్ అనే వారి వద్ద నగదును పట్టుకున్నారు.పట్టుకున్న నగదును స్థానిక సి ఆర్ పి పోలీసులకు అందజేశారు.ఎటువంటి రసీదులు లేకపోవడంతో ఆ నగదును ఆదేపన్ను శాఖ అధికారులకు వారు అప్పచెప్పారు.అయితే ఈ విషయాన్ని స్థానిక సి ఆర్ పి పోలీసులు గోప్యంగా ఉంచడం పలు అనుమానాలకు తావిస్తోంది.నగదు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు ఒకరు హైదరబాద్ కు చెందిన వారు గాక మరొకరు నెల్లూరుకు చెందిన వారిగా పోలీసులు టుర్తించారు.వీళ్ళిద్దరూ జిల్లాలోని ప్రాంతానికి చెందిన అధికార పార్టీ ఎమ్మెల్యే మనుషులుగా భావిస్తున్నారు.

## ప్రభుత్వ పథకాలు కొనసాగాలంటే జగన్‌కే ఓటు వేయాలి

**ప్రభుత్వ పథకాలు రద్దుకావాలంటే మోసకారి బాబుకే వేయాలి :కలికిరి సభలో సిఎం జగన్**



సమావేశంలో మాట్లాడుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశానికి హాజరైన వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు

**పీలేరు ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలు పేద ప్రజల కోసం రద్దుకాకుండా ఎప్పటిలాగే కొనసాగాలంటే జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి గెలిపించాలని అదేవిధంగా పథకాలు రద్దుచేసి ప్రజలను మోసం చేయాలంటే చంద్రబాబుకు ఓటు వేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కలికిరి పట్టణంలో బస్సు యాత్రలో భాగంగా పట్టణంలో ఊరేగింపుగా వచ్చిన అనంతరం నాలుగురోడ్ల కూడలిలో ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలతో కలిసి ఆయన ప్రసంగిస్తూ రాబోయే ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక స్థానాలలో గెలిపిస్తే 56 నెలలుగా కొనసాగిన ప్రభుత్వ పథకాలు మరో ఐదేళ్ల పాటు విజయవంతంగా కొనసాగుతాయని అదేవిధంగా మోసగారి చంద్రబాబును నమ్మి పొరబాటున ఓటువేస్తే అఘాతంలోకి తొక్కుతారని, ప్రభుత్వ పథకాలు రద్దుకావమే కాకుండా ప్రజలకు రక్షణ లేకుండా పోతుందని సీఎం అన్నారు. గతంలో గడిచిన 56 నెలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళల కోసం 31 లక్షల ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామని అవ్వా తాతలకు ప్రతి నెల ఆదివారమైనా కూడా ఒకటోతేదీనే పెన్షన్ పంపిణీ చేశామని , ఈబీసీ నేస్తం కింద మహిళలకు రుణాలు మంజూరు చేశామని, ఆయన అన్నారు.అదే విధంగా మేనిఫెస్టోలో చెప్పిన విధంగా గతంలో ప్రకటించిన విధానం ప్రకారం నవరత్నాలు పూర్తిగా అమలు చేశామని, మహిళలకు రక్షణ కల్పించామని, పేద కుటంబాలకు గూడు కల్పించడమే కాకుండా సన్న చిన్నకారు వ్యాపారస్తులకు ఆర్థిక సాయం అందించామని జీవన విధానంలో మెరుగుపరచడానికి రజక, వివిధ వత్తుల వారికి వడ్డీలేని రుణాలు అందించామని, ఆటోవారికి సైతం ప్రతి సంవత్సరం రూ.10వేలు ఆర్థిక సాయం అందించిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదేనని ఆయన సభలో తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రతి మహిళకు ఆర్థిక సాయం అందించి వారి జీవనశైలిలో మార్పులు తెచ్చి కుటుంబ పోషణ కోసం వడ్డీలేని డ్వాక్రా రుణాలు అందజేసి అర్హత ఉన్న ప్రతి మహిళకు ఇంటి పట్టాలు పంపిణీ చేసి మహిళల అభివద్దే వైసీపీ కాంగ్రెస్ పార్టీ ధ్యేయంగా 56 నెలలు పనిచేసిన ఘనత కూడా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీదేనని సీఎం అన్నారు. రాబోయే ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిను, ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డిలను గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలు నియోజకవర్గం లోని ఆరు మండలాల వైఎస్సార్‌పార్టీ కుటుంబ సభ్యులు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగన్ రాకతో స్వాతంత్ర్యం కోల్పోయిన ప్రజలు

**- వివేకా హత్యకేసులో ప్రశ్నలు తప్ప సమాధానాలు లేవు - శివశంకర్‌రెడ్డి అరెస్టు తరువాతనే తప్పుడు కేసులు నమోదు - పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించిన డాక్టర్ సునీత**

**పులివెందుల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రావడంతో పులివెందులలోను, కడప జిల్లాలోని ప్రజలు స్వాతంత్ర్యం కోల్పోయారని, అండగా ఉండాల్సిన అన్నని దూరం పెట్టాడని, వివేకా హత్యకేసులో ప్రశ్నలు తప్ప సమాధానాలు దొరకడం లేదని, మేము తప్పు చేసి ఉంటే అధికారం ఉండి తొమ్మిది నెలల్లోనే ఎందుకు కేసు దర్యాప్తు చేయలేకపోయారని మాజీమంత్రివైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ సునీతరెడ్డి ప్రశ్నించారు. దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి అరెస్టు తరువాతనే వివిధ సందర్భాల్లో తప్పుడు కేసులు పెట్టారన్నారు. పులివెందుల పట్టనంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివేకా హత్య సంఘటనలపైన తలెత్తిన పలు అనుమానాలపై వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నోరు తెరిస్తే అన్ని అపద్దాలే తప్ప ఒక్కటి కూడా నిజం ఉండదన్నారు. వివేకానందరెడ్డి 2019 మార్చి 15న హత్యకు గురయ్యారని, ఈ విషయాన్ని సాక్షి ఛానల్‌లో వివేకా గుండెపోటుతో మృతిచెందాడని స్క్రోలింగ్ పెట్టారని ఆమె అన్నారు. అదే సమయంలో హైదరాబాదులోని లోటస్‌పాండ్‌లో అప్పటి ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ నాయకులు, ఐఎఎస్ అధికారి అజయ్‌కల్లాం, తదితరులతో 2019 మార్చి 15న తెల్లవారుజామున సమావేశాన్ని నిర్వహిస్తుండగా 5.30గంటల ప్రాంతంలో ఒక వ్యక్తి జగన్ దగ్గరకు వచ్చి సార్ భారతమ్మ పిలుస్తుందని చెప్పడంతో జగన్‌రెడ్డి ఇంటిలోకి వెళ్లగానే మీ చిన్నాన్న గుండెపోటుతో చనిపోయాడని భారతమ్మ జగన్‌కు చెప్పడంతో వెంటనే జగన్‌రెడ్డి ఆ సమావేశాన్ని రద్దు చేశాడన్నారు. అప్పటి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి 6.26గంటలకు వివేకా నివాసానికి చేరుకున్నారన్నారు.

అప్పటికే వివేకం సార్ ఇంటి వద్ద సుమారు 100మంది ప్రజలు ఉన్నారని చెప్పారు. కానీ అక్కడ ఒక పది మంది కూడా లేరన్నారు. ఇంటిలోకి ఎవరినీ అనుమతించకుండా రక్తపు మరకలను అవినాష్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో తుడిసి వేశారన్నారు. నవీన్ అనే వ్యక్తిని వైఎస్ అవినాష్ ఫోన్ చేసి కొన్ని నిమిషాలు మాట్లాడారని, ఏమి మాట్లాడారో తెలియాల్సి ఉందన్నారు. వివేకా హత్యలో పాల్గొన్న నిందితులకు ఫోన్ చేయడంతో పాటు అవినాష్ నివాసంలో ఉన్న వారితో కలిసి సమావేశాన్ని నిర్వహించారన్నారు.

ఆ తరువాత జరిగిన అంశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో ఆమె వివరించారు. గతంలో దివంగత నేతలు వైఎస్ రాజారెడ్డి, వైఎస్ వివేకానందరెడ్డిల దగ్గరకు వచ్చి పులివెందుల ప్రజలు మాకు అన్యాయం జరిగిందని చెప్పిన వెంటనే వారు న్యాయం చేసే వారన్నారు. కానీ ప్రస్తుతం జగన్‌రెడ్డిని కలవాలంటే ఎవరికీ అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు.

మరోసారి నిందితులకు ఓటు వేయవద్దని, కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ షర్మిళారెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. రేపో, మాపో పదవి కోల్పోయే ఫ్రస్టేషన్‌లో జగన్‌రెడ్డి ఉన్నాడని, వారి భయాలకు ఎవరు భయపడకుండా ప్రజలు న్యాయానికి ఓట్లు వేయాలని ఆమె కోరారు.

# సిబిఐ ఛార్జిషీట్‌లో వైఎస్సార్ పేరును చేర్పించింది కాంగ్రెస్ కాదు!

**- కేసుల నుంచి బయట పడటం కోసమే తండ్రి పేరును ఛార్జిషీట్‌లో జగన్ చేర్పించారు :ఎపి పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**



**_ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఏప్రియల్ 30, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ప్రధాని మోడీ చేతిలోనూ, ఇంట్లో భార్య చేతిలోనూ రిమోట్ కంట్రోల్ అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం సి.ఆర్.సి వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ చంద్రబాబు చేతిలో రిమోట్ కంట్రోల్ అని, రాజశేఖరరెడ్డి పేరును సిబిఐ ఛార్జిషీట్‌లో చేర్పించింది కాంగ్రెస్ పార్టీయే అని ఒక ఇంగ్లీషు ఛానెల్‌లో జగన్ చేసిన వ్యాఖ్యలపై ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాజశేఖరరెడ్డి పేరును సిబిఐ ఛార్జిషీట్‌లో చేర్చింది కాంగ్రెస్ పార్టీయే అని జగన్ చేసిన ఆరోపణలు వాస్తవం కాదన్నారు. నిజానికి రాజశేఖరరెడ్డి పేరు ఎఫ్ఐఆర్‌లో కూడా లేకపోతే జగన్ మోహనరెడ్డి ఈ కేసుల నుంచి బయట పడటం అసాధ్యం అని ప్రస్తుతం ఏఐజీగా ఉన్న పొన్నవోలు సుధాకర్‌రెడ్డి సిబిఐ కోర్టు, హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో అదే పనిగా ఫిటిషన్లు వేశారన్నారు. దీంతో సిబిఐ రాజశేఖరరెడ్డి పేరును ఛార్జిషీట్‌లో చేర్చిందన్నారు.కాంగ్రెస్ పార్టీ కాదని ప్రజలు గమనించాలని కోరారు. తన మనిషి అయిన పొన్నవోలు సుధాకర్ రెడ్డితో జగన్ ఈ పని చేయించారన్నారు. దానికి ప్రతిఫలంగా కేవలం ఆరు రోజుల్లోనే ఆయనకు ఏఐజీగా పదవి కట్టబెట్టారని ఆరోపించారు. కొడుకై ఉండి తన స్వార్థం కోసం జగన్ తన తండ్రి రాజశేఖరరెడ్డి పేరునే ఛార్జిషీట్‌లో చేర్పించారన్నారు. ఇది ఎంత దుర్మార్గమో, ఎంత సిగ్గుచేటో ఆంధ్రప్రదేశ్ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఇంత దుర్మార్గమైన చర్యకు పాల్పడటమే కాకుండా ఆ బురదను వేరే వారిపై చల్లాలను కోవడం దారుణం అన్నారు. వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న అవినాష్‌రెడ్డి జగన్ కడప ఎంపీ సీటు ఇచ్చిన కారణంగా తాను కడప బరిలో పోటీ చేస్తున్నానని స్పష్టం చేశారు. పెదనాన్న, చిన్నాన్నల బిడ్డలలో ఎవరో ఒకరికి సీటు ఇచ్చి ఉంటే తాను కడపలో పోటీ చేసేదాన్ని కాదన్నారు. సొంత చిన్నాన్న వివేకానందరెడ్డిని ఘోరంగా గొడ్డలితో నరికి చంపేస్తే సాక్షి పేపర్, టీవీల్లో హార్ట్ ఎటాక్ అని ఎందుకు చెప్పారో జగన్ మోహనరెడ్డి ఇంకా సమాధానం చెప్పలేదన్నారు.

# ప్రజలకు బంగారు భవిష్యత్తు ఇచ్చేవాడే ప్రజా నాయకుడు: చంద్రబాబు



**ప్రభాతవార్త-ఏలూరు:** ప్రజా నాయకుడు అంటే సింహాన్ని,పులి అని చెప్పుకునే వాడు కాదని మీ పిల్లలకు బంగారు భవిష్యత్ ఇచ్చే వాడు నాయకుడని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు,కార్యకర్తలకు హామి ఇస్తున్నారని,తప్పుడు కేసులు పెట్టిన ప్రతి ఒక్కరూ శిక్ష అనుభవిస్తురని,వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామన్నారు.ఇన్నాళ్లు తన మంచి తనాన్నే చూసారరని ఇకపై తన కటినత్వాన్ని కుడా రాబోయే రోజుల్లో చూడబోతున్నారు, ప్రజా గళం ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఏలూరు జిల్లా దెందులూరు గ్రామంలో ఎన్టీఆర్ కూడలిలో దెందులూరు టిడిపి కూటమి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు.చంద్రబాబు మాట్లడులూ దెందులూరు వచ్చే ముందు జనసేన అధినేత పవన్‌కళ్యాణ్,బిజెపి నాయకులు సిద్దార్ధ్‌సింగ్ తో కలసి కూటమి ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేసామని,కూటమి మ్యానిఫెస్టో అదిరిపోయిందని అన్నారు.మా కూటమి మ్యానిఫెస్టో ముందు సైకో మ్యానిఫెస్టో అడ్రస్ లేకుండా పోయిందని ఎద్దేవా చేసారు.యువతను గంజాయికి బానిస చేసే వాడు నాయకుడు కాదాన్నరు వ్యవసాయంలో పంటలు పండిస్తే గిట్టు బాటు ధర ఇవ్వలేదని అన్నారు చింతమనేని ప్రభాకర్‌పూ 43కేసులు పెట్టారని,కానీ ప్రజలు కూటమి వైపే ఉన్నారని అనా న్నరు.తండ్రి లేని బిడ్డను అని ఓట్లు అడిగి ఈ రోజు ప్రజలపై కోలుకోలేని విధంగా నాశనం చేసారని అన్నారు.నాశిరకం మద్యంతో ప్రజల ప్రాణలను తీస్తున్నారని అన్నారు వైసిపి మ్యానిఫెస్టోలో కనీసం మద్యనిషేదం గురించి ఊస్తే లేదని అన్నారు.జె బ్రాండ్‌లతో ప్రజల ప్రాణాలు తీస్తున్నారని అన్నారు.నా ప్రజలకు నేరుగా బటన్ నోక్కి వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని,వారికి 10రూ.లు ఇచ్చి మరోక చేతితో 100 రూ.లు లాక్కోంటుందని అన్నారు.రాష్ట్రంలో ఎక్కడైన అభివృది కనబడుతుందని అన్నారు.భవన కార్మిలకుల జివితాలను నాశనం చేసారు.ఏ ఎక్క రంగాన్నికుడా ఈ ప్రభుత్వం అండగా నిలబడలేదని అన్నారు.వైసిపి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక ప్రజల జివితాలను నాశనం చేసిందని అన్నారు.ప్రజారాజధాని అమరావతిని నాశనం చేసారని.సోంత కుటుంబానికి న్యాయం చేయలేని జగన్ రాష్ట్రనికి ఏం న్యాయం చేస్తాడని అన్నారు.పాదయాత్రలో అధికారంలోకి రాగనే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని 9 సార్లు విద్యుత్ రెట్లు పెంచారని అన్నారు.ఆక్వా రంగానికి విద్యుత్ ధరలు తగ్గిస్తామని పూర్తిగా ఆక్వారంగాన్ని నాశనం చేసిన వ్యక్తి జగన్ అని అన్నారు.రాబోవు ఎన్నికల్లో ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి పుట్టా మహేష్‌యాదవ్.దెందులూరు అభ్యర్థి చింతమెనేని ప్రభాకర్‌కు ఓటు వేసి గేలిపించి ప్రజలు కూటమికి అండగా నిలువలని అన్నారు.

## రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న ప్రధాని మోడీ, అమిత్‌షాలకు నోటీసులివ్వాలి

**బిఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాదు: సిపిఐ నారాయణ**

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నోటీసులు ఇవ్వడానికి బదులుగా రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాలకు ఎన్నికల కమిషన్ నోటీసులు ఇవ్వాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే ఢిల్లీ, జార్ఖండ్ సీఎంలను ఇప్పటికే జైలులో పెట్టారని, కొత్తగా సీఎం రేవంత్‌రెడ్డిని జైలులో పెట్టేందుకు బీజేపీ ఏర్పాట్లు చేస్తోందని నారాయణ మండిపడ్డారు. సీపీఐ రాష్ట్ర కార్యాలయమైన మగ్దూం భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నారాయణతోపాటు నాయకులు పల్లా వెంకట్‌రెడ్డి, ఈటీ నర్సింహ పాల్గొన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా విజృంభించే వారిని ఏదోపద్ధతిలో ఇబ్బందికి గురిచేస్తూ వారిని ఇరికించే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. ఢిల్లీ పోలీసులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నోటీసులు ఇవ్వడాన్ని నారాయణ ఖండించారు. సోషల్ మీడియాలో వచ్చే వాటిని పరిశీలించేందుకు కేంద్ర మంత్రి అమిత్‌షా కేంద్ర పరిధిలో ఉండే ఢిల్లీ పోలీసులకు ప్రత్యేక బాధ్యతలను అప్పగించారన్నారు.

01-5pg5.qxd:01-5pg5.qxd 01/01/01 7:39 AM Page 1



# బంగారం అమ్మి ఇల్లు కొంటే పన్నుల్లేవ్..

## అమల్లోకి వచ్చిన ఐటి చట్టంలో సవరణ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** పూర్వీకులనుంచి వారసత్వంగా అందుకున్న బంగారు ఆభరణాలను అమ్మగా వచ్చిన లాభాలు దీర్ఘకాల మూలధన లాభాలేనని ఆదాయపు పన్ను అప్పిలేట్‌ట్రిబ్యునల్ స్పష్టంచేసింది. ఒక కేసులో ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 54 ఎఫ్‌ను ఉదహరిస్తూ అప్పిలేట్‌ట్రిబ్యునల్ బెంగళూరు బెంచ్ తీర్పు వెలువరించింది. ఈ సెక్షన్ కింద పన్ను మినహాయింపు కోరుతూ ఓ వ్యక్తి క్లెయిమ్ దాఖలు చేసుకోగా ఐటి సమీక్షాధికారి తిరస్కరించారు. దీనితో బాధితుడు అప్పిలేట్‌ట్రిబ్యునల్‌ను ఆశ్రయించాడు. దీనిపై బెంగళూరు బెంచ్ విచా రణ జరిపింది. వారసత్వంగా అందుకున్న నగలను అమ్మి ఇంటిని కొనుగోలుచేస్తే ఆ నగల అమ్మకం ద్వారావచ్చిన మొత్తానికి దీర్ఘకాల మూలధన లాభాలకింద పన్నుమినహాయింపు వర్తిస్తుందని స్పష్టంచేసింది. ఆదాయపు పన్ను చట్టం 1961 సెక్షన్ 54 ఎఫ్ ప్రకారం దీర్ఘకాల మూలధన ఆస్తులు షేర్లు, బాండ్లు, ఆభరణాలు, బంగారం అమ్మగా వచ్చిన ఆదాయానికి పన్ను మినహాయింపు వర్తిస్తుంది. అయితే వాటి అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఇంటి కొనుగోలుకు వినియోగించకపోతే మాత్రమే ఈసెక్షన్ వర్తిస్తుంది. అదేవిధంగా పూర్వీకులనుంచి ఇంటినివారసత్వంగా పొందితే దానిని దీర్ఘకాల మూలధన ఆస్తిగా కూడా పరిగణించారు. వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలకు సెక్షన్ 54 ఎఫ్ కింద ఈ మినహాయింపు వర్తిస్తుంది. దీర్ఘకాల ఆస్తుల విక్రయం ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఇల్లుకొనుగోలుకు మాత్రమే వినియోగించాలి. ఒకవేళ పన్నుచెల్లింపు దారుడిపేరిట అప్పటికే మరొక ఇల్లు ఉంటే ఈ మినహాయింపు వర్తించదు. వారసత్వ నగలను అమ్మగా వచ్చినమొత్తం ఇంటికొనుగోలుకు ఖర్చుచేసిన మొత్తం సమానమైతే పన్ను ఉండదు. 2024 ఏప్రిల్ ఒకటినుంచి అమలులోకి వచ్చినసవరణ ప్రకారం గరిష్టంగా రూ.10 కోట్లవరకూ పన్ను మినహాయింపు ఉంటుంది. ఒకవేళ వారసత్వంగా అందుకున్న బంగారాన్ని అమ్మితే వచ్చిన మొత్తం 10 కోట్లు దాటినాఇంటికొనుగోలుకు అయిన మొత్తంకన్నా ఎక్కువగా ఉన్నా ఆ మిగిలిన మొత్తంపై పన్ను చెల్లించాల్సి ఉంటుంది. బంగారం అమ్మిన వెంటనే కొనేందుకు నచ్చిన ఇల్లు దొరక్కపోవడం, ఈలోగా ఐటిఆర్ గడువు సమీపిస్తే బంగారం అమ్మగా వచ్చినమొత్తాన్ని ఆదాయంగా చూపించి నిబంధనలమేరకు పన్ను చెల్లించాల్సిందే. ఇలాంటి సందర్భాల్లో పన్ను మినహాయింపునకు వీలుకల్పించేదే క్యాపిటల్ గెయిన్స్ అకౌంట్‌స్కీం. పూర్వీకుల బంగారం అమ్మగా వచ్చినసొమ్మును తాత్కాలికంగా ఈ ఖాతాలో డిపాజిట్‌చేస్తే ఆ ఏడాదికి పన్ను మినహాయింపు పొందవచ్చు. తర్వాత ఏడాది ఐటిఆర్ గడువు సమీపించేలోగా ఇంటిని కొనుగోలుచేయవచ్చు.

# కొవిషీల్డ్‌తో సైడ్‌ఎఫెక్ట్స్.. అంగీకరించిన ఆస్ట్రాజెనెకా



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** కరోనా మహమ్మారి అధికంగా విజృంభించిన సమయంలో బ్రిటిష్ ఫార్మా దిగ్గజం ఆస్ట్రాజెనెకా కూడా కొవిడ్ వ్యాక్సి న్ అందించింది. అయితే ఆ వ్యాక్సి న్ దుష్ప్రభావానికి కారణమవుతుం దని ఇటవల అంగీకరించింది. ఆస్ట్రాజెనెకా అందించిన కొవిషీల్డ్ కొన్ని సందర్భాల్లో బ్లాట్‌క్లాట్స్, తక్కువ ప్లేట్‌లెట్ కౌంట్‌కు దారితీసే అవకాశం ఉందని వ్యాక్సి న్ తయారీదారులు వెల్లడించింది. ఆస్ట్రాజెనెకా, ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ అభివృద్ధి చేసిన కొవిషీల్డ్, సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియాచే ఉత్పత్తి చేసింది. దీనిని దేశంలో విస్తృతంగా ఉపయోగించారు. ఆస్ట్రాజెనెకా వ్యాక్సి న్ అనేక సందర్భాల్లో మరణానికి లేదా తీవ్ర గాయాలకు కారణమైందని 51 మంది బాధితులు 100 మిలియన్ పౌండ్ల వరకు నష్టపరిహారాన్ని కోరుతూ యుకె హైకోర్టులో ఇప్పటికే పిటిషన్ వేశారు. జామీ స్కాట్ 2021 ఏప్రిల్‌లో న్యాయ పోరాటం ప్రారంభించారు. ఆ తరువాత చా లామంది దీనిపై కేసులు వేయడం మొదలుపెట్టారు. ప్రారంభంలో ఆస్ట్రాజెనెకా కంపెనీ క్లెయిమ్‌లను వ్యతిరేకించింది. అయితే ఇటీవల కొవిషీల్డ్ అరుదైన సందర్భాల్లో టిటిఎస్ రక్తం గడ్డకట్టడం, బ్లడ్ ప్లేట్‌లెట్ కౌంట్ తక్కువవుతుందని అంగీకరించింది.

# రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దుచేసే కుట్ర ఎన్డీయేదే!

## భింద్ ర్యాలీలో రాహుల్ గాంధీ ధ్వజం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** రాజ్యాంగ మార్పులు, రిజర్వే షన్ల వ్యవహారంలో కాషాయ పార్టీ లక్ష్యంగా కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ తనదైన శైలిలో విమర్శలు దాడిచేసారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం భింద్‌లోజరిగిన ర్యాలీని ఉద్దేశించి రాహుల్ మాట్లాడారు. తాము ఎన్నికల్లో విజయం సాధిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని దాన్ని రదు చేస్తామని అమిత్‌షా సహా బిజెపి అగ్రనేతలు స్పష్టంగా చెప్పారని వెల్లడించారు. రాజ్యాంగం లోని దేశంలోని పేద ప్రజల ఆత్మ అని రాహుల్ అన్నారు. రాజ్యాంగాన్ని ఏ ఒక్కరూ తాకలేరని, ఈ ప్రపంచంలో ఏశక్తి దాన్ని మార్చలేదని కానీ బిజెపి నేతలు మాత్రం కలలు కంటున్నారని అన్నారు. బాబాసాహెబ్‌తోపాటుబ్రిటిషర్లతో పోరాడిన వ్యక్తులు ప్రజల గొంతుకగా రాజ్యాంగాన్ని తయారుచేసారని గుర్తుచేసారు. రాజ్యాంగాన్ని చెరిపేయడాన్ని రైతులు కార్మికులు సహించరని దాన్ని తాము కాపాడి తీరుతామని స్పష్టంచేసారు. కాగా మోడీప్రభుత్వం మూడోసారి అధికారపగ్గాలుచేపడితే బిజెపి దేశ రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నంచేస్తోందని కాంగ్రెస్ సహా విపక్షాలు కాషాయపార్టీపై ఆరోపణలు చేసున్నాయి. అయితే రాజ్యాంగాన్ని మార్చే ప్రసక్తేలేదని ప్రధానిమోడీ సహా బిజెపి అగ్రనేతలు పదేపదే చెపుతున్నారుచరాజ్యాంగాన్ని మార్చాలని రిజర్వేషన్లను రద్దుచేయాలని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కోరుకున్నా అది సాధ్యం కాదని ప్రధానిమోడీ అన్నారు. కాంగ్రెస్ విపక్ష ఇండియా కూటమి కుట్రలను ఛేదిం చేందుకే ఎన్డీయే కూటమికి 400కిపైగా సీట్లుకట్టబెట్టాలని ప్రజలనుకోరుతున్నట్లు మోడీ అన్నారు.

# పాక్‌కు బాలాకోట్ దాడుల సమాచారం ముందే ఇచ్చాం: ప్రధాని మోడీ



**బెంగళూరు, ఏప్రిల్ 30:** లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. 2019 నాటి పాకిస్తాన్ బాలాకోట్‌పై జరిపిన సర్జికల్ స్ట్రైక్స్ విషయాన్ని దాడి తర్వాత ఆ దేశానికి తెలిపామని అన్నారు. మంగళవారం కర్ణాటకలోని బాలాకోట్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రధాని మోడీ పాల్గొని మాట్లాడారు. వెనుక నుంచి దాడులు చేయడాన్ని మోడీ నమ్మడు. దేనినైనా ధైర్యంగా ముఖాముఖి చేస్తాడు. బాలాకోట్‌పై సర్జికల్ స్ట్రైక్ చేసిన తర్వాత మీడియాకు సమాచారం అందించాలని భద్రతా బలగాలు చెప్పాయి. ఈ విషయాన్ని అదే రాత్రి పాకిస్తాన్‌కు టెలిఫోన్ ద్వారా చెప్పడానికి ప్రయత్నం చేశాం. కానీ పాక్ టెలిఫోన్ కాల్‌కు స్పందించలేదు. తర్వాతే ఈ దాడుల విషయాన్ని ప్రపంచానికి తెలియజేశాం. మోడీ ఎటువంటి విషయాన్ని దాచిపెట్టడు. ప్రతి విషయాన్ని బహిరంగంగా వెల్లడిస్తాడు అని ప్రధాని మోడీ తెలిపారు. దేశంలో అమాయక ప్రజలకు బలి తీసుకోవాలనుకునేవారిని మోడీ హెచ్చరించారు. ఇది కొత్త భారత్ అని అన్నారు. పాకిస్తాన్‌లోని బాలాకోట్‌లో సర్జికల్ స్ట్రైక్స్ జరిపినప్పుడు, చాలా మంది కర్ణాటకలోని బాలాకోట్ అనుకున్నారు. అందుకే వెంటనే తాము సర్జికల్ స్ట్రైక్స్ సంబంధించి మీడియాకు సమాచారం ఇచ్చాం అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇక పుల్వామాలో జైష్ ఎ మొహమ్మద్ ఉగ్రవాదులు జరిపిన దాడులకు ప్రతీకారంగా భారత బలగాలు పాక్‌లోని బాలాకోట్‌పై దాడి చేసిన విషయం తెలిసిందే.

### కాంగ్రెస్ కనీసం ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమయ్యే సీట్లలో కూడా పోటీ చేయడం లేదు: ప్రధాని నరేంద్రమోడీ ఎద్దేవా

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోడీ విపక్షాలపై మాటల దాడి పెంచారు. మంగళవారం మహారాష్ట్రలోని సోలాపూర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారం సభలో ప్రధాని మాట్లాడారు. కాంగ్రెస్ కనీసం ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమయ్యే సీట్లలో కూడా పోటీ చేయడం లేదని ఎద్దేవా చేశారు. విదర్భ ప్రాంతంలో రైతుల దుస్థితికి ఎన్సీపి, కాంగ్రెస్ పార్టీయే కారణమని మండిపడ్డారు. దేశం కాంగ్రెస్ పార్టీకి 60యేళ్లు చాన్స్ ఇచ్చింది. ఈ 60 ఏళ్లలో ఎన్నో దేశాల రూపురేఖలు మారిపోయాయి. ఇక్కడ మాత్రం కాంగ్రెస్ కనీసం పొలాలకు నీళ్లు ఇవ్వలేకపోయింది. ఈ ప్రాంతం నుంచి ఒక పెద్ద లీడర్ 15 సంవత్సరాల క్రితం సిఎంగా చేశారు. కరువు ప్రాంతాలకు నీళ్లిస్తానని చెప్పి పదవిలోకి వచ్చాడు. కానీ ఆయన చెప్పినవేవీ జరగలేదు. ఇప్పుడు ఆయనను శిక్షించాల్సిన సమయం వచ్చింది అని మాజీ సిఎం సుశీల్‌కుమార్‌సిండేను ఉద్దేశించి ప్రధాని పరోక్షంగా వ్యాఖ్యానించారు. ప్రస్తుత ఎన్నికల్లో సుశీల్‌కుమార్ షిండే కుమార్తె ప్రణతి షిండే సోలాపూర్ నుంచి కాంగ్రెస్ ఎంపి బరిలో ఉన్నారు.

# నార్త్‌కరోలినాలో కాల్పులు నలుగురు పోలీసులు దుర్మరణం



**నార్త్‌కరోలినా(యుఎస్), ఏప్రిల్ 30:** నార్త్‌కరోలినా రాష్ట్రంలో కాల్పుల కలకలంచెలరేగింది. చార్లోట్‌లోని గాల్‌వే డ్రైవ్ వద్దనివసిస్తున్న ఓపాత నేరస్తుడు అక్రమంగా మారణాయుధాన్ని కలిగి ఉండటంతో అరెస్టు వారంట్ జారీచేసేందుకు వెళ్లిన పోలీసులపై నిందితుడు విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో నలుగురు పోలీసులు దుర్మరణం చెందగా మరో నలుగురు పోలీసులు గాయపడ్డారు. హుటాహుటిన రంగంలోకి దిగిన శ్వాట్ టీమ్‌లు ఎదురుకాల్పులు జరిపి నిందితుడిని మట్టుబెట్టాయి. అలాగే మరో ఇద్దరు అనుమానితులను అరెస్టుచేసాయి. ఈ విషయాన్ని చార్లోట్ మెక్లెన్‌బర్గ్ పోలీస్ డిపార్ట్‌మెంట్ సోషల్‌మీడియా ఖతాలోప్రకటించింది. మృతుల్లో ముగ్గురు యుఎస్ మార్షల్స్ టాస్క్‌ఫోర్స్‌కు చెందినవారని చార్లోట్‌మెక్లెన్‌బర్గ్ పోలీస్ ఛీఫ్ జానీ జెన్నింగ్స్ తెలిపారు. మరొకరు తమ డిపార్టుమెంట్‌కు చెందిన వారని చెప్పారు. చార్లోట్ నగరానికి పోలీస్ శాఖకు ఇది అత్యంత విషాదకరమైన రోజని మరన సమాజాన్ని సురక్షితంగా ఉంచేందుకు పనిచేస్తున్న కొందరు హీరోలు విధినిర్వహణలో భాగంగా కోల్పోయామని జెన్నింగ్ ఆవేదన వ్యక్తంచేసాడు.

మరోవైపు కాల్పుల ఘటన గురించి ఉన్నతాధికారులు అధ్యక్షుడు జోబైడెన్‌కు సమాచారం ఇచ్చారు. దీనితో ఆయన నార్త్‌క రోలినా గవర్నర్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు.

# ఎన్నికలకుముందు కేజ్రీవాల్‌ను ఎందుకు అరెస్టుచేసారు?

## ఇడిని నేరుగా ప్రశ్నించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** ఎన్నికలకు ముందు ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను ఎందుకు అరెసు చేసారని ఈడీని సుప్రీంకోర్టునేరుగా ప్రశ్నించింది. ఈడీ తనను అరెస్టుచేయడాన్ని సవాల్‌చేస్తూ సుప్రీంలో కేజ్రీవాల్‌పిటిషన్ దాఖలుచేయడంతో ఈపిటిషన్‌ను మంగళవారం సుప్రీంకోర్టు విచారించింది. విచారణసందర్భంగా జస్టిస్ సంజీవ్‌ఖన్నా మాట్లాడుతూ జ్యుడిషియల్ ప్రొసీడింగ్స్ లేకుండానే మీరు క్రిమినల్ ప్రొసీడింగ్‌ను ప్రారంభించవచ్చా అని ప్రశ్నించారు. ఢిల్లీ లిక్కర్‌పాలసీలో ఇంతవరకూ ఒక్క అటాచ్‌మెంట్ చర్యకూడా తీసుకోలేదని, ఒకవేళ జప్తు జరిగితే కేసుతో కేజ్రీవాల్‌కు ఉన్న సంబంధం ఏమిటో చూపించాలని జస్టిస్ ఖన్నా అన్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు కేజ్రీవాల్‌ను ఎందుకు అరెస్టు చేశారో చెప్పాలని అడిగారు. ఈ కేసులో ఇంతవరకూ కేజ్రీవాల్‌కు ఉన్న సంబంధాన్ని ఈడీ వెలికి తీయలేకపోవడం విచిత్రంగా ఉందని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు.

# ఫ్రాన్స్ వర్సిటీకి పాకిన పాలస్తీనా అనుకూల నిరసనలు

## టెంట్ల నుంచి విద్యార్థులను ఈడ్చిపారేసిన పోలీసులు



**పారిస్, ఏప్రిల్ 30:** పాలస్తీనా అనుకూల నిరసనలతో అమెరికాలో ప్రఖ్యాత యూనివర్సిటీలు అట్టుడుకుతున్న విషయం తెలిసిందే. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధంలో పాలస్తీనాకు అనుకూలంగా విద్యార్థులు రోజురోజుకూ నిరసనలు తీవ్రతరం చేస్తున్నారు. తరగతుల బహిష్కరణతో పాటు విద్యార్థుల నిరసనలు, అరెస్టులతో వర్సిటీ లన్నీ అట్టుడుకుతున్నాయి. ఇప్పుడు తాజాగా ఈ నిరసనలు ఫ్రాన్స్ యూనివర్సిటీలకు కూడా పాకాయి. సోమవారం పారిస్‌లోని ప్రతిష్ఠాత్మక సోర్బోన్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు నిరసనలకు దిగారు. వర్సిటీ ప్రాంగణంలో టెంట్లు ఏర్పాటున చేసి పాలస్తీనాకు అనుకూలంగా నిరసన తెలుపుతున్నారు. అధికారులు నిరసన తెలుపుతున్న విద్యార్థులను విశ్వవిద్యాలయం బహిష్కరించారు. దీంతో అక్కడ గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన పోలీసులు నిరసనకారులను ఎక్కడికక్కడ అరెస్టు చేస్తున్నారు. విద్యార్థులను టెంట్ల నుంచి పోలీసులు ఈడ్చిపడేసి వాటిని అక్కడి నుంచి తొలగించారు. ఇందుకు సంబంధించిన విడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

**అట్టుడుకుతున్న వర్సిటీలు.. 900 మంది అరెస్టు**

మరోవైపు విద్యార్థుల అరెస్టులు, తరగతుల బహిష్కరణతో గత కొన్ని రోజులుగా అమెరికా వర్సిటీలు అట్టుకుడుతున్నాయి. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధంలో పాలస్తీనాకు అనుకూలంగా విద్యార్థులు రోజురోజుకూ నిరసనలు తీవ్రతరం చేస్తున్నారు. ఇక న్యూయార్క్‌లోని కొలంబియా వర్సిటీలో ఈ నెల 18న జరిగిన సామూహిక అరెస్టుల తర్వాత అమెరికా వ్యాప్తంగా ఉన్న వర్సిటీల్లో సుమారు 900 మందిని పోలీసులు అరెస్టు చేసినట్లు యుఎస్ మీడియా తెలిపింది. ఇదిలా ఉండగా ప్రముఖ హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో నిరసనకారులు పాలస్తీనా జెండాను ఎగురవేయడం కలకలం సృష్టించింది.

**వైట్‌హౌస్‌ను తాకిన నిరసన సెగలు**

మరోవైపు ఈ నిరసనల సెగలు అమెరికా అధ్యక్షుడి నివాస భవనమైన వైట్‌హౌస్‌ను కూడా తాకాయి. బైడెన్ వైట్‌హౌస్‌లో ఇచ్చే ఎన్నికల యేడాది విందుకు హాజరైన వేలాది జర్నలిస్టులు, రాజకీయ నాయకులు, సెలబ్రిటీలను నిరసనకారులు విమర్శించారు. పాలస్తీనాకు స్వేచ్ఛ ఇవ్వండి అంటూ నినాదాలు చేశారు.

# కరోనా జన్యు గుట్టువిప్పిన శాస్త్రసవేత్తకు చైనా వేధింపులు

**షాంఘై, ఏప్రిల్ 30:** చైనాలో వెలుగుచూసి ప్రపంచాన్ని వణికించిన కరోనా వైరస్ సీక్వెన్స్‌ను తొలిసారి ప్రచురించిన శాస్త్రవేత్త ఇప్పుడు అష్టకష్టాలు పడుతున్నాడు. కొంతకాలంగా ఆ దేశాధికారుల నుంచి వేధింపులన ఎదుర్కొంటున్నాడు. తాజాగా ఆయన పనిచేస్తున్న ల్యాబ్ నుంచి వెళ్లిపోవాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. దాంతో చేసేది లేక అదే ల్యాబ్ ఎదుట ఆయన నిరసనకు దిగాడు. తనతోపాటు తన బృందాన్ని కూడా ప్రయోగశాల నుంచి బయట వెళ్లాలని అధికారులు ఆదేశించారని పేర్కొంటూ వైరాలజిస్టు జాంగ్ యోంగ్‌జెన్ ఓ సామాజిక మాధ్యమంలో పోస్టు చేశాడు. వర్షం కురుస్తున్నప్పటికీ ఆదివారం నుంచి ల్యాబ్ వెలుపలే కూర్చొని నిరసన చేపట్టినట్లు అందులో పేర్కొన్నాడు. అనంతరం ఆ పోస్టును ఆయన తొలగించినప్పటికీ.. కార్యాలయం బయటే ఆందోళన కొనసాగిస్తున్నట్లు తెలిసింది. దీనిపై స్పందించాలని మీడిగా కోరగా.. మాట్లాడేందుకు అనువైన పరిస్థితులు లేవని బదులిచ్చాడు. జనవరి 2020లో కొవిడ్-19కు కారణమైన వైరస్ సీక్వెన్స్‌ను ప్రచురించిన మొదటి చైనా శాస్త్రవేత్తగా జాంగ్ నిలిచారు. నాటి నుంచి ఆయనపై వేధింపులు మొదలైనటుల్ల సమాచారం.

డిమోషన్లతోపాటు పలు కార్యక్రమాల్లో బహిష్కరణలు వంటివి ఎదుర్కొంటున్న క్రమంలోనే తాజా పరిణామాలు చోటుచేసుకున్నాయి. మరోవైపు కరోనా వైరస్‌పై పరిశోధనలు చేసే శాస్త్రవేత్తల మీద ఒత్తిడి పెంచడంతోపాటు వారిని నియంత్రించేందుకు చైనా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా కరోనా వైరస్ వ్యాప్తి నిరోధానికి సంబంధించి చర్యలను పరిశీలించే వారిని కూడ చాలాకాలంగా బీజింగ్‌లోని జిన్‌పింగ్ సర్కారు ఇబ్బందులు పెడుతోంది.

# ట్రక్కు కారు ఢీ, చిన్నారి సహా ఆరుగురు మృతి

**భాగల్పూర్, ఏప్రిల్ 30:** ట్రక్కు, కారు ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురు చనిపోయారు. వీరిలో ఒకచిన్నారి కూడా ఉంది. భారీ లోడుతో ఉన్న ట్రక్కు అదుపుతప్పి బోల్తావేయడం అటుగా వస్తున్న ఎస్‌యువిపై పడటంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. 80వ జాతీయ రహదారిపై జరిగిన ఈప్రమాదస్థలికి పోలీసులు వెనువెంటనే చేరుకున్నారు. ఆమాపూర్‌గ్రామం వద్ద జరిగిన ఈప్రమాదంలో ఎస్‌యువి నుజ్జునుజ్జయింది. ఎస్‌యువిలోప్రయాణిస్తున్న వారు ఒక పెళ్లి విందుకు హాజరయ్యేందుకు వెళుతున్నారు. ముంగేర్‌లోని ధాపారినుంచి ఖహల్‌గాంవ్‌లోని శ్రీమత్‌పూర్‌గ్రామానికి వెళుతుండగా ఈ ప్రమాదంజరిగి మృత్యులోకానికి వెళ్లిపోయారు. ఇనుపరాడ్లతో వేగంగా వెళుతున్న ట్రక్కు రోడ్డుపైనే తిరబడి కారుపైపడిపోయింది. ఇందుకు కారణం ట్రక్కు టైరుపేలిపోవడమేనని పోలీసులు చెపుతున్నారు.

# 'పోల్' పదనిసలు



మంగళవారం న్యూఢిల్లీలో నామినేషన్ వేస్తున్న బిజెపి అభ్యర్థి బన్సూరి స్వరాజ్

# 400 సీట్ల లక్ష్యం సాధిస్తాం: రాజ్‌నాథ్ సింగ్



**లక్నో, ఏప్రిల్ 30:** లోక్‌సభ ఎన్నికల్లో 400 పైగా సీట్ల లక్ష్యాన్ని భారతీయ జనతా పార్టీ సాధించి తీరుతుందని, కేంద్రంలో మూడోసారి తమ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని దేశ ప్రజల స్థిర నిశ్చయంతో ఉన్నారని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ పొత్తు ఎలాంటి ప్రభావం చూపించదని, కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా యూపీ ప్రజలు లబ్ధి పొందుతున్నారని రాజ్‌నాథ్ చెప్పారు. కుల, మత ప్రసక్తి లేకుండా ఎలాంటి వివక్షతకు తావులేని విధంగా తాము పనిచేస్తున్నామని, ప్రజలు కూడా దీనిని అర్థం చేసుకున్నారని అన్నారు. విపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో కూడా ఎలాంటి పస లేదని, తాము అమేథీ, రాయబరేలిలో కూడా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. దక్షిణాదిలోనూ బీజేపీ మంచి ఫలితాలను సాధిస్తుందని రాజ్‌నాథ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి పాపులారిటీకి తిరుగులేదని, దక్షిణాదిలోనూ బీజేపీ సీట్లు కచ్చితంగా పెరుగుతాయిని చెప్పారు. కేరళ, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణలో తాను పర్యటించానని ఆయా చోట్ల వాతావరణం బీజేపీకి అనుకూలంగా ఉందని తెలిపారు. భారత్ సామాజిక వ్యవస్థలో రిజర్వేషన్లు అంత ర్జాతీయలో భాగమని, అవి యధాతథంగా కొనసాగుతాయని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. రాజ్‌పుత్ ఓటర్లతో బీజేపీ పటిష్ఠ బంధం కలిగి ఉందనే విషయం అందిరికీ తెలిసిందేనని అన్నారు. 'రిజర్వే షన్లు ఉన్నాయి. అలాగే ఉంటాయ్ను అని ఆయన స్పష్టం చేశారు. రాజ్‌నాథ్ సింగ్ తాజా లోక్‌సభ ఎన్నికల్లో లక్నో నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ఈ నెల 29న ఆయన నామినేషన్ వేశారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి కూడా రాజ్‌నాథ్ నామినేషన్ కార్యక్రమం పాల్గొన్నారు. లోక్‌సభ 5వ విడద ఎన్నికల్లో భాగంగా 20న లక్నోలో పోలింగ్ జరుగనుంది. ఒకప్పుడు మాజీ ప్రధాని దివంగత వాజ్‌పేయి ప్రాతినిథ్యం వహించిన లక్నోనియోజకవర్గంలో రాజ్‌నాథ్ వరుసగా మూడోసారి గెలుపును ఆశిస్తున్నారు. లక్నో నుంచి ఆయనపై సమాజ్‌వాది పార్టీ అభ్యర్థి రవిదాస్ మెహ్రోత్రా పోటీ చేస్తున్నారు.

# ఓటర్ల సంఖ్యను పెంచడానికి కొత్త వ్యూహం



**భోపాల్, ఏప్రిల్ 30:** లోక్‌సభ ఎన్నికల రెండు దశలు ఇప్పటికే పూర్తయ్యాయి. ఇది వరకు నమోదైన విధంగా తక్కువ ఓటింగ్ శాతాన్ని ఓటింగ్ శాతాన్ని పరిష్కరించడానికి లేదా ఓటింగ్ శాతాన్ని పెంచుకోవడానికి భోపాల్ అధికారుల ఓ కొత్త వ్యూహాన్ని రూపొందించారు. ఓటు ప్రాముఖ్యతను గుర్తించిన ఓటర్లను ఆకర్షించడానికి లక్కీడ్రా నిర్వహించడానికి అధికారులు కంకణం కట్టుకున్నారు. మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికే 13 ఎంపీస్థానాలకు ఓటింగ్ ప్రక్రియ పూర్తయింది. మిగిలిన స్థానాలకు మూడు, నాలుగవ దశల్లో ఓటింగ్ జరగనుంది. ఈ దశల్లో ఓటర్లను ఎక్కువ సంఖ్యలో ఆకర్షించడానికి పోలింగ్ రోజు ప్రతి రెండుగంటలకు ఒక లక్కీడ్రా నిర్వహించడానికి అధికారులు సంకల్పించారు. లక్కీడ్రా డైమండ్ రింగ్స్, రిఫ్రిజిరేటర్‌లు, టెలివిజన్ వంటి ఆకర్షణీయమైన బహుమతులు అందించనున్నారు. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో మధ్యప్రదేశ్ అంతటా 8.5శాతం ఓటింగ్ తగ్గింది. 2019ఎన్నికలలో కూడా ఓటింగ్ శాతం 65.7%మాత్రమే. ఈసారి మాత్రం ఓటు హక్కును తప్పకుండా అందరూ ఉపయోగించుకోవాలని అనే నేపథ్యంలో ఈ లక్కీడ్రా విధానం ప్రవేశపెట్టారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కౌశలేంద్ర విక్రమ్ సింగ్ ఈ లక్కీడ్రా గురించి మాట్లాడుతూ.. పోలింగ్ రోజు ప్రతి బ్రూట్ వద్ద ఉదయం 10గంటలకు, మధ్యాహ్నం 3గం.లకు, సాయంత్రం 6గం.కు లక్కీడ్రాలో విజేతలను ప్రకటిస్తాము. ఎన్నికలు పూర్తయిన ఒకటి లేదా రెండు రోజుల్లో వారికి గిఫ్ట్ ఇచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఓటరులో చైతన్యాన్ని తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్షమని కౌశలేంద్ర పేర్కొన్నారు. భోపాల్ పార్లమెంటరీ నియోజకవర్గం 2,097పోలింగ్ బూతులను కలిగి ఉంది. పోలింగ్ రోజున ప్రతి పోలింగ్ బూత్ వద్ద ఒక వాలంటీర్‌ను నియమిస్తారు. ఓటు వేసిన తరువాత ఓటరు పేరు, మొబైల్ నెంబర్ రాసి వారి దగ్గర ఇవ్వాల్సి ఉంటుంది. ఆ తరువాత జరిగే లక్కీడ్రాలో విజేతలను ఎంపిక చేయడం జరుగుతుంది.

# హింజలిలో నామినేషన్ దాఖలు చేసిన నవీన్ పట్నాయక్



**భువనేశ్వర్, ఏప్రిల్ 30:** ఒడిషా సీఓఎం, బీజేడీ చీఫ్ నవీన్ పట్నాయక్ గంజా జిల్లా హింజలి అసెంబ్లీ స్థానం నుంచి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆయనవెంట పలువురు సీనియర్ నేతలు ఉన్నారు. కంతబంజి, హింజలి అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి సీంఎ నవీన్ పట్నాయక్ అసెంబ్లీ బరిలో నిలిచారు. లోక్‌సభ ఎన్నికలతోపాటు13 నుంచి జూన్ 1వరకు ఒడిశా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇక ఒడిసాలో ప్రధానంగా బీజేపీ, బీజేడీ మధ్య పోటీ నెలకొనగా కొన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ కొంతమేర ప్రభావం చూపే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇక బీజేపీ, బీజేడీ మధ్య కుమ్మక్కయ్యాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇటీవల ఎన్నికల ప్రచార ర్యాలీలో ఆరోపించారు. ఈ రెండు పార్టీలు వివాహ బంధంతో ఒక్కటయ్యాయని పైకి మాత్రం ఒకరిపై ఒకరు పోటీ చేస్తున్నట్లు నటిస్తాయిని ఎద్దేవా చేశారు. మోడీ, నవీన్‌పట్నాయక్ కద్దిమంది సంపన్నుల బాగుకోసం పనిచేస్తారని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యే రాజీనామా, బిజెపిలో చేరిక

**భోపాల్, ఏప్రిల్ 30:** ఎన్నికల వేళ మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు వరుసవెంబడి షాక్‌లు తగులుతున్నాయి. ఇండోర్ అభ్యర్థి పోటీనుంచి ఉపసంహరించుకున్న షాక్‌నుంచి తేరుకోకముందే పార్టీసీనియర్ ఎమ్మెల్యే రామ్‌నివాస్‌రావత్ రాజీనామాచేసారు. కాంగ్రెస్‌కు రాజీనామాచేసి వెంటనే బిజెపిలో చేరారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు సీనియర్ నేత రామ్‌నివాస్‌రావత్ దూరం కావడం కాంగ్రెస్ పార్టీకి గట్టిషాక్ అనే చెప్పాలి. రామ్‌నివాస్ షియోపూర్ అసెంబ్లీ నియోజకవర్గంనుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఎన్నికల సమయంలో అటు గుజరాత్‌లోను, ఇటు మధ్యప్రదేశ్‌లోను కాంగ్రెస్‌కకు ఎదురవుతున్న వరుస షాక్‌లు పార్లమెంటు ఎన్నికల పోలింగ్‌పై ప్రభావంచూపిస్తాయని పరిశీలకులఅంచనా. పార్టీ నేతలు సైతం ఇలాంటి నాయకులను టికెట్లకోసం ఎంపికచేయవద్దని, కష్టపడి అంకితభావంతో పార్టీలో ఉన్న వారిని ఇప్పటికైనా గుర్తించాలని హైకమాండ్‌కు విజ్ఞప్తులు చేస్తున్నారు.

# అభ్యంతరకర విడియోల ఘటన.. ఎంపీ ప్రజ్వల్‌పై సస్పెన్షన్ వేటు



**బెంగళూరు, ఏప్రిల్ 30:** కర్ణాటక రాజకీయాల్లో అభ్యంతరకర వీడియోలపై దూమారం రేగడంతో ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపై వేటుపడింది. హసన్ సిటింగ్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపైవచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలు కన్నడ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. అదే సమయంలో జేడీఎస్ కీలక నిర్ణయం తీసుకుంది. మంగళవారం ప్రజ్వల్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఈ మేరకు పార్టీ కోర్ కమిటీ నిర్ణయం తీసుకుంది. అలాగే ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఇదిలా ఉంటే. ఈ పరిణామానికిముందు ప్రజ్వల్ బాబామ్, మాజీ ముఖ్యమంత్రి హెచ్.డి. కుమారస్వామి మీడియాతోమాట్లాడారు. ఈ వివాదం వెనుక కర్ణాట ఉపముఖ్యమంత్రి డేకే శివకుమార్ హస్తం ఉందని ఆరోపించారు. వెంటనే ఆయన్ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. 'ఆ వీడియో్లో ప్రజ్వల్ ముఖం కనిపిస్తోందా? అవి అతడివేన్న ఆధారం ఏంటి? అయినా సరే నైతికతక ఆధారంగా చర్యలు ఉంటాయి అని వ్యాఖ్యానించారు.

1-5pg10.qxd:1-5pg10.qxd 01/01/01 6:20 AM Page 1



# టి 20 టీమిండియా కెప్టెన్‌గా రోహిత్



## వైస్ కెప్టెన్‌గా హార్ధిక్ పాండ్యా
## పంత్ ఇన్, రాహుల్ ఔట్
## 15 మందితో జట్టును ప్రకటించిన బిసిసిఐ

**ఢిల్లీ:** వెస్టిండీస్, యూఎస్ వేదికగా జూన్ నుండి ప్రారంభమయ్యే ఇంటర్నేషనల్ టీ 20 ప్రపంచ కప్ టోర్నీ-2024లో పాల్గొనే టీమిండియా జట్టును భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రకటించింది. రోహిత్ శర్మ నాయకత్వంలో జరుగనున్న ఈ మెగా టోర్నీ కోసం 15 మందితో కూడిన టీమిండియా జట్టు పేర్లను వెల్లడించింది. అహ్మదాబాద్ వేదికగా మంగళవారం జరిగిన సెలక్షన్ కమిటీ సమావేశంలో కమిటీ ఛైర్మన్ అజిత్ అగార్కర్ జట్టు పేర్లను ప్రకటించాడు. రోహిత్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. వైస్ కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా ఎంపికయ్యాడు. ఈ జట్టులో రిషబ్ పంత్, సంజు శాంసన్, యుజువేంద్ర చావల్, శుభమన్ గిల్ కూడా చోటు దక్కించుకున్నారు. అయితే కేఎల్ రాహుల్‌కు మాత్రం టీమిండియా జట్టులో స్థానం దక్కలేదు. కమిటీ ఛైర్మన్ ప్రకటించిన టీ 20లో పాల్గొనే టీమిండియా పూర్తి జట్టులో బ్యాట్స్‌మన్లుగా రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్‌లు, వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్, సంజు శాంసన్, ఆల్ రౌండర్లుగా హార్దిక్ పాండ్య (వైస్ కెప్టెన్), శివమ్ దూబే, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్‌లు, బౌలర్లుగా కుల్దీప్ యాదవ్, యజ్వేంద్ర చాహల్, అర్ష్‌దీప్ సింగ్, జస్ప్రిత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్‌లు ఉన్నారు. ఈ సారి టీ 20 ప్రపంచ కప్‌కు యూఎస్, వెస్టిండీస్ వేదికగా జరగనున్నాయి. భారత్ తన తొలి మ్యాచ్‌ను జూన్ 5వ తేదీన ఐర్లాండ్‌తో ఆడ నుంది. ఇక ఈ మెగా టోర్నీ ప్రారంభ మ్యాచ్‌లో ఆ తిధ్య అమెరికాతో కెనడా తలపడనుంది. గ్రూప్ ఏలో ఉన్న భారత్-పాక్ జట్టు న్యూయార్క్ వేదికగా జూన్ 9వ తేదీన తలపడనున్నాయి. మొత్తంగా ఈ ప్రపంచ కప్ సిరీస్‌లో మొత్తం 20 జట్లు పోటీ పడనున్నాయి. అమెరికాలో 3, వెస్టిండీస్‌లో 6 వేదికల్లో మొత్తం 55 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఫైనల్ మ్యాచ్ జూన్ 29వ తేదీన నిర్వహించనున్నారు. కాగా అత్యంత ఉత్కంఠ భరితంగా సాగుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్, 17వ సీజను త్వరలో ముగియనుంది. ఈ నేపధ్యంలో మరో నెల రోజుల్లో ప్రారంభం కానున్న ఇంటర్నేషనల్ టీ 20 వరల్డ్ కప్ టోర్నీ-2024కి సంబంధించి క్రికెట్ అభిమానుల్లో ఫీవర్ మొదలైంది. ఇప్పుడు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) నిర్వహిస్తున్న ప్రపం కప్‌పై క్రికెట్ లవర్స్ ఫోకస్ అంతా మళ్లుతోంది. ఈ టీ 20లో పాల్గొనే టీమ్‌ను అన్ని దేశాల కంటే ముందు న్యూజిలాండ్ తమ జట్టును ప్రకటించింది. ఇక భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) కూడా టీమిండియా జట్టు కూర్పుపై ఇప్పటి వరకూ కసరత్తు చేసింది. ఈ నేపధ్యంలో బీసీసీఐ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ అహ్మదాబాద్ వేదికగా మంగళవారం భేటీ అయింది. ఇప్పటికే రోహిత్ శర్మకు టీమిండియా జట్టు కెప్టెన్సీని కట్టబెట్టే విషయంపై క్లారిటీ వచ్చింది. ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో పర్‌ఫార్మెన్స్, ఫామ్ ఆధారంగా ప్లేయర్లను ఎంపిక చేసింది. ఈ నేపధ్యంలో టీ 20లో పాల్గొనేందుకు టీమిండియా జట్టును బీసీసీఐ మంగళవారం ప్రకటించింది.

# ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీకి పాక్ ఆతిథ్యం

## మూడు నగరాలను ఎంపిక చేసిన దాయాది దేశం




**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛాంపియన్స్ ట్రోఫీ వేదికల విషయంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. 2025లో జరగనున్న టోర్నీ కోసం ఆతిథ్యం ఇచ్చేందుకు ముందుకొచ్చింది. ఇందుకు గాను పాకిస్థాన్‌లోని లాహోర్, రావల్పిండి, కరాచీలను ఎంపిక చేసింది. ఈ టోర్నీకి సంబంధించి తమ షెడ్యూల్‌తో పాటు, ఈ నగరాల పేర్లను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌కు పంపించింది. ఈ నేపధ్యంలో ఐసీసీకి చెందిన భద్రతా విభాగం పాకిస్తాన్‌కు వచ్చి ప్రతిపాదిత మూడు వేదికలను పరిశీలించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా వాళ్లు చేసిన ఏర్పాట్లను పర్యవేక్షించిన ఈ బృందం అందుకు ఒకె చెప్పినట్లు సమాచారం. కాగా పాకిస్థాన్ చివరిసారిగా 1996 ఐసీసీ వన్డే వరల్డ్ కప్‌నకు ఆతిథ్యం ఇచ్చింది. తదుపరి 2009 ఛాంపియన్స్ ట్రోఫీ, 2011 వరల్డ్ కప్ నిర్వహించే అవకాశం వచ్చింది. కానీ 2009లో లాహోర్‌లో శ్రీలంక ప్లేయర్లపై ఉగ్రదాడి జరగడం వల్ల భద్రతా కారణాల రీత్యా ఆ రెండు ఈవెంట్లను అక్కడి నుండి తరలించారు. చివరిసారిగా 2012-2013లో టీమిండియా పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగాయి. ఆ సమయంలో పాకిస్థాన్ క్రికెట్ టీమ్ భారత్‌లో పర్యటించింది. కానీ ఆ తర్వాత ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇరు దేశాల మధ్య సరిహద్దు, ఇతర సమస్యల కారణంగా భారత్, పాక్ జట్లు ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడటం లేదు. ఐసీసీ ఈవెంట్లలో మాత్రం తలపడుతున్నాయి. గత ఏడాది పాకిస్థాన్ వేదికగా జరగాల్సిన ఆసియా కప్‌ను కూడా హైబ్రిడ్ మోడల్‌లోనే నిర్వహించారు. టీమిండియాను పాకిస్థాన్‌ను పంపేందుకు భారత ప్రభుత్వం నిరాకరించడంతో మధ్య మార్గంగా హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించారు. అయితే 2025 మెగా టోర్నీ కోసం వేదికను మార్చడం లేదా గత ఆసియా కప్ స్టైల్‌లోనే హైబ్రిడ్ మోడల్‌ను ఏర్పాటు చేయడంపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. అలాగే భవిష్యత్‌లో పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు కూడా జరిగ విషయమై దాదాపు దారులన్నీ మూసుకుపోయాయి. కనీసం ఛాంపియన్స్ ట్రోఫీ కోసం కూడా టీమిండియా పాకిస్థాన్ గడ్డకు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. అవసరమైతే వేదిక మార్చడం లేదంటే హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించడమే మార్గమని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు బావిస్తోంది. ఇదే సమయంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఛాంపియన్స్ ట్రోఫీకి సబంధించిన మ్యాచ్‌లకు తమ దేశంలో వేదికలను ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే ఆస్ట్రేలియా ముందుకొచ్చింది. మరికొన్ని దేశాలు కూడా ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్‌లు నిర్వహించేందుకు వీలుగా వేదికలు ఇచ్చేందుకు ఆసక్తి చూపడంతో త్వరలో వీటిపై బిసిసిఐ, పిసిబిలు ఒక నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి.




# టాప్స్‌లోకి ఆర్చర్ దీపిక

**ఢిల్లీ:** రెండు రోజుల క్రితమే షాంఘై వేదికగా ముగిసిన ఆర్చరీ వరల్డ్ కప్ గ్రూప్ స్టేజ్-1లో మహిళల వ్యక్తిగత రికర్వ్ ఈవెంట్‌లో రజతం గెలిజిన భారత్ సీనియర్ రికర్వ్ ఆర్చర్ దీపికా కుమారి టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్ (టాప్స్)లో చోటు దక్కించుకుంది.

ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఉన్న మిషన్ ఒలింపిక్ సెల్ (ఎంవోసీ) ఈ నిర్ణయం తీసుకుంది. గత ఏడాది బిడ్డకు జన్మ నివ్వడంతో ఆటకు దూరమైన దీపిక ఇటీవల దేశవాళీతో పాటు, అంతర్జాతీయ స్థాయిలోనూ రాణిస్తోంది. దీపికతో పాటు, మరో ఆర్చర్ మృణాల్ చౌహాన్, స్కాష్ ప్లేయర్లు అనంత్ సింగ్, అభయ్ సింగ్, వెలవన్ సెంధిల్ కుమార్‌ను టాప్స్‌లో చేర్చుతున్నట్లు ఎంవోసీ ఒక ప్రకటనలో తెలిపింది.



# థామస్ కప్ టోర్నీలో క్వార్టర్స్‌లోకి భారత్

**ఢిల్లీ:** థామస్ అండ్ ఉబర్ కప్ ఫైనల్స్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్ షట్లర్లు తమ జోరు కొనసాగిస్తున్నారు. చైనాలోని చెంగ్డూ వేదికగా జరుగుతున్న ఈ ఈ వెంట్‌లో భాగంగా భారత్ 5-0 తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తుగా ఓడింది. దీంతో క్వార్టర్స్‌లో బెర్త్ ఖరారు అయింది. ముగ్గురు సింగిల్స్ ఆటగాళ్ల హెచ్‌ఎస్ ప్రణయ్, కిడాంబి శ్రీకాంత్, కిరణ్ జార్జితో పాటు, డబుల్స్‌లో స్టార్ జోడీ సాత్విక్-చిరాగ్, అర్జున్-ధృవ్ వరుస విజయాలతో అదరగొట్టారు. మొదటి సింగిల్స్‌లో ప్రపంచ 9వ ర్యాంకర్ హెచ్‌ఎస్ ప్రణయ్ 21-15, 21-15 తేడాతో హ్యారీ హువాంగ్‌ను ఓడించి భారత్‌ను ఆధిక్యంలోకి తెచ్చాడు. ఆ తర్వాత డబుల్స్ జోడీ సాత్విక్-చిరాగ్ 21-17, 19-21, 21-15 తేడాతో ప్రపంచ 3వ ర్యాంకు జంట బెన్ లేన్-సీన్‌ను ఓడించింది. రెండో సింగిల్స్‌లో శ్రీకాంత్ 21-16, 21-19తో నదీమ్ దల్విపై వరుస సెట్లలో గెలిచి భారత్‌కు విజయాన్ని ఖాయం చేశాడ,. రెండో డబుల్స్‌లో అర్జున్-కపిల్ ద్వయం 21-17, 21-19 తేడాతో రోరీ ఈస్టన్-అలెక్స్ గ్రీన్‌పై గెలిచింది. ఇక ఆఖరి సింగిల్స్‌లో కిరణ్ జార్జి 21-18, 21-12 తేడాతో చమన్ చౌలన్‌ను ఓడించి ఇంగ్లండ్‌పై విజయాన్ని పరిపూర్ణం చేశాడు..

# ధర పెరిగినా తగ్గని డిమాండ్!

## త్రైమాసికంలో 20% పెరుగుదల

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** బంగారం ధరలు పెరిగినా కొనుగోళ్లలో ఏమీ మార్పులు లేవు. మార్చితో ముగిసిన త్రైమాసికంలో దేశవ్యాప్తంగా పసిడి గిరాకీ వార్షికప్రాతిపదికన 8శాతంపెరిగి 136.6 టన్నులకు చేరింది. బలమైన ఆర్థిక పరిస్థితులే అందుకు కారణమని ప్రపంచ స్వర్ణమండలి వెల్లడించింది. ఆర్బీఐ పెద్ద ఎత్తున కొనుగోలు చేయడం కూడా డిమాండ్ పుంజుకోవడానికి దోహదంచేసింది. జనవరి మార్చి త్రైమాసికంలో బంగారం డిమాండ్ విలువ పరంగా క్రితం ఏడాదితో పోలిస్తే 20శాతం పెరిగి 75,470 కోట్లకు చేరింది మొత్తం పసిడి గిరాకీలో ఆభరణాల వాటా 95.5 టన్ను లు. ఇది వార్షికప్రాతిపదికన నాలుగుశాతం పెరిగింది. పెట్టుబడులకోసం కొనుగోలు చేసే బంగారం కడ్డీలు, నాణేలు ఇత రత్రా 19శాతం పుంజుకుని 41.1 టన్నులకు పెరిగింది. భారత్‌లో కొనసాగుతున్న బలమైన స్థూల ఆర్థిక వాతావరణమే బంగారు ఆభరణాల గిరాకీకి దోహదం చేసిందని ప్రపంచ పసిడి మండలి ఇండియా సిఇఒ సచిన్‌జైన్ తెలిపారు. మార్చిలో ధరలు ఒక్క సారిగా పెరగడంతో చివరి లో విక్రయాలు నెమ్మదించా యని వెల్లడించారు. ఈ ఏడాది మొత్తం బంగారం గిరాకీ 700 నుంచి 800 టన్నులకు చేరవచ్చని జైన్ అంచనా. 2023లో ఇది 747.5 టన్నులుగా ఉన్న సంగతి తెలిసిందే. సాధారణంగా పసిడి ధరలు తగ్గినపుడు భారత్,చైనా వంటి మార్కెట్లలో కొనుగోళ్లు పుంజుకుం టాయన్నారు. పాశ్చాత్య మార్కెట్‌లో మాత్రం ధరలు పెరిగినపుడు డిమాండ్ ఎగబాకుతుందని గుర్తుచేసారు. కానీ ఈ సారి ధోరణి అందుకు భిన్నంగా కనిపించిందని చెప్పారు. ఆభరణాలతో పాటు బంగారం బిసెనకట్లు, నాణేలు, ఈటీఎఫ్‌లకు గిరాకీ పెరిగిందని తెలిపారు. ఆర్‌బిఐబంగారం కొనుగోళ్లనుపెంచడం కూడా డిమాండ్ పుంజుకోవడానికి దోహదంచేసిన మరోకారణమని జైన్ అన్నారు. 2023 మొత్తంలో 16 టన్నులుకొను గోలు చేసిన కేంద్ర బ్యాంకు ఈసారి ఒక్కమార్చి త్రైమాసి కంలోనే 19 టన్ను లు కొన్నట్లు తెలి పారు. రాబోయే రోజుల్లోనూ దీన్ని కొనసాగిస్తామని ఆర్బీఐ తెలిపింది. విలువల పరంగా చూస్తే ఆభరణాల వాటా 15శాతం పెరిగి 52,750కోట్లకు చేరింది. పెట్టుబడుల వాటా 32శాతం పెరిగి 22,720 కోట్లకు చేరింది. మొత్తంగా కొనుగోళ్ల విలువ మార్చి త్రైమాసికంలో 20శాతం పెరిగి 75,470 కోట్లకు చేరింది. మరోవైపు భారత్‌లో బంగారం పునర్వినియోగం పదిశాతం పెరిగి 38.3 టన్నులకు చేరింది. మొత్తం 2024 తొలి మూడు నెలల వ్యవధిలో బంగారం దిగుమతులు 25శాతం పెరిగి 179.4 టన్నులకు చేరాయి. ఈ త్రైమాసికంలో పదిగ్రాముల సగటు ధర 55,247.20 రూపాయలుగా నమోదయింది.




# 49% క్షీణించిన ఇండియన్ ఆయిల్ నికరలాభం!

**ముంబయి, ఏప్రిల్ 30:** ప్రభుత్వరంగ సంస్థ అయిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నాలుగో త్రైమాసికంలో నికరలాభాలు 49శాతం క్షీణించాయి. మార్చి మాసాంతానికి ఉన్న త్రైమాసికంలో నికరలాభం 5148 కోట్లుగా నమోదయింది. వార్షిక పద్ధతిన చూస్తే నికరలాభం భారీగా క్షీణించిందనే చెప్పాలి. గత ఏడాది ఇదే త్రైమాసికంలో నికరలాభం 10,289.82 కోట్లుగా ఉంది. క్రమానుగతంగా చూస్తే నికరలాభం రానురాను 42.97శాతం మేర క్షీణించి 9029.56 కోట్లుగా ఉన్న గత త్రైమాసికం నుంచి కూడా క్షీణించింది. కంపెనీ రాబడులు కూడా 3.06శాతం క్షీణించాయి. 2,23,649.85 కోట్లుగా నమోదయింది. గత ఏడాది ఇదేకాలంలో 2,30,711.56 కోట్లు ఉన్న రాబడులు క్షీణించాయి. ఇక త్రైమాసికం వారీగా చూసినా రాబడులు 2,26,892.08 కోట్లుగా ఉంది. ఆ మొత్తం నుంచి కూడా క్షీణించినట్లు స్పష్టం అయింది. కంపెనీ మొత్తం రాబడులు 2,25,103.37 కోట్లుగా నమోదు చేసింది. గత ఏడాది ఇదే కాలంలో ఉన్న 2,31,989.60 కోట్లతో పోలిస్తే 2.96శాతం క్షీణించి నట్లు తేలింది. త్రైమాసికం వారీగాచూస్తే 1.33శాతం క్షీణించి 2,28,160.31 కోట్లనుంచి కూడా తగ్గినట్లు తేలింది. మొత్తం ఆర్థిక సంవత్సరానికిగాను కంపెనీ నికరలాభం పెరిగింది. 326.15 శాతం పెరిగి 41,729.69 కోట్లుగా నమోదయింది. అదే గత ఏడాది మొత్తం నికరలాభం 9792.12 కోట్లుగా ఉంది. కంపెనీ రాబడులు 7.37శాతం క్షీణించి 8,81,235.45 కోట్లుగా ఉంది. అదే గత ఏడాది 9,51,409.94 కోట్లు అని కంపెనీ ప్రకటించిం ది. కంపెనీ మొత్తం రాబడులు 7.38శాతం క్షీణించి 8,85,078.30కోట్లకు తగ్గాయి అదే గతఏడాది 9,55,671.64 కోట్లుగా ఉన్న రాబడులు ఈ ఏడాది క్షీణించాయి. మంగళవారం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ తాత్కాలిక డివిడెండ్ ప్రతి షేరుకు ఏడు రూపాయలు చొప్పున ప్రకటించింది. మార్కెట్లు ముగిసే సమయానికి కంపెనీ షేర్లు 168.85గా నడుస్తు న్నాయి.




# చివరి అరగంటలో క్షీణించిన సూచీలు

**ముంబై, ఏప్రిల్ 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో ఉదయం రాణించిన సూచీలు, గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడంతో ఆఖర్లో నష్టాల్లోకి జారు కున్నాయి. ముఖ్యంగా చివరి అరగంలో సూచీలు ఒక్కసారిగా భారీగా కుదుపునకు లోనయ్యాయి. దీంతోఇంట్రాడేలో 22,783.35 పాయింట్ల వద్ద సరికొత్తగరిష్టాలకు చేరుకున్న నిఫ్టీ మళ్లీ 22,600 స్థాయికి చేరిం ది. ఉదయం సెన్సెక్స్ 74,800 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభ మైంది. దాదాపు రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 75,111.39 పాయింట్ల వద్ద గరిష్టాలకు చేరిన సూచీ, తర్వాత కుదే లైంది. చివరికి సెన్సెక్స్ 188.50 పాయింట్లు క్షీణించి 74,482.78 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 38.55 పాయింట్లు నష్టపోయి 22,604.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.43గా ఉంది. మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టెక్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, సన్‌ఫార్మా వంటి షేర్లు ముఖ్యంగా నష్టపోయాయి.



# మస్క్ సంపద రూ.3 లక్షల కోట్లు హైజంప్

**వాషింగ్టన్, ఏప్రిల్ 30:** టెస్లా, స్పేస్ ఎక్స్ అధినేత, బిలియనీర్ ఎలాన్ మస్క్ సంపద ఇటీవల గణనీయంగా పెరిగింది. గత ఐదు ట్రేడింగ్ సెషన్లలో ఆయన వాటాల విలువ 37.3 బిలియన్ డాలర్లు పెరిగింది. 2022 మార్చి తర్వాత ఒక వారం వ్యవధిలో ఆయన ఈ స్థాయిలో లబ్ధిపొందడం తొలిసారి. 2020, 2021లో భారీగాపెరిగిన ఆయన సంపద ట్విట్టర్ కొనుగోలు తర్వాత ఒక దశలో క్రమంగా క్షీణించిన విషయం విదితమే. సోమవారం టెస్లా షేర్లు భారీగా పుంజుకున్నాయి. చైనాలో 'ఫుల్ సెల్ఫ్ డ్రైవింగ్' సిస్టమ్ ను అమలు చేసేందుకు సూత్ర ప్రాయ ఆమోదం లభించిందనే వార్తలు షేర్ల ర్యాలీకి దోహదం చేశాయి. అలాగే త్వరలో అందుబాటు ధరలో కారును తీసుకురానున్నా మనే ప్రకటన కూడా దన్నుగా నిలిచింది. సోమవారం ఒక్క సెషన్‌లోనే మస్క్ సంపద 18.5 బిలియన్ డాలర్లు పెరిగింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ సూచీ లోని ఏ సంపన్నుడికైనా ఇది 13వ అతిపెద్ద మార్కెట్ ఆధారిత రోజువారీ లాభం. మస్క్ ప్రస్తుతం 202 బిలియన్ డాలర్లతో అత్యధిక సంపద కలిగిన మూడో వ్యక్తిగా కొనసాగుతున్నారు. బెర్నార్డ్ ఆర్నాల్ట్ 217 బిలియన్ డాలర్లు, జెఫ్ బెజోస్ 203 బిలియన్ డాలర్లు వరుసగా తొలి, ద్వితీయ స్థానంలో ఉన్నారు. మస్క్ సంపదలో అత్యధిక భాగం టెస్లా, స్పేస్‌ఎక్స్, ఎక్స్ షేర్ల రూపంలో ఉంది. తాజా ర్యాలీకి ముందు వరకు టెస్లా షేర్లు ఈ యేడాది నష్టాల్లో కొనసాగుతూ వచ్చాయి. విక్రయాలు కుంగడం, ధరలు తగ్గించడం ప్రతికూల ప్రభావం చూపింది. అయితే స్పేస్‌ఎక్స్ వాటాలు మాత్రం 2022 మధ్య నుంచి 2023 పూర్తయ్యే నాటికి 40శాతానికిపైగా పుంజుకున్నాయి.




# వాణిజ్యం

# 1.7 బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేయనున్న సత్యనాదెళ్ల

**వాషింగ్టన్, ఏప్రిల్ 30:** మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల ఇండోనేసియా ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేయడానికి 1.7 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించారు. ఈ ఇన్వెస్ట్‌మెంట్‌తో కృత్రిమ మేధ, క్లౌడ్ కంప్యూ టింగ్‌లో కీలక మార్పులు తీసుకురాబోతున్నట్లు తెలిపారు. మంగళవారం సత్యనాదెళ్ల ఆర్చిపెలాగో సంస్థ అధ్యక్షుడు జాన్‌ఫ్లడ్‌తో సమావేశం తర్వాత ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండోనేసియా ఆగ్నేయాసియాలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోంది. దాదాపు 28 కోట్ల జనాభా కలిగిన ఈదేశంలో ఏఐ డేటా సెంటర్‌ల ఏర్పాటుకు డిమాండ్ పెరుగుతోందని నిపుణులు చెబుతు న్నారు. దాంతో కంపెనీ ఈ చర్యలకు సిద్ధమైనట్లు తెలిసింది. ఇండోనేసియా పర్యటనలో భాగంగా సత్యనాదెళ్ల జకార్తా అధ్యక్షుడువ జోకో విడోడోతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ 'ఇండోనేసియాలో దాదాపు 1.7 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్లు, ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటు చేయబోతున్నాం. తరువాతి తరం ఏఐ మౌలిక సదుపాయాలు భవిష్యత్తులో ఎంతో ఉపయోగ పడనున్నాయి. ఇండోనేసియాలోని ప్రతి సంస్థ లార్జ్ ఏఐను సద్వినియోగం చేసుకోవా లి. సమీపభవిష్యత్తులో సంస్థ వేలమందికి ఏఐ శిక్షణ ఇవ్వబోతుంది. 2025 నాటికి ఏసియా ప్రాం తం లో దాదాపు 2.5 మిలియన్ల మందికి ఇందులో శిక్షణ ఇవ్వబోతున్నాం' అని అన్నారు. గ్లోబల్ కన్సల్టింగ్ సంస్థ కెర్నీ చేసిన పరిశోధన లో 2030 నాటికి ఆగ్నేయాసియా జిడిపిలో ఏఐ ద్వారా ఒక లక్ష కోట్ల డాలర్లు సమకూరు తాయని అంచనా వేసింది. ఆపిల్ సిఇఒ టిమ్ కుక్ ఇటీవల ఇండోనేసియా అధ్యక్షుడు జోకో విడోడోతో సమావేశమైన విషయం విదితమే. ఆ దేశంలో తయారీ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆపిల్ దృష్టిసారిస్తోందని టిమ్ చెప్పారు.




# ఎమ్‌ఫోర్స్ ఆటోటెక్ లిస్టింగ్ భేష్

**ముంబై, ఏప్రిల్ 30:** ఎమ్‌ఫోర్స్ ఆటోటెక్ షేర్లు 90శాతం లాభంతో రూ.186.20 వద్ద బలమైన జాబితాను మంగళవారం నమోదు చేసింది. వాస్తవానికి కంపెనీ ఇష్యూ సమయంలో ఇన్వెస్టర్లు ఒక్కో షేరుకు రూ.98 ధరకు కొనుగోలు చేశారు. దేశంలోని రిటైల్ ఇన్వెస్టర్ల పెట్టుబడి కోసం ఐపిఒ ఏప్రిల్ 23 నుంచి ఏప్రిల్ 25 వరకు తెరచి ఉన్న విషయం విదితమే. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.53.90 కోట్లను సమీకరించింది. లిస్టింగ్ తర్వా త ఎమ్‌ఫోర్స్ ఆటోటెక్ షేర్లు 5శాతం ఎగువ సర్క్యూట్‌తో రూ.195.51కి చేరా యి. ఆటోటెక్ షేర్లు లిస్టింగ్ రోజునే పెట్టుబడిదారుల డబ్బును రెట్టింపు చేశాయి. ఐపిఒలో పాల్గొని షేర్లను పొందిన ఇన్వెస్టర్లు తొలిరోజే ఒక్కో షేరుపై ఏకంగా రూ.97.51 భారీలాభాన్ని ఆదాయం గా పొందారు. తాజా ఐపిఒకి ముందు కంపెనీలో 100శాతంగా ఉన్న ప్రమోటర్ల వాటా ప్రస్తుతం 73.17శాతానికి పరి మితమైంది. ఐపిఒ పై మొత్తం 364.37 రెట్లు బెట్టింగ్‌లు జరిగాయి. కంపెనీ ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 267.62 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూష నల్ ఇన్వెస్టర్ల కోటా 861.98 రెట్లు, క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ బయ్యర్స్ విభాగంలో 160.58 రెట్లు బెట్టింగ్ జరిగాయి. రిటైల్ పెట్టుబడిదారులు కంపెనీ ఐపిఒ ఒక లాట్‌కు 1200 షేర్లను లాట్ పరిమాణంగా నిర్ణయించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14